ప్రజా కలం
Digital Editions
http://prajakalam.com
epaper.prajakalam.com
paperboy.com
www.magzter.com

epaper.prajakalam.in
www.prajakalam.in

# ప్రజా కలం

Published From Nizamabad

PRAJA KALAM Telugu Daily తెలుగు దినపత్రిక

PRGI No.TELTEL/2010/33275

ప్రజా కలం
PRAJA KALAM Telugu Daily
Classifieds
&
Public Notice
Advertising
5 Lines Rs.250 only
క్లాసిఫైడ్స్ సంప్రదించండి
9010972526

గురువారం | 28-05- 2026 | సంపుటి: 17, సంచిక: 55, నిజామాబాద్, పేజీలు: 12, వెల: 3/- | ◆ ఎడిటర్: కలకొండ రామకృష్ణ ◆

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

### తెలంగాణా రైతాంగం ఆందోళన చెందొద్దు

**కొనుగోలు చేసిన తడిసిన ధాన్యాన్ని సత్వరమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నాం**



- అకాల వర్షాలకు తడిసిన 9,214 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసి బాయిల్డ్ మిల్లులకు తరలించాం
- రైతులకు నష్టం కలిగించే ఎటువంటి చర్యలను ప్రభుత్వం ఉపేక్షించబోదు
- ఇది రైతుపక్షపాత ప్రభుత్వం
- చివరి గింజ వరకు కొనుగోలుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది
- ఇప్పటి వరకూ 57 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు
- 10,097 కోట్ల చెల్లింపులు
- 8.15 లక్షల మంది రైతులకు చేకూరిన ప్రయోజనం
- ఇసుక లారీలు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మళ్లింపు
- రాజకీయ లబ్ధి కొరకే ప్రతిపక్షాల రాద్ధాంతం
- మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

హైదరాబాద్, మే 27 (ప్రజాకలం) : తడిసిన ధాన్యాన్ని తప్ప కుండా కొనుగోలు చేస్తామని ,రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. కొనుగోలు చేసిన తడిసిన ధాన్యాన్ని సత్వరమే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలిస్తున్నామన్నారు. అకాల వర్షాలకు తడిసిన 9,214 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఇప్పటికే బాయిల్డ్ రైస్ మిల్లులకు తరలించినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడించారు. అకాల వర్షాలు సంభవించడంతో ధాన్యం కొనుగోలు కేంద్రాలలో

తరువాయి 2వ పేజీలో...

## త్యాగనిరతి, దైవభక్తికి ప్రతీక బక్రీద్

**ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు : సీఎం రేవంత్**



హైదరాబాద్, మే 27 (ప్రజాకలం) : త్యాగనిరతి, దైవభక్తికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ (ఈద్ ఉల్ అజ్హా) పండుగ సందర్భంగా ముఖ్యమంత్రిఎ. రేవంత్ రెడ్డి ముస్లిం సోదర సోదరీమణులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. త్యాగం చేయడానికి సిద్ధపడిన గొప్ప సంఘటనను స్మరిస్తూ ప్రపంచవ్యాప్తంగా ముస్లింలు ఈ పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటారని సీఎం గుర్తు చేశారు. బక్రీద్ పండుగ మనిషికి త్యాగం, దాతృత్వం, విశ్వాసం, మానవత్వం వంటి గొప్ప విలువలను గుర్తుచేస్తుందని అన్నారు. జీవితంలో ఎలాంటి కష్టాలు ఎదురైనా దేవుడిపై నమ్మకంతో సన్మార్గంలో ముందుకు సాగాలనే సందేశాన్ని ఈ పండుగ అందిస్తోందని తెలిపారు.తమకు ఉన్నదాంట్లో కొంతైనా అవసరమైన వారికి పంచిపెట్టడం కన్నా గొప్ప దానం మరొకటి లేదనే స్ఫూర్తిని బక్రీద్ ప్రపంచానికి చాటిచెబుతోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు ఆదర్శం



### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

- దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా సోలార్ ప్లాంట్ ఏర్పాటు
- మహిళలకు రూ.10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు
- బోనకల్ మండలంలో పైలట్ ప్రాజెక్టు క్రింద సోలార్ విద్యుత్ సరఫరా
- పంట అవశేషాలను కాల్చితే చట్టప్రకారం చర్యలు
- ఎర్రుపాలెం మండలంలో సోలార్ పవర్ ప్లాంట్ ప్రారంభించి, పెట్రోల్ బంకు కు భూమి పూజ చేసిన డిప్యూటీ సీఎం

మధిర/ఎర్రుపాలెం, మే 27 (ప్రజాకలం) : మహిళల ఆర్థిక స్వావలంబన కోసం మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్ల ఏర్పాటు దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క తెలిపారు.బుధవారం ఎర్రుపాలెం మండలం వెంకటాపురం గ్రామంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క), పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ సీఎస్ దాన కిషోర్, ఎన్‌పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి, సెర్ప్ సీఈఓ దివ్యా దేవరాజన్, జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్ లతో కలిసి పర్యటించిన డిప్యూటీ సీఎం వెంకటాపురంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో 2 కోట్ల 84 లక్షలతో ఏర్పాటు చేసిన 1 మెగా వాట్ సోలార్ విద్యుత్ ప్లాంట్‌ను ప్రారంభించి, కోటి 30 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న హెచ్‌పీసీఎల్ పెట్రోల్ బంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా

తరువాయి 2వ పేజీలో...

## రాష్ట్రంలో నర్సింగ్ విద్య బలోపేతానికి కృషి

**మిడ్ వైఫరీ కోర్సులను బలోపేతం చేస్తున్నాం**

**రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ బలోపేతంపై నిర్వహించిన సమీక్షలో మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులకు ఆదేశం**



హైదరాబాద్, మే 27 (ప్రజాకలం) : రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ జ. దామోదర్ రాజనర్సింహ గారు హైదరాబాదులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నర్సింగ్ కౌన్సిల్ బలోపేతంపై ఉన్నత స్థాయి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు.

తరువాయి 2వ పేజీలో...

# రిజిస్ట్రేషన్ల రద్దీకి చెక్

**ప్రజలకు ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు - మే 29 నుంచి జూన్ 3 వరకు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు పని వేళలు ఉదయం 9:30 నుంచి రాత్రి 7:30 వరకు సేవలు - అవసరమైతే మరిన్ని రోజులు, మరింత సమయం కూడా పెంచుతాం ప్రజల సౌకర్యమే ప్రభుత్వ లక్ష్యం : మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

హైదరాబాద్, మే 27 (ప్రజాకలం) : రాష్ట్రంలో భూముల విలువలను వాస్తవ మార్కెట్ ధరలకు అనుగుణంగా క్రమబద్ధీకరించాలన్న రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయంతో రిజిస్ట్రేషన్లకు భారీగా డిమాండ్ పెరిగిన నేపథ్యంలో... ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ప్రత్యేక చర్యలకు శ్రీకారం చుట్టింది.

ఈ మేరకు రాష్ట్రంలోని అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఈ నెల 29వ తేదీ నుంచి జూన్ 3వ తేదీ వరకు పని వేళలను ఉదయం 9:30 గంటల నుంచి రాత్రి 7:30 గంటల వరకు పొడిగిస్తున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార ఌ పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. రిజిస్ట్రేషన్ కోసం కార్యాలయాలకు వచ్చే ప్రజలు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి రాకూడదని, ఎవరూ ఇబ్బందులు పడకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు.





"ప్రజలకు సేవ చేయడమే ప్రభుత్వ ధ్యేయం... రిజిస్ట్రేషన్ ప్రక్రియలో వేగం, పారదర్శకత, సౌకర్యం మూడు ప్రధాన లక్ష్యాలు" అని మంత్రి స్పష్టం చేశారు.ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకొని స్లాట్ బుకింగ్‌ల సంఖ్యను కూడా పెంచాలని అధికారులకు మంత్రి ఆదేశాలు జారీ చేశారు. రిజిస్ట్రేషన్ డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని అవసరమైతే అదనపు సమయంతో పాటు మరిన్ని రోజులు కూడా పని వేళలను పొడిగించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. అలాగే వ్యవసాయ భూముల రిజిస్ట్రేషన్లు జరిగే తహసీల్దార్ కార్యాలయాలతో సమన్వయం పెంచి... ఎక్కడా ఆలస్యం లేకుండా సేవలు అందించాలని మంత్రి స్పష్టం చేశారు.ప్రజలకు వేగవంతమైన, పారదర్శకమైన, సౌకర్యవంతమైన సేవలు అందించడంలో ఎలాంటి ఇబ్బంది ఉండకూడదని రాష్ట్ర రిజిస్ట్రేషన్ల ఐజీ రాజీవ్ గాంధీ హనుమంతుకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు.



### పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ

**వచ్చే ఎన్నికల్లో పదికి పది స్థానాలు గెలవాలి : హరీశ్ రావు**

మెదక్ మే 27 (ప్రజాకలం) : ఉమ్మడి మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొని విజయవంతం చేయాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు పిలుపు నిచ్చారు. నాయకులు, కార్యకర్తలు ఒకరికొకరు పూర్తి సహకారం అందించుకుంటూ సమన్వయంతో ముందుకు సాగాలన్నారు.

తరువాయి 2వ పేజీలో...

## అయినవోలులో డాక్టర్ వసంత పారాయణం

ప్రజా కలం ప్రత్యేకం..

### మండల కేంద్రంలో సైబర్ మోసగాడి కలకలం

- అకౌంట్ హ్యాకింగ్ అధిక వడ్డీ ఆశను ఆయుధంగా మార్చుకుని మోసం
- అకౌంట్ దొరికితే చాలు... నిమిషాల్లో ఖాతాలు ఖాళీ..!"
- కోట్ల రూపాయల సైబర్ మోసాలు...
- పలుమార్లు జైలుకెళ్లినా మారని ఘరానా కేటుగాడు..!



మే 27 అయినవోలు:-( ప్రజా కలం ప్రతినిధి ) అయినవోలు మండల కేంద్రంలో ఓ ఘరానా సైబర్ మోసగాడి వ్యవహారం ఇప్పుడు ప్రజల్లో తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. సాధారణ ప్రజల బ్యాంకు ఖాతాలను టార్గెట్ చేస్తూ,

తరువాయి 2వ పేజీలో...

## కబ్జా కోరల్లో టేకులకుంట చెరువు

**- నిద్రావస్థలో అధికారులు**



మల్హర్, మే27 ప్రజాకలం ప్రతినిధి ప్రభుత్వ భూములు, జలవనరుల సంరక్షణకు చట్టాలు ఉన్నా.. క్షేత్రస్థాయిలో అధికారుల ఉదాసీనత కబ్జాదారులకు వరంగా మారుతోంది. మండల కేంద్రమైన తాడిచెర్ల శివారులోని టేకులకుంట చెరువు ప్రస్తుత పరిస్థితే దీనికి సజీవ సాక్ష్యం. ఒకప్పుడు పరివాహక ప్రాంత రైతాంగానికి సాగునీరు, పశుపక్షాదులకు తాగునీరు అందించిన ఈ జలవనరు..

తరువాయి 2వ పేజీలో...

## తుమ్మిడిహెట్టి బ్యారేజ్‌పై మహారాష్ట్ర సీఎంకు రేవంత్ లేఖ

హైదరాబాద్, మే 27 (ప్రజాకలం) : తుమ్మిడిహెట్టి బ్యారేజ్ ఎత్తు, నిర్మాణంపై మహారాష్ట్రతో చర్చించేందుకు తెలంగాణ ప్రభుత్వం అడుగు ముందుకేసింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్‌కు లేఖ రాశారు. తెలంగాణ ప్రభుత్వ ప్రతినిధి బృందంతో సమావేశానికి సమయమివ్వాలని, అనుకూలమైన తేదీని త్వరగా ఖరారు చేయాలని ముఖ్యమంత్రి కోరారు.

డా. బి.ఆర్. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టులో భాగంగా తుమ్మిడిహెట్టి వద్ద బ్యారేజ్ నిర్మించాల్సి ఉంది. మొదటి ప్రతిపాదనలో ఈ బ్యారేజ్ 152 మీటర్ల ఎత్తు నిర్మించాలనుకున్నారు. 2016 ఆగస్టు 23న జరిగిన ఇంటర్ స్టేట్ బోర్డు సమావేశంలో తుమ్మిడిహెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తున బ్యారేజ్ నిర్మాణానికి మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించింది. అవసరమైన అనుమతులకు సహకారం అందిస్తామని కూడా మహారాష్ట్ర అప్పట్లో తెలిపింది.

ఇటీవల ప్రాణహిత చేవేళ్ల ప్రాజెక్టును పూర్తి చేయాలని



నిర్ణయించిన తెలంగాణ ప్రభుత్వం ఈ అంశాన్ని పున: సమీక్షించింది. 148 మీటర్ల ఎఫ్ఆర్ఎల్ ఉత్తర తెలంగాణ నీటి అవసరాలకు సరిపోదని నిపుణుల సూచనలతో అంచనాకు వచ్చింది. అందుకే ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్ జిల్లాల్లో సాగునీరు, తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని తుమ్మిడిహెట్టి బ్యారేజీ ఎత్తుపై మరోసారి చర్చ అవసరమని సీఎం రేవంత్ రెడ్డి తన లేఖలో ప్రస్తావించారు.

# తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం

మొదటి పేజీ తరువాయి...

ఉత్పన్నమయిన పరిణామాలను సమీక్షించేందుకు గాను రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి అత్యవసరంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావుతో కలిసి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో పాటు మంత్రివర్గ సహచరులు,పౌర సరఫరాల శాఖా కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర , రాష్ట్ర వ్యాప్తంగా కలెక్టర్లు,పోలీస్ అధికారులు,రవాణా శాఖాధికారులతో పాటు పౌర సరఫరాల శాఖాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణా రాష్ట్ర రైతాంగానికి నష్టం వాటిల్లే ఏ చర్యలను ప్రభుత్వం చూస్తూ ఊరుకొబోదన్నారు. ఇది రైతు పక్షపాత ప్రభుత్వం అని చివరి గింజ వరకు కొనుగోలుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన మరోసారి పునరుద్ఘాటించారు. స్వతంత్ర భారతదేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా రాష్ట్ర ప్రభుత్వం రికార్డ్ స్థాయిలో అదీ రబీ సీజన్ లో 75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు ఉపక్రమించిందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు66.75 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం చేరగా అందులో 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఇప్పటివరకు 10,097 కోట్ల రూపాయలను చెల్లించినట్లు ఆయన వెల్లడించారు.

దీనివల్ల 8.15 లక్షల మంది రైతులకు లబ్ది చెకురుందని ఆయన పేర్కొన్నారు. కొనుగోలులో తెలంగాణా రాష్ట్రం సరికొత్త రికార్డ్ సృష్టించిందన్నారు. కొనుగోలు చేసిన 57 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యంలో 44.67 లక్షల మెట్రిక్ టన్నులు సాధారణ రకాల ధాన్యం కాగా 12.33 లక్షల మెట్రిక్ టన్నులు సన్నాలని ఆయన వివరించారు. ఇసుక సరఫరా చేసే లారీలను ధాన్యం కొనుగోలు కేంద్రాలకు మళ్లించి సత్వరమే ధాన్యాన్ని మిల్లులకు రవాణ చేసేందుకు వినియోగిస్తున్నట్లు ఆయన తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ముందెన్నడూ లేని రీతిలో 8575 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రికార్డ్ స్థాయిలో ధాన్యం కొనుగోలు చేస్తుంటే రాజకీయాల కోసం ప్రతిపక్షాలు ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియను రాద్ధాంతం చేసి రాజకీయ లబ్ది పొందాలని చూస్తున్నారని ఆయన మండిపడ్డారు. ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియలో రాష్ట్ర ప్రభుత్వం ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ రైతాంగానికి ఎక్కడ ఆటంకాలు ఏర్పడ కుండా తగిన చర్యలు తీసుకుంటున్నామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు.

# కబ్జా కోరల్లో టేకులకుంట చెరువు

మొదటి పేజీ తరువాయి...

ఇప్పుడు కబ్జాదారుల కభంద హస్తాల్లో బలవుతూ మ్యాప్ నుంచి కనుమరుగయ్యే ప్రమాదంలో పడింది

**ఐదు ఎకరాల చెరువు కథం**

టేకులకుంట చెరువుకు చెందిన దాదాపు 5 ఎకరాల శిఖం భూమిని కబ్జాదారులు అక్రమంగా ఆక్రమించారు. చెరువు గర్భాన్ని ట్రాక్టర్లతో చదును చేసి, నిబంధనలకు విరుద్ధంగా పంటలు సాగు చేస్తున్నారు. ఏటా ఈ ఆక్రమణల పరిధి పెరుగుతుండటంతో చెరువు నీటి నిల్వ సామర్థ్యం దారుణంగా పడిపోయింది. వర్షాలు పడినా నీరు నిలవకుండా కట్టలను, ప్రవాహ మార్గాలను సైతం తమకు అనుకూలంగా మార్చేసుకోవడం గమనార్హం.

**నిద్రావస్థలో ఇరిగేషన్, రెవెన్యూ శాఖలు**

ఈ బహిరంగ అక్రమాలపై స్థానిక ప్రజలు, రైతులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సంబంధిత ఇరిగేషన్, రెవెన్యూ అధికారులు నిద్రావస్థలో మునిగిపోయారు. కనీసం క్షేత్రస్థాయి పరిశీలన కూడా చేయకపోవడం వెనుక ఉన్న అంతర్యమేమిటని గ్రామస్తులు ప్రశ్నిస్తున్నారు. అధికారుల ఈ నిర్లక్ష్య వైఖరి కబ్జాదారులకు మరింత ధైర్యాన్ని ఇస్తోంది.

జలవనరులు అంతరిస్తే భవిష్యత్తులో భూగర్భ జలాలు అడుగంటి తీవ్ర తాగునీటి ఎద్దడి ఏర్పడే ప్రమాదం ఉంది. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, వెంటనే జాయింట్ సర్వే నిర్వహించి టేకులకుంట చెరువు సరిహద్దులను నిర్ణయించాలి. ఆక్రమణలను తక్షణమే తొలగించి, కబ్జాదారులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని తాడిచెర్ల ప్రజలు, రైతాంగం డిమాండ్ చేస్తున్నారు.

# అయినవోలులో డాక్టర్ వసంత పారాయణం

మొదటి పేజీ తరువాయి...

సాంకేతిక పరిజ్ఞానాన్ని దుర్వినియోగం చేసి అకౌంట్లలోని డబ్బును క్షణాల్లో మాయం చేస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.తనను తాను "డాక్టర్ వసంత్ కుమార్"గా పరిచయం చేసుకుంటూ అమాయక ప్రజలతో పరిచయాలు పెంచుకుని, వారి బ్యాంకు వివరాలు, మొబైల్ సమాచారం, ఓటీపీలు, డిజిటల్ లావాదేవీలపై సమాచారం సేకరించి భారీ మోసాలకు పాల్పడుతున్నాడని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**బ్యాంక్ కన్నా పదింతలు వడ్డీ", "మీ డబ్బు రెట్టింపు ఇదే ప్రత్యేక స్కీమ్"**

నెలకు బ్యాంక్ కన్నా పదింతలు వడ్డీ", "మీ డబ్బు రెట్టింపు", "ప్రత్యేక స్కీమ్" అంటూ తన మాటల మాయజాలంతో ప్రజలను ఆకర్షిస్తున్న ఈ దందా వెనుక పెద్ద మోసం దాగి ఉందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇలా ప్రజలు తమ జీవిత పొదుపులన్నీ అధిక వడ్డీ ఆశతో అతని చేతుల్లో పెట్టి ఇప్పుడు రోడ్డున పడుతున్న పరిస్థితి కనిపిస్తోంది.అంతేగాక అత్యాశ కి పోయి ఈ ఘరానా కేటుగాడికి ఇతరుల దగ్గర నుంచి డబ్బులు ఇప్పించిన వారిలో అధికులు సమాజంలో మంచి స్థాయి హోదా ఉద్యోగ భద్రత కలిగి ఉన్నవారు కావడం విశేషం.

**మాయలో పడి ప్రాణం తీసుకున్న అమాయక రైతు**

ఇటీవలే ఈ ఆర్థిక మాయలో చిక్కుకుని మండల కేంద్రానికి సమీపాన ఉన్న ఓ గ్రామానికి చెందిన ఓ సామాన్య రైతు అప్పుల బాధతో ఆత్మహత్యకు పాల్పడిన ఘటన మండలాన్ని కలచివేసింది.

కుటుంబ పోషణ కోసం కష్టపడి సంపాదించిన డబ్బునే కాకుండా ఇతరులకు అధిక లాభాల ఆశతో పెట్టి చివరకు చేతులు కాల్చుకున్నాడని గ్రామస్థులు చెబుతున్నారు.అయితే ఈ ఘటనపై పూర్తి స్థాయి విచారణ జరగకపోవడం, బాధిత కుటుంబానికి న్యాయం జరగకపోవడం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**తన ఇంటి చుట్టూనే "ఆర్థిక అంగరక్షకులు"**

తనపై ఎవరూ ప్రశ్నించకుండా ఉండేందుకు కొందరిని అంగరక్షకుల్లా ఏర్పాటు చేసుకుని ఇంటి చుట్టూనే వ్యవహారం నడిపిస్తున్నాడనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

ఎవరైనా బాధితులు డబ్బులు అడిగితే బెదిరింపులు, మధ్యవర్తుల ఒత్తిళ్లు, రాజకీయ పరిచయాల పేరుతో భయపెట్టడం జరుగుతోందని స్థానికులు చెబుతున్నారు.

**మోసాలు చేయడం ఖాతాలు హ్యాక్ చేయడమే హాబీ..?**

స్థానికంగా వినిపిస్తున్న సమాచారం ప్రకారం, ఈ కేటుగాడు ఇతరుల బ్యాంకు ఖాతాల్లోకి అక్రమంగా ప్రవేశించి డబ్బులను మళ్లించడం, ఫేక్ లింకులు – ఫేక్ కాల్స్ ద్వారా ప్రజలను మోసం చేయడం, ఆన్‌లైన్ లావాదేవీల్లో సాంకేతిక లోపాలను ఉపయోగించుకోవడం వంటి పనుల్లో దిట్టగా మారాడని చెబుతున్నారు."ఒక్కసారి అకౌంట్ వివరాలు దొరికితే చాలు... నిమిషాల్లో ఖాతా ఖాళీ" అనే స్థాయిలో ఈ మోసాల నెట్‌వర్క్ నడుస్తోందని బాధితులు వాపోతున్నారు.

**కోట్లలో మోసాలు... పలుమార్లు జైలు జీవితం**

ఇప్పటికే కోట్ల రూపాయల మేర మోసాలకు పాల్పడి పలుమార్లు జైలుకు వెళ్లి వచ్చినా... ఇంకా అదే దందా కొనసాగిస్తున్నాడనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

అయితే ప్రతి సారి కేసుల్లో నుంచి సులభంగా బయటపడటం వెనుక రాజకీయ -- ఆర్థిక అండదండలు ఉన్నాయా..? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**నిమిషాల్లో ఖాకీలకు లక్షల్లో లంచాలు అనే ఆరోపణలు**

స్థానికంగా వినిపిస్తున్న చర్చల ప్రకారం, ఎక్కడ పట్టుబడినా అక్కడే భారీ మొత్తాల్లో డబ్బులు ఖర్చు చేసి కేసుల నుంచి తప్పించుకోవడం, ప్రభావశీలులను ఆశ్రయించడం, మధ్యవర్తుల ద్వారా ఒత్తిళ్లు తేవడం వంటి వ్యవహారాలు ఈ మోసగాడికి కొత్త కాదని అంటున్నారు.దొరికినా భయం లేదు... డబ్బుతో బయటపడతాం" అనే ధైర్యంతోనే ఇంకా ప్రజలను మోసం చేస్తున్నాడని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**భయంతో బయటకు రాని బాధితులు**

ఈ మోసాలకు గురైన చాలామంది ఇతర జిల్లాలకు చెందిన ఉద్యోగస్తులు వ్యాపారస్తులు సామాన్యులు ఎంతోమంది ఉన్నారు.పరువు భయం, బెదిరింపులు, తిరిగి డబ్బు వస్తుందనే ఆశతో బయటకు రావడం లేదని తెలుస్తోంది.కొంతమంది ఫిర్యాదు చేసేందుకు ముందుకు వచ్చినా... తర్వాత ఒత్తిళ్లతో వెనక్కి తగ్గుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి.

**అధికారులు స్పందించి కఠిన చర్యలుతీసుకోవాలంటున్న ప్రజలు**

ఇప్పటికైనా సైబర్ క్రైమ్ పోలీసులు, బ్యాంకింగ్ అధికారులు, జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయి విచారణ జరిపి అసలు నెట్‌వర్క్‌ను బయటపెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

మోసపోయిన బాధితులకు న్యాయం చేయడంతో పాటు, ఇలాంటి సైబర్ నేరగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు
# సోలార్ విద్యుత్ ప్రాజెక్టులు ఆదర్శం

మొదటి పేజీ తరువాయి...

మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు.

గతంలో వైఎస్సార్ హయాంలో ప్రవేశపెట్టిన పావలా వడ్డీ, వడ్డీ లేని రుణాల పథకాలను తిరిగి ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. మహిళా సంఘాలకు రూ.5 లక్షల వరకు ఉన్న వడ్డీ లేని రుణాల పరిమితిని రూ.10 లక్షలకు పెంచామని తెలిపారు. పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, ఇందిరమ్మ క్యాంటీన్లు, ఆర్టీసీకి అద్దె బస్సులు, టర్మరిక్ యూనిట్లు వంటి పెద్ద వ్యాపారాల్లో మహిళా సంఘా లను భాగస్వామ్యం చేస్తున్నామని పేర్కొన్నారు.ఐదేళ్లలో మహిళా సంఘాలకు లక్ష కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలు అందిస్తామని ప్రకటించగా, తొలి రెండున్నరేళ్లలోనే రూ.66 వేల కోట్ల రుణాలు పంపిణీ చేశామని తెలిపారు.మహిళా సంఘాలకు తక్కువ ధరకు భూములు కేటాయించి, సాంకేతిక సహకారం అందిస్తూ సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు చేపడుతున్నామని, ఉత్పత్తి అయ్యే విద్యుత్తును ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని వెల్లడించారు.రాష్ట్రంలో విద్యుత్ డిమాండ్ భారీగా పెరిగినా ఎలాంటి కోతలు లేకుండా నాణ్యమైన నిరంతరాయ విద్యుత్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. గతంలో 15 వేల మెగావాట్లుగా ఉన్న పీక్ డిమాండ్ ప్రస్తుతం 18,480 మెగావాట్లకు చేరిందన్నారు. బోనకల్ మండలంలోని అన్ని గ్రామాలకు పైలట్ ప్రాజెక్టు క్రింద సోలార్ విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని వెల్లడించారు.

పర్యావరణ పరిరక్షణలో భాగంగా రైతులు పంట అవశేషాలను కాల్చవద్దని సూచించారు. పంట అవశేషాల దహనం వల్ల అగ్ని ప్రమాదాలు, కాలుష్యం పెరుగుతాయని, భవిష్యత్తులో ఎవరైనా కాల్చితే చట్టప్రకారం చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు.గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూ చైతన్య మహిళా సంఘం ఆధ్వర్యంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కావడం స్ఫూర్తిదాయకమన్నారు. మహిళల అభివృద్ధే తెలంగాణ ప్రగతికి పునాది అని పేర్కొన్నారు. మహిళలకు నాణ్యమైన ఇందిరమ్మ చీరల పంపిణీకి ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోందన్నారు.

పంచాయతీరాజ్ శాఖ స్పెషల్ సీఎస్ దాన కిషోర్ మాట్లాడుతూ, ప్రపంచం మొత్తం గ్రీన్ ఎనర్జీ వైపు అడుగులు వేస్తోందని, సోలార్ విద్యుత్ పర్యావరణానికి ఎంతో మేలు చేస్తుందని అన్నారు. మహిళా సంఘాలను ధాన్యం కొనుగోలు, రైస్ మిల్లులు, లాజిస్టిక్ పార్కుల నిర్వహణలో భాగస్వామ్యం చేసే దిశగా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తోందన్నారు. సెర్ఫ్ సీఈఓ దివ్యా దేవరాజన్ మాట్లాడుతూ, మహిళా సంఘాలు భారీ సోలార్ ప్రాజెక్టులను నిర్వహించడం సంతోషకరమన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సోలార్ ప్రాజెక్టుల ఏర్పాటు కోసం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.

రెడ్కో సిఎండి అనిల మాట్లాడుతూ, వెంకటాపురం గ్రామంలో రెండు మహిళా సంఘాలు కలిసి ఏర్పాటు చేసిన ఈ 1మెగా వాట్ సోలార్ ప్లాంట్ ద్వారా నెలకు సుమారు రూ.4.5 లక్షల ఆదాయం మహిళా సంఘాలకు లభిస్తుందని పేర్కొన్నారు.

జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ, మహిళా సంఘాల ద్వారా రూ.3 కోట్ల విలువైన ఈ భారీ ప్రాజెక్టు విజయవంతంగా ఏర్పాటు చేశామని తెలిపారు. సోలార్ ప్లాంట్ నిర్వహణపై మహిళలకు ప్రత్యేక శిక్షణ ఇచ్చామని, ఈ ప్రాజెక్టు ద్వారా వచ్చే ఆదాయాన్ని మరిన్ని ఉపాధి అవకాశాల సృష్టికి వినియోగించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని పేర్కొన్నారు.

అనంతరం టర్మరిక్ బాయిలర్ యూనిట్‌లను, ఎర్రుపాలెం మండలంలోని అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులకు ఇండక్షన్ స్టవ్‌లు పంపిణీ చేసి, చైతన్య మండల సమాఖ్య సభ్యులకు 10 కోట్ల 45 చెక్కును డిప్యూటీ సీఎం అందజేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, గ్రామ సర్పంచ్ గోవర్ధన్ రెడ్డి, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు, సభ్యులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ కోటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ పరిసరాల లో విస్తృత తనిఖీలు

వెల్గటూర్, మే 27 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియో జకవర్గం వెల్గటూర్ మండలం లో కోటిలింగాల గ్రామం లో గల ప్రముఖ శ్రీ కోటేశ్వర స్వామి దేవ స్థానం ఆలయ పరిసరాల లో విస్తృత తనిఖీలు నిర్వహించారు జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, ఐపిఎస్ ఆదేశాల మేరకు, డిఎస్పి పురుషోత్తం రెడ్డి సూచనల తో, ధర్మపురి సీఐ ఎల పాటి రామ్ నర్సింహారెడ్డి ఆధ్వర్యం లో వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందాల తో కలిసి గల శ్రీ కోటేశ్వర స్వామి పరిసర ప్రాంతాల్లో బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ లతో విస్తృత తనిఖీలు చేపట్టారు. ప్రజల భద్రత దృష్ట్యా అనుమానా స్పద వస్తువులు, వ్యక్తులు లేదా సంచులు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్సై సూచించారు. ఈ తనిఖీలలో పాల్గొన్న పి ఉదయ్ కుమార్, మాట్లాడుతూ ప్రజలు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని అను



మానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని ఎస్సై కోరారు. ప్రజల సహకారంతోనే శాంతి భద్రతలను మరింత బలోపేతం చేయగలమని తెలిపారు. ప్రజల భద్రతే లక్ష్యంగా ఇటువంటి తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని వెల్గటూర్ ఎస్సై పులిచెర్ల ఉదయ్ కుమార్ తెలిపారు.

# రాష్ట్రంలో నర్సింగ్ విద్య బలోపేతానికి కృషి

మొదటి పేజీ తరువాయి...

ఈ సమీక్షలో నర్సింగ్ వ్యవస్థలో వస్తున్న మార్పుల దృష్ట్యా రాష్ట్రంలో నర్సింగ్ విద్య ను బలోపేతం చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. GNM విద్యార్థులకు తమ కెరీర్ డెవలప్మెంట్ కోసం పోస్ట్ బేసిక్ దీ.ాఎ నర్సింగ్ కాలేజీలలో ప్రవేశాలకు అనుమతి ఇవ్వాలని మంత్రి దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో 10 - B.Sc నర్సింగ్ కాలేజీలను, PG (M.Sc) నర్సింగ్ కాలేజ్ ను ఏర్పాటు చేయాలని మంత్రి అధికారులను ఆదేశించారు. నర్సింగ్ కాలేజీల లో మిడ్ వైఫరీ కోర్సులను బలోపేతం చేసేలా కార్యాచరణ రూపొందించాలని మంత్రి ఆదేశించారు. రాష్ట్రంలో నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్ పోస్టును క్రియేట్ చేయాలని మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ అధికారులను ఆదేశించారు. నర్సింగ్ కౌన్సిల్ కార్యాలయానికి వివిధ పనుల కోసం వచ్చే విద్యార్థులకు, నర్సులకు కార్యాలయ ప్రాంగణంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. ఈ సమీక్షలో రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి డా. క్రిస్టినా జెడ్ చొంగ్తు, ఫ్యామిలీ వెల్ఫేర్ కమిషనర్ సంగీత సత్యనారాయణ, మెడికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ డా. నరేంద్ర కుమార్, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ డా. అజయ్ కుమార్, రాష్ట్ర నర్సింగ్ కౌన్సిల్ రిజిస్ట్రార్ డా. విద్యుల్లత, తెలంగాణ వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ జజు శశిధర్ లు, వైద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో
# సభ్యత్వ నమోదు ప్రక్రియ



మొదటి పేజీ తరువాయి...

నియోజకవర్గాల వారీగా నియమితులైన సమన్వయకర్తలు స్థానిక నాయకత్వంతో మమేకమై, ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్త కొంత సమయం కేటాయించి గ్రామ స్థాయి నుంచి పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు. ఈ సారి సాధారణ సభ్యత్వానికి రూ. 10, క్రియాశీలక సభ్యత్వానికి రూ.50 రుసుముగా నిర్ణయించినట్లు తెలిపారు. సభ్యత్వ నమోదు ప్రక్రియను పార్టీ పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో చేపడుతోంది. స్పాట్‌లో లైవ్ ఫోటో తీసుకోవడంతోపాటు ఓటరు వివరాలు కూడా అక్కడే నమోదవుతాయి. దీని ద్వారా మెంబర్‌షిప్ డ్రైవ్ అత్యంత పారదర్శకంగా జరుగుతుందన్నారు. క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా ఈ మెంబర్‌షిప్ డ్రైవ్ పూర్తి చేస్తే.. అది రాబోయే ఎన్నికల్లో పార్టీకి ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

**వచ్చే ఎన్నికల్లో పదికి పది స్థానాలు సాధించేలా..**

ఉమ్మడి మెదక్ జిల్లాలో మనం ఇప్పటికే 7 స్థానాలు గెలుచుకున్నామని, వచ్చే ఎన్నికల్లో పదికి పది స్థానాలు సాధించేలా ఇప్పటి నుంచే పునాదులు వేయాలని హరీశ్ రావు స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎండల తీవ్రత ఎక్కువగా ఉండటం, గ్రామాల్లో వడ్ల కొనుగోళ్ల ప్రక్రియ కొనసాగుతున్నందున.. రైతులు, కార్యకర్తలకు ఇబ్బంది లేకుండా జూన్ మొదటి వారంలో సభ్యత్వ నమోదు శిక్షణా కార్యక్రమాలను ప్రారంభిద్దామని చెప్పారు. ఆన్‌లైన్ నమోదు విధానంపై నాయకులకు, కార్యకర్తలకు పూర్తి స్థాయి అవగాహన కల్పించేందుకు ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ప్రత్యేక శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. ఈ మెంబర్‌షిప్ డ్రైవ్ 100 శాతం విజయవంతం కావడానికి స్థానిక ఎమ్మెల్యేలు, మాజీ ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, కొత్త ప్రభాకర్ రెడ్డి, మాణిక్ రావు, సునీతా లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ యాదవరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు పద్మా దేవేందర్ రెడ్డి, క్రాంతి కిరణ్, భూపాల్ రెడ్డి, శశిధర్ రెడ్డి, మాజీ చైర్మన్లు ఒంటేరు ప్రతాపరెడ్డి, దేవి ప్రసాద్, ఎర్రోళ్ల శ్రీనివాస్, సమన్వయకర్తలు, మెదక్ జిల్లా మెంబర్‌షిప్ ఇన్‌చార్జి బాలమల్లు తదితరులు పాల్గొన్నారు.

# మెట్రో సెకెండ్ ఫేజ్ కోసం పెరుగుతున్న డిమాండ్..

## డీపీఆర్‌లను కేంద్రం ఆమోదించాలి - నగరవాసుల విజ్ఞప్తి



హైదరాబాద్: మెట్రో రెండో దశ పనులపై నగరవాసుల ఆసక్తి పెరిగింది. తొలిదశకు సంబంధించి ఎల్అండ్‌టీకి రాష్ట్ర ప్రభుత్వ చెల్లింపులు పూర్తి కావడంతో త్వరితగతిన రెండోదశ పనులకు సంబంధించిన డీపీఆర్‌లను కేంద్రం ఆమోదించాలని సిటీజనులు డిమాండ్ చేస్తున్నారు. ఇతర రాష్ట్రాల మాదిరిగానే తమకు కూడా మెట్రో రవాణాను పెంచాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎల్అండ్‌టీకి ఇవ్వాల్సిన చెల్లింపులు కొలిక్కి రావడంతో అందరి చూపు రెండో దశ ప్రాజెక్టు నిర్మాణంపై పడింది. ఎల్అండ్‌టీకి చెల్లించాల్సిన రూ.13,600 కోట్ల అప్పును తెలంగాణ ప్రభుత్వంపై రీఫైనాన్సింగ్ చేసేందుకు ఇండియన్ రైల్వే ఫైనాన్స్ కార్పొరేషన్ గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ఇరువర్గాలు సంతకాలు చేయడంతో ఈ ప్రక్రియ ముగింపు దశకు చేరింది. ఈ నేపథ్యంలో మొదటిదశ ప్రాజెక్టు స్వాధీన ప్రక్రియ ఒకటి, రెండు రోజుల్లో పూర్తికానుంది.

మెట్రో విస్తరణకు సంబంధించి రెండో దశలో ప్రతిపాదించిన కారిడార్లకు కేంద్ర సర్కార్ త్వరగా అనువతులు ఇవ్వాలని నగరవాసులు కోరుతున్నారు. మెట్రో రవాణాను నలుదిశలా విస్తరించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం 7 కారిడార్లలో 122.9 కిలోమీటర్ల దూరాన్ని ప్రతిపాదించింది. అయితే, ఈ కారిడార్లపై కేంద్రం ఇప్పటికీ పలు సందేహాలు వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. డీపీఆర్ తయారీకి ముందు ఉన్న దానితో పోలిస్తే ప్రస్తుతం ఆయా మార్గాల్లో రైడర్‌షిప్ పరిస్థితి ఏమిటీ.. మెట్రో నిర్మాణం తర్వాత ఎంతమేరకు పెరుగుతుంది.. భూ సేకరణ ఎంత వరకు చేపట్టాలి.. అనే ప్రశ్నలను లేవనెత్తుతున్నట్లు సమాచారం. దీనిపై కొద్ది రోజుల క్రితం ఢిల్లీకి చెందిన ప్రత్యేక అధికారుల బృందంతో క్షేత్రస్థాయి అధ్యయనం చేసి సమాచారాన్ని రాబట్టుకుంది. అయితే ఇప్పటివరకు అడ్డంకిగా ఉన్న ఫస్ట్‌ఫేజ్ ప్రాజెక్టు టేకోవర్ పూర్తయిన తరుణంలో 7 కారిడార్లకు ఒకేసారి అనుమతి ఇవ్వాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుతున్నారు.

**జూన్ 1న బాధ్యతల స్వీకరణ**

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే మెట్రో రైలు నిర్వహణకు ఇటీవల 8 మంది ఐఏఎస్‌లు, 1 ఐపీఎస్‌తో ఎంఆర్‌హెచ్ఎల్' బోర్డును ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ బోర్డుకు చైర్మన్‌గా రాష్ట్ర ప్రభుత్వ సీఎస్ రామకృష్ణారావును నియమించారు. అయితే జూన్ 1న ఎంఆర్‌హెచ్ఎల్ బోర్డు సభ్యులుగా నియామకమైన అధికారులు తమ బాధ్యతలను స్వీకరించనున్నట్లు తెలుస్తోంది. ఏది ఏమైనా కేంద్ర ప్రభుత్వం రెండో దశకు త్వరగా అనుమతులు ఇస్తే పనులు ప్రారంభించేందుకు తెలంగాణ సర్కార్ ఎదురుచూస్తోంది.

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి

- అకాల వర్షాలకు రైతులకు ఇబ్బంది కలుగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి
- మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని 24 గంటల్లో అన్లోడింగ్ చేయాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 27 (ప్రజాకలం) జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల జిల్లా, మెట్ పల్లి మండలం రామ లచ్చక్క పేట గ్రామాల్లోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ, రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యేవిధంగా చుడాలని అన్నారు. అదేవిధంగా మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. అలాగే రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మెట్ 2 ఆర్డీవో నరసింహ రావు, డి సి ఎస్ ఓ జితేందర్ రెడ్డి, తహసీల్దార్ లు , ఎంపిడి వోలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యువతకు అండగా రిటైర్డ్ ఏడిఈ



రాజన్న సిరిసిల్ల జిల్లా రుద్రంగి మండలం మానాల గ్రామంలో సోమవారం ప్రభుత్వ పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రిటైర్డ్ ఏడిఈ శ్రీ భూక్యా లక్ష్మణ్ నాయక్ గ్రామ యువకులకు క్రికెట్ కిట్‌ను అందజేశారు. గ్రామ యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ ఆయన ఈ కిట్ ను అందించడం గర్వంగా ఉందని యువకులు అన్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ నాయక్ ను యువకులు శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధితో పాటు యువత ప్రోత్సాహానికి ఎల్లప్పుడూ సహకరిస్తానని లక్ష్మణ్ నాయక్ పేర్కొన్నారు. క్రీడలు యువతలో క్రమశిక్షణ, ఆరోగ్యం, ఐక్యతను పెంపొందిస్తాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బుర్ర శంకర్, ఉప సర్పంచ్ దాసరి అశోక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రం గంగనర్సయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొమ్ముల రవీందర్ రెడ్డి, గైది గుట్ట సర్పంచ్ కిషన్, అడ్డబోర్ తండా సర్పంచ్ రాజు, వీరుని తండా సర్పంచ్ రాజు, చింతామణి తండ సర్పంచ్ గంగాధర్, బడితండా ఉప సర్పంచ్ సరోజ వినోద్, జక్కుల లక్ష్మీ నర్సయ్య, లక్కాకుల శ్రీనివాస్, పండుగ గంగాధర్, అల్లూరి తిరుపతి, లకవత్ బాలు, జక్కు లింగారెడ్డి, కోడూరి రమేష్, మదన్, గుగులోత్ శ్రీను, రమణయ్య, అంబర్ సింగ్, కోక్కుల వంశీ, మానాల స్పోర్ట్స్ క్లబ్ యువకులు నాంచారి రాకేష్, తోట మధు, శివనితుల వెంకటేష్, చుక్కల వినోద్, దాసరి శేఖర్, పాల గణేష్, దర్శనపు మహేష్ యువకులు పాల్గొన్నారు.

## రైతులు పంట అవశేషాలను కాల్చవద్దు

- వ్యవసాయ అధికారి కరుణ



గొల్లపల్లి మే 27 ప్రజాకలం ప్రతినిధి

గొల్లపల్లి వరి పంట కోసిన తరువాత వరి కొయ్యకాళ్లు ఇతర పంట వ్యర్థాలను కాల్చి వేస్తూ, భూములను పంట సాగుకు పనికిరాకుండా చేసుకుంటూ వ్యవసాయాన్ని పాడు చేస్తున్నారని ఇలా కాల్చడం వల్ల నేలలోని కోట్లాది సూక్ష్మజీవులు, జీవరాశులు చనిపోతాయి. ఫలితంగా భూమి నిర్వీర్యమై, పంటల సాగుకు పనికిరాకుండా నిస్సారంగా మారుతుంది. ఈ సూక్ష్మజీవులు మనం వేసే యూరియా, డి.ఏ.పీ, పోటాష్ వంటి ఎరువులను మొక్కలు గ్రహించే రూపంలోకి మార్చుతాయి. కానీ వీటిని కాల్చివేయడం వల్ల అవన్నీ నశించి, భూమి క్రమంగా పంటలకు పనికిరాకుండా పోతుంది. వరి కొయ్యకాళ్లు, ఇతర పంట వ్యర్థాలు మంచి సేంద్రియ పదార్థాలు. సూక్ష్మజీవుల వృద్ధికి ఇవి ఆహారం. భూమిలో సేంద్రియ కర్బనం పెరగాలంటే వీటిని భూమిలో కలపాలి. ఎట్టి పరిస్థితుల్లోనూ కాల్చకూడదు. గాలి కాలుష్యం పెరిగి, మన ఆరోగ్యానికి హానికరం అవుతుంది. పొలంలో తేమ తగ్గిపోవడం వల్ల భూమి ఎండిపోతుంది. పంటలలో రోగాలు, చీడపీడలు మరింతగా పెరుగుతాయి. కాలక్రమంలో భూమి ఉత్పాదకత పూర్తిగా తగ్గిపోతుంది. పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది, వాతావరణ మార్పులు వేగవంతమవుతాయి.

రైతు సోదరులందరూ వరి కొయ్యకాళ్లు కాల్చకుండా, రోటావేటర్ వంటి యంత్రాలను ఉపయోగించి పొలంలో నడిపితే, అవి చిన్న ముక్కలుగా మారి నేలలో కలుస్తాయి. తరువాత సూపర్ ఫాస్పేట్ లేదా పశువుల మూత్రం లేదా వెస్ట్ డికంపోజర్ చల్లి నీరు పెట్టి కలియదున్నితే, భూమి సారవంతమైన పొలంగా తయారవుతుంది. యూరియా వాడకం సగానికి తగ్గుతుంది. భాస్వరం వాడకం పూర్తిగా తగ్గుతుంది .నేలలో కర్బన శాతం పెరిగి సూక్ష్మ పోషకాలు మొక్కలకు అందుతాయి. పంట రోగ నిరోధక శక్తి పెరిగి చీడపీడలు తట్టుకుంటుంది. తక్కువ ఖర్చుతో అధిక నాణ్యమైన దిగుబడి వస్తుందని అన్నారు.

## కేంద్రీయ విద్యాలయ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు

- జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్



జగిత్యాల ప్రతినిధి మే 27 (ప్రజా కలం)

యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ తెలిపారు. చలిగల్‌లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం కొరకు బుధవారం చలిగల్‌లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ఈ మేరకు స్థల పరిశీలన చేయడం జరిగిందని చేపట్టనున్న పాఠశాల నిర్మాణానికి అవసరమైన అన్ని సదుపాయాలను సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ హకిమ్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతమైన సేవలు అందించాలి

### ఎస్పీ అశోక్ కుమార్ - జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ



జగిత్యాల్ ప్రతినిధి మే 27 (ప్రజాకలం)

జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు, బీట్ వ్యవస్థ అమలు, రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు. అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ గారు ప్రత్యేకంగా ఆరా తీశారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని అన్నారు. అధికారులు, సిబ్బంది అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు. సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం సిబ్బంది అందరి దగ్గర ఉండాలని, గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు, గంజాయి అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై కఠిన నిఘా కొనసాగించాలని సూచించారు. ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. ఈ తనిఖీ లో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, రూరల్ ఎస్.ఐ ఉమా సాగర్, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యా శాఖలో అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి




జగిత్యాల్ ప్రతినిధి మే 27 (ప్రజా కలం)

జిల్లాలో విద్యాశాఖలో 2026-27 విద్యా సంవత్సరంలో ఎలాంటి అక్రమ డిప్యూషన్లకు, అవకతవకలకు తావు లేకుండా చూడాలని జిల్లా విద్యాధికారిని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవల శ్యాంసుందర్ అంబటి భూమేశ్వర్లు కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అక్రమ డిప్యూటేషన్లను ప్రోత్సహించవద్దని, ఇదివరకు ఏమైనా అక్రమంగా కొనసాగినట్లయితే వాటిని వెంటనే రద్దు చేయాలని, ఇకముందు కూడా అక్రమ దిపుటేషన్లను ప్రోత్సహించ కూడదని జిల్లా విద్యాధికారి ని కోరడం జరిగిందని వెల్లడించారు. అక్రమ డిపుటేషన్స్ లను టీఎస్ యుటిఎఫ్ సహించదన్నారు..

## తడిసిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి గోదాంకు తరలించాలి

- రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కృష్ణారావు



మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 27 (ప్రజాకలం) తడిచిన ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలని చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు అధికారులకు సూచించారు. కోరుట్ల నియోజకవర్గ మెట్ పల్లి పట్టణంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ను సందర్శించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధాన్యాన్ని వెంటనే తూకం వేసి రైస్ మిల్క్ తరలించాలని కోరారు. దీంతోపాటు గన్ని సంచులు వెంటనే సరఫరా చేసి మొక్కలను గోదాములకు తరలించాలని అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంజిరెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వెంకట్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ సేవాదళ అధ్యక్షుడు నాయిని సురేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మహేందర్ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి తదితరులున్నారు.

## పలు గ్రామాలలో మహిళా సంఘ భవనాల కు భూమి పూజ

- అధికారులతో కలిసి భూమి పూజలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి



ఎండపల్లి, మే 27 : ( ప్రజా కలం ప్రతినిధి )

జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండల పరిధిలో రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు పలు గ్రామాల లో ఉండెడ, ముంజంపల్లి, మారేడుపల్లి, గొడిశెలపేట గ్రామ పంచాయతీ పరిధిలో మహిళా సంఘ భవన భూమి పూజ కార్యక్రమాలు చేపట్టడం జరిగినది ఇట్టి కార్యక్రమానికి అధికారులతో కలిసి భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి, ఎండపల్లి ఎంపీడీవో దొండ కృపాకర్ పీ ఆర్ ఏ ఈ ఎండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గెల్లు చంద్రశేఖర్ యాదవ్, కాంగ్రెస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కందికట్ల రాజేశం, వెల్గటూర్ మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇన్చార్జి చైర్మన్ గోల్ల తిరుపతి, ఎండపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు, రాజారాంపల్లి సర్పంచ్ సంఘ రమేష్ యాదవ్, సర్పంచులు కందికట్ల అమృత-రాజేశం, ఆవుల మమత-తిరుపతి, బాలసాని శారదా-మల్లేశం గౌడ్, సింగిరెడ్డి లింగారెడ్డి, జీరెడ్డి మహేందర్ రెడ్డి, గొల్లపెల్లి మల్లేశం గౌడ్, కోడిపెల్లి కొమరమ్మ-శ్రీనివాస్, బెద్దల ప్రవీణ్, పడిదం లావణ్య-మొగిలి, ఏఎంసీ డైరెక్టర్ పోలోజు శ్రీనివాస్, గూడ రామ్ రెడ్డి, గాజుల విజయ్, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ హాఫీజ్, పొట్లపల్లి సత్యనారాయణ రావు, వడుకాపురం రవి, గాజుల లక్ష్మణ్, గెల్లు శ్రీనివాస్ యాదవ్, సుధమల్ల వంశీ, గుమ్ముల వెంకటేశం, కనుకుట్ల రఘు, మంతెన నర్సయ్య, తోడేటి బాల్ లింగు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వివోలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పద్మశాలి సంఘం ఆర్థిక సహాయం



గొల్లపల్లి మే 27 ప్రజాకలం ప్రతినిధి గొల్లపల్లి మండలంలోని అగ్గిమల్ల గ్రామానికి చెందిన సంఘ సభ్యుల్లో ఎవరైనా మృతి చెందినప్పుడు వారి కుటుంబ సభ్యులకు పద్మశాలి సంఘం తరఫున రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు సంఘ కార్యవర్గ సభ్యులు తెలిపారు. ఇటీవల ప్రమాదంలో మృతి చెందిన ఏనగందుల రాములు కుటుంబ సభ్యులను పరామర్శించిన సంఘ ప్రతినిధులు, వారి కుటుంబానికి రూ. 5,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కష్టసమయంలో కుటుంబాలకు తోడుగా నిలబడటం సంఘ బాధ్యత అని పేర్కొన్నారు. గ్రామంలో సంఘ ఐక్యతను పెంపొందిస్తూ, సభ్యుల కుటుంబాలకు అండగా నిలుస్తూ పద్మశాలి సంఘం చేస్తున్న సేవలను గ్రామస్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు గూడూరు లక్ష్మీకాంతం, ప్రధాన కార్యదర్శి ఎన్నం అశోక్, కోశాధికారి ఎనగందుల రాజేశం, గౌరవాధ్యక్షులు గూడూరి లవన్ కుమార్, సంఘ సభ్యులు ఎనగందుల లక్ష్మీనారాయణ, ఎనగందుల బక్కయ్య పాల్గొన్నారు.

## కంబ సురేష్ తండ్రికి ఘన నివాళులు అర్పించిన కృష్ణారావు

మెట్ పల్లి:(కోరుట్ల) ప్రతినిధి మే 27 (ప్రజాకలం) పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి కంబసురేశ్ తండ్రి వడదెబ్బతో మృతి చెందగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కంబ సురేశ్ కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వపరంగా కాంగ్రెస్ పార్టీ పరంగా సురేష్ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని జువ్వాడి కృష్ణారావు తెలిపారు. కృష్ణారావు వెంట రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ బెజ్జారపు శ్రీనివాస్, అబ్దుల్ హఫీజ్ ఏజిపి మాజీ మార్కెట్ చైర్మన్ గుంటుక విష్ణు, తదితరులు ఉన్నారు.



# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- మిల్లుల వద్ద అన్‌లోడింగ్‌లో ఆలస్యం వద్దు : జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా



నిర్మల్ మే27 (ప్రజా కలం జిల్లా ప్రతినిధి)

జిల్లాలో మిగిలి ఉన్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను తక్షణమే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన సోన్ మండల కేంద్రంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కేంద్రంలోని రికార్డులను పరిశీలించి, ఐకేపీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. కేంద్రానికి వచ్చిన ధాన్యం పరిమాణం, ఇప్పటివరకు కొనుగోలు చేసిన ధాన్యం, తేమ శాతానికి వచ్చి ఇంకా తూకం వేయాల్సిన ధాన్యం వివరాలను అడిగి తెలుసుకున్నారు.

“నిర్ణీత తేమ శాతానికి రాగానే ధాన్యాన్ని వెంటనే తూకం వేయాలని, లారీల ద్వారా మిల్లులకు తరలించాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తూకం వేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో నిల్వ ఉండకూడదని కలెక్టర్స్పష్టం చేశారు.

అంతకుముందు కలెక్టర్ జాఫ్రాపూర్ గ్రామంలోని పలు రైస్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేశారు. కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వస్తున్న ధాన్యం లారీల అన్‌లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు. మిల్లుల వద్ద వేచి ఉన్న లారీల వివరాలు, అన్‌లోడింగ్ వేగంపై అధికారులను ఆరా తీశారు. రానున్న రోజుల్లో వాతావరణ మార్పులు, వర్ష సూచనలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం అన్‌లోడింగ్‌లో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని సూచించారు. అవసరమైతే హమాలీల సంఖ్యను పెంచి ప్రక్రియను వేగవంతం చేయాలని మిల్లర్లకు స్పష్టం చేశారు. పౌరసరఫరాలు, మార్కెటింగ్, రెవెన్యూ అధికారులు క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ రైస్ మిల్లర్లతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. అనంతరం మామడ మండలం కొరిటికల్ గ్రామంలోని రైస్ మిల్లులు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు, అన్‌లోడింగ్ ప్రక్రియలను వెంటవెంటనే పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌరసరఫరాల శాఖ అధికారులు రాజేందర్, సుధాకర్, తహసిల్దార్లు సంతోష్, శ్రీనివాస్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటి కాలుపై ఐకేపీ వీఓఏల నిరసన!

తానూర్, మే 27(ప్రజా కలం):

మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఐకేపీ వీఓఏలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారంతో 5వ రోజుకు చేరింది, ఇందులో భాగంగా వీఓఏలు ఒంటి కాలుపై నిలబడి నిరసన తెలిపారు, తమకు కనీస వేతనం రూ. 26,000 ఇవ్వాలని, హెచ్ఆర్ పాలసీ వర్తింపజేయాలని, సీసీలుగా పదోన్నతి కల్పించాలని డిమాండ్ చేశారు, జీవో నెం. 58ని సవరించాలన్నారు, ఈ కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మోహన్, ముత్యం, శివరాం, దిలీప్, వీఓఏలు పాల్గొన్నారు.



ప్రజా కలం
గురువారం, మే 28, 2026

# రూపాయి పతనం...ఎవరికి భారం...

అంతర్జాతీయ పరిణామాల నేపథ్యంలో భారత రూపాయి విలువ తీవ్రంగా పతనం అవుతోంది. దీంతో ధరలు పెరుగుతున్నాయి. ద్రవ్యోల్బణం పెరుగుతోంది. ఇక రూపాయి పథనం విదేశాల్లో చదువుతున్న లక్షలాది భారతీయ విద్యార్థుల జీవితాలను గణనీయంగా ప్రభావితం చేస్తోంది. 'టూ గుడ్ టు గో' అనే యాప్‌లో ఆఖరి నిమిషంలో దొరికే ఈ ఆహారం కోసం విద్యార్థులుగా తాము స్టోర్లకు పరుగు పెట్టాలని, ఒక్క క్షణం ఆలస్యమైనా మరొకరు దాన్ని సొంతం చేసుకుంటారని మాన్వి కోలి చెబుతోంది. లండన్‌లోని కింగ్స్ కాలేజీలో మాస్టర్స్ డిగ్రీ పూర్తిచేసి ఈ ఏడాది మార్చిలో భారత్‌కు తిరిగి వచ్చిన ఆమె, సుమారు మూడు నెలల పాటు ఇలా గడువు ముగియడానికి సిద్ధంగా ఉన్న ఆహారంతోనే కడుపు నింపుకున్నానని చెప్పింది. అప్పుడు డాలర్‌తో రూపాయి విలువ 93 దాటగా, ఇప్పుడు 95 దాటి ఎప్పుడైనా 100 మార్కును తాకొచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రూపాయి పతనం విదేశీ విద్యార్థుల జీవితాలను ఎంత కఠినంగా మార్చిందో మాన్వి మాటలు అద్దం పడుతున్నాయిప్రస్తుతం ఒక డాలర్‌కు 95?96 రూపాయలుగా ఉంది. ఇదియూఎస్, యూకే, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాల్లో ఫీజు, హాస్టల్, జీవన వ్యయాలను భారీగా పెంచేసింది. డిస్కౌంట్ ఆహారం కొనడం, దూరాలు నడవడం, టాప్?అప్ లోన్లు తీసుకోవడం, కొందరు స్టేషన్లలో శుభ్రతా పనులు చేయడం వంటి చర్యలు సాధారణమవుతున్నాయి. 2025లో సుమారు 12 లక్షలకు పైగా భారతీయ విద్యార్థులు విదేశాల్లో ఉన్నత విద్య అభ్యసిస్తున్నారు. అయినప్పటికీ, రూపాయి బలహీనత వల్ల ఖర్చులు 5?10 శాతం పెరగడంతో చాలా మంది తమ బడ్జెట్‌ను పునరాలోచించాల్సిన పరిస్థితి ఏర్పడింది. యూఎస్‌లో 40 వేల డాలర్ల సెమిస్టర్ ఫీజు కొన్ని సంవత్సరాల క్రితం 30 లక్షలు రూపాయలు అయితే, ప్రస్తుతం దాదాపు 38 నుంచి 40 లక్షల రూపాయలకు చేరుతోంది. ఇది మధ్యతరగతి కుటుంబాలకు భారీ ఎత్తున ఒత్తిడి తెస్తోంది. చాలా మంది విద్యార్థులు ఎడ్యుకేషన్ లోన్లపై ఆధారపడి చదువుతున్నందున, రూపాయి పతనం రుణ మొత్తాన్ని పెంచుతోంది. సెమిస్టర్?వారీ ఫీజు చెల్లింపుల సమయానికి అసలు లోన్ సరిపోకపోవడంతో టాప్?అప్ లోన్లు తీసుకోవాల్సి వస్తోంది. దీంతో వడ్డీ భారం కూడా పెరుగుతోంది. జీవన వ్యయాలు (ఆహారం, రవాణా, పుస్తకాలు) కూడా డాలర్/పౌండ్ ఆధారితమైనందున, నెలవారీ ఖర్చులు గణనీయంగా ఎగిస్తున్నాయి. విదేశాల్లో ఉన్న యువతలో చాలా మంది తమ ఖర్చులను తగ్గించుకోవడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తున్నారు. ఎక్స్‌పైరీ డేట్ దగ్గరలో ఉన్న ఆహారాన్ని డిస్కౌంట్ ధరలకు కొనుగోలు చేయడం, యూనివర్సిటీ క్యాంపస్ నుంచి దూరంగా ఉంటూ కాలినడకన వెళ్లడం, పార్ట్?టైమ్ జాబ్స్ (కొన్ని సందర్భాల్లో శుభ్రతా పనులు కూడా) చేయడం సాధారణం అవుతోంది. ఇది వారి చదువు, ఆరోగ్యం, మానసిక స్థితిని కూడా ప్రభావితం చేస్తోంది. ఈ పరిస్థితి మధ్యతరగతి కుటుంబాల నుంచి వచ్చిన విద్యార్థులను మరింత ఎక్కువగా బాధిస్తోంది. తల్లిదండ్రులు ఇంట్లో ఇతర ఖర్చుల మధ్య ఈ భారాన్ని మోయాల్సి వస్తోంది. రూపాయి పతనానికి అంతర్జాతీయ క్రూడ్ ఆయిల్ ధరలు, డాలర్ బలం, విదేశీ ఇన్వెస్టర్ల నమ్మకం, వాణిజ్య లోటు వంటి అనేక కారణాలు ఉన్నాయి. దీని ప్రభావం విదేశీ విద్య మీద మాత్రమే కాక, దేశంలోని దిగుమతులు, ద్రవ్యోల్బణం, సాధారణ ప్రజల జీవన వ్యయం మీద కూడా పడుతోంది. విదేశీ విద్యపై ఆధారపడటం సవాళ్లను ఈ పరిస్థితి ఎత్తి చూపుతోంది. ఒకవైపు ప్రపంచ స్థాయి విద్య కోసం వెళ్తున్న యువత, మరోవైపు ఆర్థిక అస్థిరత వల్ల కలిగే కష్టాలు. ఇది దేశానికి పెద్ద సవాల్. రూపాయి పతనం ఒక ఆర్థిక సూచిక మాత్రమే కాదు. విదేశీ విద్య అనగానే అందరూ ఊహించుకునే రంగుల ప్రపంచానికి, వాస్తవ పరిస్థితులకు ఏమాత్రం పొంతన ఉండటం లేదు. రూపాయి విలువ పడిపోతుండటంతో భారతీయ విద్యార్థులు కనీస అవసరాల కోసం తీవ్రంగా బడ్జెట్ వేసుకోవాల్సి వస్తోంది. పార్ట్‌టైమ్ ఉద్యోగాలతో పాటు డిపార్ట్‌మెంటల్ స్టోర్లు, రైల్వే స్టేషన్లలో ఫ్లోర్ క్లీనింగ్ వంటి పనులు చేయడం, రోజుకు ఒక్కపూట భోజనంతో సరిపెట్టుకోవడం, కొన్నిసార్లు పస్తులుండటం వంటివి సాధారణమయ్యాయి. డిస్కౌంట్లు, రేషన్ సరుకులు, కిరాణా బిల్లులను జాగ్రత్తగా పంచుకోవడం వారి దైనందిన జీవితంలో భాగమైంది. ప్రజా రవాణా, ఖరీదైన క్యాబ్ రైడ్‌లకు బదులుగా కిలోమీటర్ల కొద్దీ నడవడం పరిపాటిగా మారింది"విదేశాల్లో చదువుకునే అవకాశం వచ్చిన ప్రతి ఒక్కరూ సంపన్న కుటుంబం నుంచి రారు. స్కాలర్‌షిప్‌లపై వచ్చేవారు, తల్లిదండ్రులు ఇళ్లు తాకట్టు పెట్టి చదివించే మధ్యతరగతి కుటుంబాల వారే ఎక్కువ" అని మహారాష్ట్రకు చెందిన మాన్వి వివరించారు. ఎడ్యుకేషన్ లోన్ తీసుకుని చదివిన ఆమె, బడ్జెట్ వేసుకునేటప్పుడు రూపాయి విలువ మార్పును పరిగణనలోకి తీసుకోకపోవడం పెద్ద తప్పని అన్నారు. "నేను భారత్ విడిచి వెళ్లినప్పుడు డాలర్ విలువ రూ. 85 ఉంటే, తిరిగి వచ్చేసరికి రూ. 93కి చేరింది" అని ఆమె తెలిపారురూపాయి పతనం విద్యార్థులపై రెండు రకాలుగా ప్రభావం చూపుతోంది. మొదటిది, ట్యూషన్ ఫీజులు, నివాస ఖర్చులు రూపాయిలలో పెరిగిపోవడం. రెండోది, భారత్‌లో తీసుకున్న విద్యా రుణాలు సరిపోకపోవడం. చాలా విదేశీ యూనివర్సిటీలు సెమిస్టర్ల వారీగా ఫీజులు వసూలు చేస్తాయి. రూపాయి విలువ పడిపోవడంతో, తర్వాతి సెమిస్టర్లకు కట్టాల్సిన ఫీజుకు పాత లోన్ సరిపోవడం లేదు. దీంతో కుటుంబాలు అదనపు భారాన్ని మోయలేక 'టాప్–అప్ లోన్లు' తీసుకోవాల్సి వస్తోంది. ఇది వేలాది యువతల కలలు, కుటుంబాల త్యాగాలు, దేశ భవిష్యత్తుపై పడుతున్న ఒత్తిడి. విదేశాల్లో ఉన్న భారతీయ విద్యార్థులు కేవలం వ్యక్తులు కాదు వారు దేశ మేధా సంపద. వారి కష్టాలను తగ్గించడం, దేశీయ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం, ఆర్థిక స్థిరత్వం కోసం సమగ్ర విధానాలు రూపొందించడం ద్వారా మాత్రమే ఈ సవాలును అవకాశంగా మార్చుకోవచ్చు. ఈ ఆర్థిక ఒత్తిడి విద్యార్థుల చదువుపై కూడా తీవ్ర ప్రభావం చూపుతోందని కార్నెగీ మెల్లన్ యూనివర్సిటీ పీహెచ్‌డీ స్కాలర్ అనీషా గుప్తా అన్నారు. "పూట గడవడమే కష్టంగా ఉన్నప్పుడు, చదువుపై ఎలా దృష్టి పెట్టగలరు? నిరంతరం ఖర్చుల గురించి ఆలోచిస్తూ ఒత్తిడికి గురైతే, అకడమిక్‌గా రాణించడం అసాధ్యం" అని ఆమె స్పష్టం చేశారు. ఒకే గదిలో నలుగురైదుగురు సర్దుకుపోవడం, భోజనం మానేయడం వంటివి పాశ్చాత్య దేశాల్లోని వారికి షాకింగ్‌గా ఉంటాయని, కానీ ఇక్కడ ఇదే వాస్తవమని ఆమె తెలిపారు. డాలర్‌కు రూపాయి విలువ 100కు చేరువ కావడం కేవలం ఆర్థిక గణాంకం కాదు. ఇది విదేశాల్లోని లక్షలాది మంది భారతీయ విద్యార్థుల ఆకలిని, వారి కుటుంబాల ఆందోళనను, వారి భవిష్యత్తుపై నెలకొన్న అనిశ్చితిని ప్రతిబింబిస్తోంది. మెరుగైన భవిష్యత్తు కోసం దేశం విడిచి వెళ్లిన వారి కలలను కరెన్సీ కష్టాలు కబళిస్తున్నాయి.

## గ్రామ దీపికల నిరసనకు సిపిఎం మద్దతు



పాలేరు మే 27(ప్రజా కలం న్యూస్ )

గ్రామ దీపికల నిరసన కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా జయప్రదం కావాలని, వారి కోరికలు వెంటనే తీర్చాలని సిపిఎం మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్ ప్రభుత్వం డిమాండ్ చేశారు. మండల కేంద్రం ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంగణంలో ఉద్దేశించిన దీక్షకు రాజశేఖర్ ప్రసంగంలో పాల్గొన్నారు. మండలంలోని సుమారు 56 గ్రామ దీపికలు గత కొద్దిరోజులుగా నిరాహార దీక్ష నిర్వహిస్తున్నారు.

రాజశేఖర్ చెప్పారు: గ్రామ దీపికలు మహిళల పొదుపు–క్రెడిట్ గ్రూపులు (మొత్తం 1,200 గ్రూపులు; సగటున గ్రూప్‌కు 10 మంది) నిర్వహణ, గ్రామ జనాభా లెక్కలు, ఎలక్షన్ డ్యూటీలు, గ్రామ సభలు, మండల సభలు, అభివృద్ధి ప్రణాళికా సమావేశాలు, ఎమ్మెల్యే/ఎంపీ/మంత్రి సమావేశాలకు మహిళలను సమకూర్చు, మెడికల్ క్యాంపులు వంటి అన్ని ప్రభుత్వ కార్యకలాపాల్లో నిరంతరం పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రస్తుతం ప్రతి గ్రామ దీపికకు నెలకు రూ. 5,000 చొప్పున జీతం ఇవ్వడం అసమంజసమేనని, కనీస వేతన చట్ట అమలులో భాగంగా జీతాలను నెలకు కనీసం రూ. 20,000కు పెంచి 58వ జీవో నిస్థంగీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బిక్కసాని గంగాధర్, చిట్టూరి వెంకటేశ్వర్లు, గిరిజన సంఘ నాయకులు నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థిని సన్మానించిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్

ఖమ్మం, మే 27( ప్రజా కలం న్యూస్ )

జహీర్‌పూర్–గుట్టల బజార్‌లో నివాసం గల నైనారపు ప్రసాద్–లక్ష్మీ ప్రసన్న కూతురు నైనారపు తన్మయి మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల నుంచి పదవ తరగతి పూర్తి చేసి ఎస్ఎస్‌సీ పరీక్షలో 548 మార్కులతో ఉత్తీర్ణత సాధించి గర్వం నింపారు. ఘన విజయాన్ని పురస్కరించేందుకు తెలంగాణ మాదిగ హక్కుల దండోరా ( టీఎంహెచ్డీ డి) రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ దళిత రత్న, ముస్లిం లీగ్ జిల్లా అధ్యక్షుడు షేక్ బాజీ బాబా ఆమెను మర్యాదపూర్వకంగా కలసి అభినందించారు. డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ, పేదరికం విజయం మీద అడ్డుకాదు; పట్టుదలతో ఎవరైనా ఉన్నత స్థాయిలవరకు ఎదగగలరని చెప్పారు. సభలో నైనారపును షాలువా రుదించారు, కప్పి–స్వీట్లు తినిపించి ఘనంగా సన్మానించారు. తల్లిదండ్రులు మధ్యతరగతి ఎస్సీ మాదిగ కుటుంబానికి చెందినట్లు సంబంధించిన సంఘాలు, ప్రజాసంఘాలు, ప్రముఖులు ఆమె విజయాన్ని ప్రశంసించారు.



ఈ సందర్భంలో పాల్గొన్నారు: టీఎంహాద్ నగర కమిటీ అధ్యక్ష కార్యదర్శి కుక్కల రామకృష్ణ, ఆర్కే దళిత రత్న పగిడి ముక్కుల విజయ్ కుమార్ దళిత రత్న, రఘునాథపాలెం మండల అధ్యక్షులు కాంపాటి ఉపేందర్ దళితరత్న, దుబాయ్ శ్రీను (రైల్వే ఉద్యోగి), టీఎంహాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ పిల్లిగుండ్ల ముత్తయ్య, స్థానిక డివిజన్ నేతలు మరియు కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నగర నాయకులు తోళ్ళ రాకేష్, తంబర్ల వెంకట కర్ణ, తోళ్ళ శివ, రవి, గోపి, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు నుండి మహబూబాబాద్ జిల్లాకు అక్రమంగా బెల్లం రవాణా

### – 500 కేజీల బెల్లం, 50 కేజీల పట్టిక, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం



పాలేరు మే 27(ప్రజా కలం న్యూస్ )

ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ నేలకొండపల్లి అధికారులు విశ్వసనీయ సమాచారంపై ముదిగొండ మండలం వల్లభి గ్రామం వద్ద ప్రత్యేక తనిఖీలు నిర్వహించగా, నాటుసారా తయారీకి ఉపయోగించే ముడి పదార్థాలను అక్రమంగా రవాణా చేస్తున్న వాహనాన్ని పట్టుకున్నారు. తనిఖీల సందర్భంగా గుంటూరు ప్రాంతం నుండి మహబూబాబాద్ జిల్లా పరిసర తండాల్లో నాటుసారా తయారీదారులకు సరఫరా చేయుటకు అక్రమంగా రవాణా చేస్తున్న పది బస్తాలలో ఉన్న 500 కేజీల బెల్లం, 50 కేజీల పట్టికను స్వాధీనం చేసుకున్నారు. అదేవిధంగా నేరానికి ఉపయోగించిన రెండు సెల్‌ఫోన్లు మరియు ఇతర సంబంధిత ఆధారాలను కూడా అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

ఈ కేసులో నిందితులుగా:

1. కర్లపాటి స్వామి (డ్రైవర్), తండ్రి మురళి, నివాసం: మహబూబాబాద్ జిల్లా.
2. ఎస్. యాకూబ్ పాషా, నివాసం: కొండాపురం గ్రామం, మహబూబాబాద్ జిల్లా.

వారిని గుర్తించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రాథమిక విచారణలో నిందితులు గుంటూరు ప్రాంతం నుండి బెల్లం, పట్టికను కొనుగోలు చేసి మహబూబాబాద్ జిల్లా పరిసర తండాల్లో నాటుసారా తయారీదారులకు సరఫరా చేయుటకు రవాణా చేస్తున్నట్లు వెల్లడైంది. ఈ వ్యవహారంలో పాల్గొన్న ఇతర వ్యక్తులు, సరఫరాదారులు మరియు కొనుగోలుదారుల వివరాలను కూడా సేకరిస్తున్నారు.

ఈ దాడిలో సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ సుంకరి రమేష్ పర్యవేక్షణలో సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీమతి టి. లత, సిబ్బంది ముత్తయ్య, ప్రవీణ్, శ్రావణ్, చిరంజీవి, మల్లికార్జున్ పాల్గొన్నారు. అక్రమ నాటుసారా తయారీకి అవసరమైన ముడి పదార్థాల సరఫరా, రవాణాపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇటువంటి అక్రమ కార్యకలాపాలకు పాల్పడేవారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ అధికారులు హెచ్చరించారు.

## వర్చువల్ డిజిటల్ మహానాడుతో టీడీపీ శక్తి ప్రదర్శన

### -వరంగల్ పోచమ్మ మైదాన్‌లో ఘనంగా నిర్వహణ
### -చంద్రబాబు అభివృద్ధి దిశపై ప్రత్యేక చర్చలు

మే 27 ప్రజాకలం ప్రతినిధి: (వరంగల్ /వర్ధన్నపేట) తెలంగాణ రాజకీయ పరిణామాల నేపథ్యంలో వరంగల్ పార్లమెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన "వర్చువల్ డిజిటల్ మహానాడు" కార్యక్రమం ఘనంగా జరిగింది. వరంగల్ నగరంలోని పోచమ్మ మైదాన్ సెంటర్‌లో జరిగిన ఈ మహానాడుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ సిద్ధాంతాలు, ప్రజాసేవ లక్ష్యాలు, అభివృద్ధి దృక్పథాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ఉద్దేశంతో ఈ మహానాడును నిర్వహించినట్లు నాయకులు తెలిపారు. ముఖ్యంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దేశ అభివృద్ధికి, హైదరాబాద్‌ను ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దడంలో పోషించిన పాత్రపై ప్రత్యేక చర్చలు నిర్వహించారు.

ఐటీ రంగ విస్తరణ, మౌలిక వసతుల అభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనలో చంద్రబాబు దూరదృష్టి నాయకత్వం కీలకమైందని పలువురు నేతలు కొనియాడారు. తెలంగాణ అభివృద్ధిలో ఆయన చేసిన సేవలను కార్యక్రమంలో ప్రస్తావిస్తూ నాయకులు ప్రసంగించారు. ఈ మహానాడు కార్యక్రమాన్ని వర్ధన్నపేట నియోజకవర్గ ఇంచార్జి, కమిటీ సభ్యురాలు శ్రీమతి చాడ మరియా (సురేఖ) ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో సుడిద



పద్మ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్, జీఎల్ శ్రీధర్, పాశికంటి రమేష్, హనుమకొండ సాంబయ్య, నల్లకుంట రవి, నాగవెల్లి సురేష్, ఖైరపాక ప్రభాకర్, మొక్కిరాల జనార్దన్ రావు, కందుకూరి నరేష్, పిట్టల శ్రీనివాస్, పోతారాజు అనిల్, నీలం పరశురాములు, నల్ల రవి తదితర నాయకులు పాల్గొన్నారు.

వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి, పరకాల, వరంగల్ పశ్చిమ, స్టేషన్ ఘనపూర్, పాలకుర్తి తదితర నియోజకవర్గాల నుంచి మండల అధ్యక్షులు, కార్యదర్శులు, తెలుగు యువత, మహిళా నాయకులు, టీఎన్ఎస్ఎఫ్ కార్యకర్తలు, బాలయ్య అభిమాన సంఘాల సభ్యులు భారీ సంఖ్యలో హాజరై మహానాడుకు ప్రత్యేక ఉత్సాహాన్ని తీసుకొచ్చారు. "తెలుగుదేశం పార్టీ విజయమే లక్ష్యం... మహానాడు విజయవంతం చేయడం ప్రతి కార్యకర్త బాధ్యత" అని నాయకులు పేర్కొన్నారు.

## ఎరువులు విత్తనాల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేసిన అధికారులు



ఎండపల్లి, మే 27 : (ప్రజా కలం ప్రతినిధి ) జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గం ఎండపల్లి మండలం రాజారాంపల్లి గ్రామం లో తేది 27.05.2026 బుధవారం రోజున ఎండపల్లి మండల వ్యవసాయ అధికారి కామల్ల మహేష్, ఎస్ ఐ పులిచెర్ల ఉదయ్ కుమార్ ఎరువులు, విత్తనాల దుకాణాలను అక స్మికంగా తనికి చేసారు. తనికి లో స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్ లను వెరిఫై చేయడం జరిగింది. అలాగే డీలర్లు ఎవరైనా ఫెర్టిలేజర్ ఎమ్మార్పీ రేటు కంటే ఎక్కువ ధరకు అమ్మినా, నకిలీ పురుగు మందులు, నకిలీ విత్తనాలు, హెచ్ టి కాటన్ అమ్మినా కఠిన చర్యలు తీసుకుంటామని డీలర్లను హెచ్చరించడం జరిగింది అలాగే మార్కెట్లో డిమాండ్ ఉన్న సన్న వరి రకాల విత్తనాలు అందు బాటులో ఉంచాలని సీడ్ డీలర్ల ను కోరడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి కమాల్ల మహేష్ తెలిపారు.

## కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించిన ఎంపీడీవో క్రాంతి కుమార్

### - రైతులకు నష్టం కలగకుండా చర్యలు తీసుకుంటాం



మే 27. మెదక్ జిల్లా. పెద్ద శంకరంపేట్.

పెద్ద శంకరంపేట మండల పరిధిలోని మంగళవారం రాత్రి కురిసిన వర్షాల నేపథ్యంలో వీరోజీపల్లి, జూకల్, బూరుగుపల్లి గ్రామాలలోని ధాన్యశీ కొనుగోలు కేంద్రాలను ఎంపీడీవో క్రాంతి కుమార్ సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. వర్షాలకు తడిసిన ధాన్యం నిల్వలు, కొనుగోలు ప్రక్రియ, రవాణా ఏర్పాట్లపై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వర్షాలకు తడిసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించి, రైతులకు ఎలాంటి ఇబ్బందులు ,నష్టం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ఎంపీడీవో క్రాంతి కుమార్ తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు ఎక్కువగా ఉండకుండా రవాణా వేగవంతం చేయాలని, రైతులకు ఇబ్బందులు కలగకుండా సంబంధిత సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ జాకీర్ హుస్సేన్, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## వడ్గాం లో ఉపాధి హామి పనులు పరిశీలించిన సర్పంచ్



తానూర్, 27(ప్రజా కలం): మండలంలోని వడ్గాం గ్రామంలో కొనసాగుతున్న ఉపాధి హామీ పనులను సర్పంచ్ సుమన్ బాయి గోవిందరావు పటేల్ బుధవారం క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కూలీలతో మాట్లాడి పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం ఎండలు తీవ్రంగా ఉన్నందున కూలీలంతా తగిన జాగ్రత్తలు పాటించాలని, నీడ సదుపాయం కల్పించుకోవాలని సర్పంచ్ సూచించారు.

## వ్యవసాయ విత్తన దుకాణాల తనిఖీ

గద్వాల ప్రతినిధి మే 27 (ప్రజా కలం న్యూస్)

జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల పరిధిలోని విత్తన దుకాణదారులు న్యాణ్యమైన విత్తనాలను పంపిణీ చెయ్యాలని మండల వ్యవసాయ అధికారి కె. రాజశేఖర్, ఎస్ఐ శ్రీహరి కలిసి మండల కేంద్రం లోని విత్తన దుకాణాలను ఆకస్మిక తనికి చేశారు. ఈ సందర్భంగా మండల అధికారి మాట్లాడుతూ మండల పరిధిలోని విత్తన దుకాణాలలో షాప్ లోని రికార్డలను , బిల్ బుక్కులను పరిశీలించారు. విత్తన డీలర్లు తప్పకుండా న్యాణామైన విత్తనాలు మాత్రమే విక్రయించి , రైతులకి రసీదు ఇవ్వాలని ఆదేశించారు. ఎస్సై కొండా శ్రీహరి మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా గ్రామాలలో విత్తన వ్యాపారాలు చేస్తే క్రిమినల్ చర్యలు తీసుకుంటాం అని ఎస్ఐ శ్రీహరి తెలిపారు. రైతులు కచ్చితంగా లేబుల్ ఉన్న విత్తన ప్యాకెట్లను మాత్రమే కొనుగోలు చెయ్యాలని సూచించారు.



ముస్లిం సోదర సోదరీమణులకు

## బక్రీద్ పండుగ శుభాకాంక్షలు

### -సింగల్ విండో చైర్మన్ తిమ్మారెడ్డి



గద్వాల ప్రతినిధి మే 27 (ప్రజా కలం న్యూస్) జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం గ్రామ ప్రజలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు మల్దకల్ సింగల్ విండో చైర్మన్ శేషంపల్లి తిమ్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగం, సహనం, ఈ రెండు బక్రీద్ పండగ ఇచ్చే సందేశాల ని పేర్కొన్నారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగ జరుపుకుంటారని. త్యాగ నిరతికి బక్రీద్ పండుగ నిదర్శనమన్నారు. ధనిక, పేద అన్న తారతమ్యం లేకుండా రాగద్వేషాలకు అతీతంగా ముస్లింలందరూ భక్తిశ్రద్ధలతో చేసుకునే బక్రీద్.. అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడు ఉండాలని ఆయన కోరారు.

## బహిర్ భూమికి వెళ్లి బావి ర్యాంపుపై నడుస్తూ ప్రమాదవ శాత్తు అదుపుతప్పి బోర్ల పడి మృతి

### -అతని రెండు మోకాళ్ళకు తీవ్ర గాయాలు అయి ఎండ దెబ్బ తగిలి మృతి చెందిన వృద్ధుడు

### -మృతుని కొడుకు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్



ధర్మారం, మే 27 : ( ప్రజా కలం ప్రతినిధి )

ధర్మారం మండలం దొంగతుర్తి గ్రామానికి చెందిన వృద్ధుడు తేదీ 26.5.2026 మంగళవారం రోజున మధ్యాహ్నం 3 : 00 గంటల సమయం లో దొంగతుర్తి గ్రామానికి చెందిన జంజి పెల్లి నంబయ్య వయస్సు 80 సంవత్సరాలు అను వ్యక్తి బహిర్ భూమికి అని వెళ్లి అక్కడ నుండి తమ్మడ వేణి కొమురయ్య అను వ్యక్తి యొక్క భావి రాంప్ పైన నడుస్తూ వెళ్తుండగా ప్రమాద వశాత్తు అదుపుతప్పి బోర్లా పడగా అతని రెండు మోకాళ్ళకు రక్త గాయాలయి పడిపోయినాడు అతడిని ఎవరు గమనించక పోవడం తో ఎండ దెబ్బ తగిలి చనిపోయినట్లు ఉన్నాడు అని అతని కొడుకు అయిన శ్రీను దరఖాస్తు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ఉన్నట్లు ధర్మారం ఎస్సై ఎం ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## గుండెపోటుతో ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ శ్రీరాం రమేష్ మృతి

### -శ్రీరామ్ రమేష్ మృతి కుటుంబానికి తీరానిలోటు.

### -ప్రగాఢ సానుభూతి తెలిపిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు.

మే 27 ప్రజాకలం ప్రతినిది: (వరంగల్ /వర్ధన్నపేట) వర్ధన్నపేట టౌన్‌కు చెందిన



ఆంధ్రజ్యోతి సీనియర్ రిపోర్టర్ శ్రీరాం రమేష్ ఆకస్మిక గుండెపోటుతో మృతిచెందడం పట్ల వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన సంతాప సందేశం విడుదల చేశారు. జర్నలిజం రంగంలో నిబద్ధతతో పనిచేస్తూ ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకువచ్చిన రమేష్ మృతి మీడియా రంగానికి తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై ఎప్పుడూ స్పందిస్తూ బాధ్యతాయుత పాత్రికేయుడిగా గుర్తింపు పొందారని కొనియాడారు. శ్రీరాం రమేష్ అందించిన సేవలను ఎప్పటికీ మరువలేమని పేర్కొన్న ఎమ్మెల్యే, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అలాగే వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ విషాద సమయంలో వారికి మనోధైర్యం ప్రసాదించాలని దేవుడిని ప్రార్థించారు.

## మృతుని అంతిమయాత్ర లో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ నాయకులు

( వరంగల్/ పర్వతగిరి) మే 27, ప్రజాకలం ప్రతినిధి. బుధవారం పర్వతగిరి మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ బూత్ కన్వీనర్ పోకల శంకర్ తండ్రి పోకల కొమురయ్య మృతి చెందగా, భౌతిక కాయాన్ని సందర్శించి, శవయాత్రలో పాల్గొన్న మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మాసాని సువర్ణ, స్థానిక ఉపసర్పంచ్ చింతకుంట్ల అనిత, జిల్లా పరిషత్ మాజీ సభ్యులు మహ్మద్ సర్వర్, మండల మైనారిటీ నాయకురాలు సుల్తానా తదితరులు కుటుంబ సభ్యులు అధైర్యపడరాదని, మీ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బొట్ల కిష్టయ్య, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు అక్కల రమేష్, మాజీ వార్డు సభ్యులు కంటెం ఏకాంతం, శంకర్, నాయకులు నరెడ్ల చంద్రయ్య, దొనికి కొమురయ్య, ఇట్టెబోయిన రాజు, పిండి వెంకన్న తదితరులు పరామర్శలో పాల్గొన్నారు.



## ఎడ్ సెట్ ఫలితాలు విడుదల

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎడ్‌సెట్ ఫలితాలు వచ్చేశాయి. ఏపీ విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా మంగళవారం ఉదయం ఎడ్‌సెట్ ఫలితాలను విడుదల చేశారు. ఈ ఏడాది ఎడ్‌సెట్ పరీక్ష ఫలితాల్లో అభ్యర్థులు అద్భుతమైన ప్రతిభను కనబరిచారని మంత్రి కొనియాడారు. 99.30 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు వెల్లడించారు. ఏపీ ఎడ్‌సెట్ రిజల్ట్స్ కోసం క్లిక్ చేయండిఈ సంవత్సరం నిర్వహించిన ఎడ్‌సెట్ 2026 పరీక్షకు రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 19,880 మంది అభ్యర్థులు హాజరుకాగా, వారిలో రికార్డు స్థాయిలో 19,741 మంది అర్హత సాధించారు. దీంతో ఈ ఏడాది ఎడ్‌సెట్‌లో మునుపెన్నడూ లేని విధంగా పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ అభినందనలు తెలిపారు. భావి భారత పౌరులను తీర్చిదిద్దే పవిత్రమైన టీచర్ ప్రొఫెషన్ దిశగా అడుగులు వేస్తున్న విద్యార్థులు, ఈ విజయంతో మరో కీలక ముందడుగు వేశారని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని బీఈడీ, బీఈడీ (స్పెషల్) కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఎడ్‌సెట్-2026 ఎగ్జామ్ మే 8న నిర్వహించారు. చిత్తూరు జిల్లాలోని ద్రావిడియన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఈ ప్రవేశ పరీక్ష జరిగింది. అభ్యర్థులు రిజిస్ట్రేషన్ నంబర్, హాల్‌టికెట్ నంబర్, పుట్టిన తేదీ వివరాలను ఎంటర్ చేసి అధికారిక వెబ్‌సైట్ ద్వారా హాల్ టికెట్లను డౌన్‌లోడ్ చేసుకుని ఎగ్జామ్ రాశారు. ఈ పరీక్షను రెండు షిఫ్టుల్లో నిర్వహించారు. మొదటి షిఫ్ట్ ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు మ్యాథమెటిక్స్, బయాలజీ, ఫిజికల్ సైన్స్ అభ్యర్థులకు నిర్వహించారు. ఇక రెండవ షిఫ్ట్ మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు సోషల్ స్టడీస్, ఇంగ్లిష్ అభ్యర్థుల కోసం నిర్వహించారు.ఏపీ ఎడ్‌సెట్ అనేది ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉపాధ్యాయ శిక్షణ కోర్సైన బీఈడీ , బీఈడీ (స్పెషల్ ఎడ్యుకేషన్) లలో ప్రవేశాల కోసం నిర్వహించే రాష్ట్ర స్థాయి ఎంట్రన్స్ టెస్ట్. ఏపీ ఉన్నత విద్యామండలి ఆదేశాల మేరకు ప్రతి ఏటా ఏదో ఒక ప్రముఖ యూనివర్సిటీ ఈ పరీక్షను నిర్వహిస్తుంది. దీని ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ కాలేజీల్లో కౌన్సిలింగ్ పద్ధతిలో సీట్లను భర్తీ చేస్తారు.ఎడ్‌సెట్ (బీఈడీ) వల్ల కలిగే ప్రయోజనాలుబీఈడీ పూర్తి చేయడం అనేది కేవలం ఒక డిగ్రీ సాధించడం మాత్రమే కాదు. ఉపాధ్యాయ వృత్తి లోకి అడుగుపెట్టడానికి ఇదొక అద్భుతమైన మార్గం. మీరు ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్ లేదా లాంగ్వేజ్ పండిట్ వంటి టీచర్ ఉద్యోగాలు సాధించాలంటే బీఈడీ డిగ్రీ ఖచ్చితంగా ఉండాలి. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించే టీఈటీ , డీఎస్సీ పరీక్షలు రాయడానికి బీఈడీ ప్రాథమిక అర్హత.ఎడ్‌సెట్ ప్రవేశ పరీక్షలో మంచి ర్యాంకు సాధించడం ద్వారా రాష్ట్రంలోని బెస్ట్ విద్యా సంస్థల్లో మెరిట్ సీటు లభిస్తుంది. దీనివల్ల నేరుగా మేనేజ్‌మెంట్ కోటాలో చేరే భారం తప్పి, చాలా తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉపాధ్యాయ శిక్షణను పొందవచ్చు. ఎడ్‌సెట్ కౌన్సిలింగ్ ద్వారా కన్వీనర్ కోటాలో సీటు పొందిన అర్హులైన అభ్యర్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఫీజు రీయింబర్స్‌మెంట్, విద్యా దీవెన/ వసతి దీవెన వంటి స్కాలర్‌షిప్ సదుపాయాలు వర్తిస్తాయి.కేంద్ర ప్రభుత్వ పాఠశాలల్లో ఉద్యోగ అవకాశాలుబీఈడీ పూర్తి చేసి, సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ అర్హత సాధిస్తే.. దేశవ్యాప్తంగా ఉన్న కేంద్రీయ విద్యాలయాలు, నవోదయ విద్యాలయాలు, ఆర్మీ/రైల్వే పాఠశాలల్లో అత్యుత్తమ జీతంతో కూడిన టీచర్ జాబ్స్ సొంతం చేసుకోవచ్చు. ప్రస్తుతం ఉన్న విద్యా నిబంధనల ప్రకారం ప్రముఖ అంతర్జాతీయ, కార్పొరేట్ పాఠశాలల్లో పనిచేయాలన్నా బీఈడీ సర్టిఫికేట్ తప్పనిసరి అయింది. బీఈడీ ఉన్న అభ్యర్థులకు ప్రైవేట్ స్కూళ్లలో కూడా ఆకర్షణీయమైన వేతనాలు లభిస్తాయి. బీఈడీ పూర్తి చేసిన తర్వాత విద్యారంగంలో మరింత ఎదగాలనుకునే వారు ఎండ్‌ఈడీ చేయవచ్చు. ఆ తర్వాత పీహెచ్‌డీ పూర్తి చేసి కాలేజీ లెక్చరర్లుగా, ప్రొఫెసర్లుగా లేదా విద్యాశాఖలో ఉన్నతాధికారులుగా స్థిరపడేందుకు మంచి అవకాశాలు ఉంటాయి.

## మోడీపై శివరాజ్ పుస్తకం

న్యూఢిల్లీ : కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ రచించిన పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ హాజరయ్యారు. ప్రధాని నరేంద్ర మోదీతో తనకున్న వ్యక్తిగత అనుబంధం, అనుభవాల గురించి వివరిస్తూ చౌహాన్ 'అప్నాపన్: మై ఎక్స్‌పీరియన్సెస్ విత్ నరేంద్ర మోదీ' పేరుతో ఈ పుస్తకాన్ని రాశారు. ఢిల్లీలోని పూసాలో ఉన్న ఐకార్ క్యాంపస్‌లో మంగళవారం ఈ కార్యక్రమం జరిగింది.ఈ పుస్తకాన్ని మాజీ ప్రధాని హెచ్.డి. దేవెగౌడ, మాజీ ఉపరాష్ట్రపతి ఎం. వెంకయ్యనాయుడు ముఖ్య అతిథులుగా హాజరై ఆవిష్కరించారు.

ఈ వేడుకలో ఏపీ మంత్రి నారా లోకేష్ పాల్గొని పలువురు జాతీయ స్థాయి నేతలను కలిశారు. ఈ కార్యక్రమానికి ఢిల్లీ ముఖ్యమంత్రి రేఖా గుప్తా, పలువురు కేంద్ర మంత్రులు, ఎంపీలు, బీజేపీ సీనియర్ నేతలు, సాహితీవేత్తలు హాజరయ్యారు. ప్రధాని మోదీ నాయకత్వ లక్షణాలు, ఆయన వ్యక్తిత్వం, ప్రజలతో మమేకమయ్యే తీరును ఈ పుస్తకం చక్కగా వివరిస్తుందని వక్తలు ప్రశంసించారు. ఎన్డీఏ భాగస్వామ్య పక్షమైన టీడీపీ తరఫున లోకేష్ ఈ కార్యక్రమంలో పాల్గొనడం ప్రాధాన్యత సంతరించుకుంది.

## టీమ్ 2029... సౌత్ టార్గెట్ గా కేబినెట్ విస్తరణ



న్యూఢిల్లీ : ఢిల్లీ రాజకీయాల్లో ఇప్పుడు ఎక్కడ చూసినా కేంద్ర మంత్రివర్గ విస్తరణ గురించిన చర్చలే నడుస్తున్నాయి. మోదీ 3.0 ప్రభుత్వం కొలువుదీరి దాదాపు రెండేళ్లు కావస్తున్న తరుణంలో, పాలనలో సరికొత్త జోష్ నింపేందుకు ప్రధాని భారీ మార్పులకు శ్రీకారం చుట్టబోతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఈ సారి జరగబోయే విస్తరణలో కేవలం ఎంపీలు మాత్రమే కాదు, ఏకంగా ఇద్దరు ముగ్గురు మాజీ ముఖ్యమంత్రులకు కూడా చోటు దక్కబోతోందనేది ప్రధానంగా వినిపిస్తున్న గాసిప్. ఈ సారి మంత్రివర్గంలోకి మాజీ ముఖ్యమంత్రులను తీసుకు రావడం ద్వారా అనుభవం అనే కార్డును మోదీ ప్లే చేయబోతున్నారు. ఇప్పటికే శివరాజ్ సింగ్ చౌహాన్, మనోహర్ లాల్ ఖట్టర్ వంటి వారు కేబినెట్‌లో ఉండగా, మరో ఇద్దరు లేదా ముగ్గురు మాజీ సీఎంల పేర్లు ఇప్పుడు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వీరిని కేబినెట్ స్థాయి హోదాతో కీలక మంత్రిత్వ శాఖలకు అప్పగిస్తారని ప్రచారం జరుగుతోంది. వీరిలో ఇప్పటికే రాజీనామా చేసిన నితీష్ కుమార్ తో పాటు మరో ఇద్దరు ముగ్గురు ముఖ్యమంత్రుల్ని మార్చి మరీ కేంద్రానికి తీసుకువస్తారని అంటున్నారు. 2026 మే నెలలో జరగబోయే ఈ మార్పులను రాజకీయ వర్గాలు 'మిడ్-టర్మ్ రీసెట్'గా అభివర్ణిస్తున్నాయి. పనితీరు సరిగా లేని మంత్రులను సాగనంపి, వచ్చే సాధారణ ఎన్నికల నాటికి పార్టీని, ప్రభుత్వాన్ని బలోపేతం చేసే దిశగా కొత్త ముఖాలను ప్రవేశపెట్టబోతున్నారట. కేవలం సీనియర్లే కాకుండా, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బాగా పనిచేసిన యువ నేతలకు, అలాగే రాబోయే అసెంబ్లీ ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు చెందిన నేతలకు ఈసారి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల నుంచి ప్రాతినిధ్యాన్ని పెంచడం ద్వారా 2029 ఎన్నికల లక్ష్యంగా అడుగులు వేయాలని బీజేపీ హైకమాండ్ భావిస్తోంది.ప్రస్తుతం కొందరు మంత్రులు రెండు మూడు శాఖలను నిర్వహిస్తున్నారు. ఈ అదనపు బాధ్యతలను తగ్గించి, ప్రత్యేకంగా ఒక్కో శాఖకు ఒక్కో మంత్రిని కేటాయించేలా ప్లాన్ చేస్తున్నారు. రక్షణ, హోమ్, ఆర్థిక వంటి కీలక శాఖల్లో మార్పులు ఉండకపోవచ్చని చెబుతున్నప్పటికీ, రైల్వే, ఐటీ, పౌర విమానయాన వంటి శాఖల్లో కొత్త వారు వచ్చే అవకాశం ఉందని గాసిప్స్ వినిపిస్తున్నాయి. మోదీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తి చేసుకుంటున్న సందర్భంగా జూన్ 10 లోపునే విస్తరణ ప్రక్రియ ముగించాలని చూస్తున్నారట. ఎవరెవరికి బెర్తులు దక్కుతాయి? ఎవరికి ఉద్వాసన పలుకుతారు? అనే ఉత్కంఠ ఇప్పుడు ఎంపీల్లో నెలకొంది. ఈసారి విస్తరణలో సర్‌ప్రైజ్ ఎలిమెంట్స్ ఖచ్చితంగా ఉంటాయని, ఊహించని పేర్లు తెరపైకి వస్తాయని ఎక్కువ మంది నమ్ముతున్నారు.

## పొంచి ఉన్న ఉగ్రముప్పు..

న్యూఢిల్లీ : అమెరికా విదేశాంగ మంత్రిగా భారత్ సందర్శనకు వచ్చిన మార్కో రూబియో పాకిస్తాన్ ను ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్ కు ఉగ్రవాద ముప్పు పొంచి ఉందని, పాకిస్తాన్ లోని ఉగ్ర స్థావరాలే ఎందుకు కారణమని పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలు దక్షిణాసియా భద్రతా దృక్పథానికి మరోసారి ఆలోచనాత్మకమైన సందేశం ఇస్తున్నాయి. పాక్ భూభాగం నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తున్న ఉగ్రవాద గ్రూపులు భారత్‌ను నిరంతరం లక్ష్యం చేసుకుంటున్నాయని భారత్ ఎప్పటికప్పుడు ఆందోళన వ్యక్తం చేస్తూనే ఉందని రూబియో స్పష్టం చేశారు. అమెరికా-ఇరాన్ శాంతి చర్చలకు పాకిస్తాన్ మధ్యవర్తిత్వం వహించడంపై భారత్ అభ్యంతరం వ్యక్తం చేసిందా అనే ప్రశ్నకు సమాధానంగా ఆయన "వారి సమస్య వేరు" అని చెప్పడం గమనార్హం.భారత్ దృష్టిలో పాకిస్తాన్ సమస్య కేవలం సరిహద్దు వివాదం కాదు. అది ఉగ్రవాదం ద్వారా జరుగుతున్న స్థిరమైన హైబ్రిడ్ యుద్ధం. 26/11 ముంబై దాడులు, పుల్వామా, ఉరి, పాహల్గామ్ వంటి ఘటనలు ఇప్పటికీ తాజా గాయాలుగా మిగిలి ఉన్నాయి. పాకిస్తాన్ భూమి నుంచి ఆపరేట్ అవుతున్న గ్రూపులు (లష్కర్-ఎ-తయ్యబా, జైష్-ఎ-మహమ్మద్ వంటివి) భారత్ సార్వభౌమత్వానికి, పౌరుల భద్రతకు నిరంతర ముప్పుగా ఉన్నాయని భారత్ ఆందోళన వ్యక్తంచేస్తోంది. ఇటీవలి అమెరికా రిపోర్టులు కూడా పాకిస్తాన్‌లో ఉగ్రవాద కార్యకలాపాలు పెరిగినట్లు (35% వృద్ధి) సూచిస్తున్నాయి. రూబియో వ్యాఖ్యలు ఈ వాస్తవాన్ని అంగీకరిస్తున్నాయి. ఇది భారత్‌కు ఒక రకమైన ధైర్యం ఇచ్చే సంకేతం.అమెరికా తన జాతీయ ప్రయోజనాల కోసం పాకిస్తాన్‌తో సత్సంబంధాలు కొనసాగిస్తోంది. మధ్యప్రాచ్యంలో ఇరాన్‌తో ఉద్రిక్తతలు, చైనా ప్రభావం, ఆఫ్ఘనిస్తాన్ స్థితి ? ఇవన్నీ చూసి అమెరికా పాకిస్తాన్‌ను పక్కకు నెట్టేసే అవకాశం లేకుండా చేస్తాయి. కానీ ఇది భారత్ కోసం ఒక ముఖ్యమైన హెచ్చరిక. భారత్ ఎప్పుడూ చెప్పేదేమంటే.. ఉగ్రవాదానికి ఆశ్రయం ఇచ్చే దేశాన్ని ప్రపంచ వేదికపై మధ్యవర్తిగా ఎత్తి చూపడం ద్వంద్వ ప్రమాణాలకు దారి తీస్తుంది. ఒకవైపు ఉగ్రవాదాన్ని ఎదుర్కొంటూ, మరోవైపు అదే ఉగ్రవాద మద్దతుదారు దేశం అంతర్జాతీయ గౌరవం పొందడం భారత్‌కు ఆమోదయోగ్యం కాదు. ఇది ప్రాంతీయ స్థిరత్వానికి కూడా ముప్పు. అయినప్పటికీ, రూబియో సందేశం ఒక సానుకూల అంశాన్ని కలిగి ఉంది. అమెరికా భారత్‌తో తన స్ట్రాటజిక్ భాగస్వామ్యాన్ని పాక్ సంబంధాల కోసం రాజీ పడదు. ఇటీవలి అమెరికా-ఇండియా కౌంటర్ టెర్రరిజం సహకారం, వాణిజ్య చర్చలు, రక్షణ భాగస్వామ్యం ఈ దిశగా ముందుకు వెళ్తున్నాయి.భారత్ తన ఆందోళనను నిరంతరం హైలైట్ చేయాలి. ఏకపక్ష చర్యలు తన భద్రతను కాపాడుకోవడంలో కీలకం అయినప్పటికీ, దీర్ఘకాలిక పరిష్కారం కోసం బలమైన గ్లోబల్ నెరేటివ్‌ను రూపొందించాలి.

## మజ్జిగ ప్యాకెట్లు వితరణ



( వరంగల్/పర్వతగిరి) మే 27, ప్రజాకలం ప్రతినిధి. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం గోరు గుట్ట తండా గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి భాస్కర్ గ్రామీణ ఉపాధి హామీ పని కూలీలకు, ఐకెపి సెంటర్ హమాలిలకు, రైతులకు మజ్జిగ ప్యాకెట్లు వితరణ చేసి కాంటాలను, ఉపాధి హామీ కూలీల హాజరు జాబితాలను పరిశీలించారు. సంబంధిత అధికారులకు ఎండలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఉదయం వేళలోనే పనులు పూర్తి చేసుకోవాలని తెలిపారు. వర్షాలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ అధికారులు, మండలాధికారులు తెలిపిన సమాచారాన్ని గుర్తుచేశారు. సకాలంలో వడ్లు కొనుగోలు పూర్తి చేయాలని వడ్లు తడవకుండా ఎప్పటికప్పుడు తార్పాలిన్ కవర్లు వడ్లపై కప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దేవేందర్, వార్డు మెంబర్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు వాగ్యనాయక్, యూత్ నాయకులు నెహ్రూ, సుమన్, సంతోష్, వీరకుమార్, రాజు, ఐకెపి సెంటర్ నిర్వాహకులు బానోత్ మోహన్, అనిల్, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే సోదరుడి అరెస్టు

అనంతపురం : రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సోదరుడు తోపుదుర్తి రాజశేఖరరెడ్డిని పోలీసెలె అదుపులోకి తీసుకున్నారు. రెండేళ్ల క్రితం మహేష్ రెడ్డి అనే యువకుడు రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడు. మహేష్ ఆత్మహత్య చేసుకున్నారని రైల్వే పోలీసులు నిర్ధారించారు. తోపుదుర్తి రాజా వేధింపుల వల్లే యువకుడు మరణించారని అనంతపురం రూరల్ పోలీసులు తాజాగా కేసు నమోదు చేసారు. రాజకీయ వేధింపుల్లో భాగంగానే తోపుదుర్తి రాజా పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారపి రాప్తాడు వైసీపీ శ్రేణులు ఆరోపిస్తున్నారు.

## ఏపీలో మరో బస్సు ప్రమాదం

అనంతపురం : అనంతపురం జిల్ల గుత్తి వద్ద కేకే ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. డ్రైవర్ నిద్రమత్తు వల్ల పొలాల్లోకి దూసుకెళ్లిన తరువాత ట్రావెల్స్ బస్సు బోల్తా పడింది. ఘటనలో పదిహేను ది ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. వారిని గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బస్యసు హైదరాబాద్ నుంచి ధర్మవరం వెళ్తుండగా ఘటన జరిగింది.

## మధు హత్య కేసులో ఐదుగురి అరెస్ట్

సూర్యాపేట : సూర్యాపేటలో సంచలనం సృష్టించిన బీఆర్ఎస్ నేత చింతలపాటి మధు హత్య కేసులో ఐదుగురు అరెస్ట్ అయ్యారు. మిద్దె జీవన్, చింతా సైదులు, మేదరి ప్రసాద్, మిద్దె ఆనంద్, కక్కిరేణి భరత్ చంద్ లను పోలీసులు అరెస్టు చేసారు. 2007లో జరిగిన కాంగ్రెస్ నేత మిద్దె రవీందర్ హత్యకు ప్రతీకారంగానే మధు హత్య జరిగింది. తండ్రి హత్యకు ప్రతీకారంగా రవీందర్ కొడుకు మిద్దె జీవన్ మధును హత్య చేసినట్లు పోలీసులు నిర్ధారించారు.

## మహిళపై దారుణ దాడి.. చైన్ స్నాచింగ్కు యత్నం

మేడ్చల్ : మహిళపై దారుణంగా దాడి చేసి తరువాత చైన్ స్నాచింగ్ కు ప్రయత్నం జరిగింది. కొంపల్లి జయభేరి కాలనీలో ఆయిల్ షాప్ నిర్వహిస్తున్న యజమానురాలిపై దుండగుడు దారుణంగా దాడి చేసి, చైన్ స్నాచింగ్కు ప్రయత్నించాడు. బాధిత మహిళ కేకలు విని స్థానికులు అక్కడికి చేరుకుని, నిందితుడిని చితకబాది పోలీసులకు అప్పగించారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### పల్టీలు కొట్టిన ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు - 30 మందికి గాయాలు

అనంతపురం : గుత్తి మండలం వన్నెదొడ్డి గ్రామ సమీపంలో జాతీయ రహదారి 44పై మంగళవారం ఉదయం తీవ్ర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. హైదరాబాద్ నుంచి అనంతపురం వైపు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అదుపుతప్పి బోల్తా పడటంతో బస్సులో ప్రయాణిస్తున్న 30 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలయ్యాయి.ఎదురుగా వస్తున్న లారీని తప్పించే క్రమంలో డ్రైవర్ నియంత్రణ కోల్పోయాడు. దీంతో బస్సు మూడు పల్టీలు కొట్టి పక్కనే ఉన్న పంట పొలాల్లోకి దూసుకెళ్లి బోల్తా పడింది. ఒక్కసారిగా జరిగిన ఈ ఘటనతో బస్సులో ఉన్న ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారు.సమాచారం అందుకున్న వెంటనే గుత్తి పోలీసులు, 108 అంబులెన్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. గాయపడిన వారిని వెంటనే గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అయితే పది మంది పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం వారిని అనంతపురం జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి గల కారణాలపై గుత్తి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు.

## జనసేన పార్టీని బలహీనపర్చేందుకు కుట్రలు

నెల్లూరు : జనసేన పార్టీని బలహీనపర్చేందుకు కుట్రలు, కులాలు-మతాల పేరుతో మచ్చ వేయాలని ప్రయత్నాలు జరుగుతున్నాయని మహా టీవీ డిబేట్లో జనసేన పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కిషోర్ గునుకులతీవ్రంగా స్పందించారు. ఒక వ్యక్తిని అరెస్ట్ చేస్తే గానీ,బెదిరిస్తే గానీ, కార్యకర్తలను రోడ్డుపై ఈడ్చుకెళ్తే గానీ జనసేన పార్టీ ఆగదు? పవన్ కళ్యాణ్ రి భావజాలాన్ని ఎవరూ ఆపలేరు" అని స్పష్టం చేశారు. జనసేన పార్టీని రాళ్లు వేసి, తప్పుడు ప్రచారాలతో దెబ్బతీయాలనే ప్రయత్నాలు చేస్తున్న వారిపై ఘాటుగా స్పందిస్తూ "పవన్ కళ్యాణ్ వ్యక్తిగత ద్వేష రాజకీయాలు చేయరు. సమాజ మార్పు కోసం, భవిష్యత్ తరాల కోసం రాజకీయాల్లోకి వచ్చారు" అని పేర్కొన్నారు. సమాజాన్ని మార్చాలంటే ముందు మనం మారాలి? ఓపిక, క్రమశిక్షణ, బాధ్యతతోనే జనసేన ముందుకు వెళ్తుంది" అన్న పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలను గుర్తుచేస్తూ? పార్టీ కోసం ఎన్నో కష్టాలు పడుతున్న కార్యకర్తలకు ఎల్లప్పుడూ న్యాయం జరిగేలా నాయకత్వం పని చేస్తోందన్నారు. ప్రకాశం జిల్లా కమిటీల రద్దు నిర్ణయం కూడా పార్టీ బలోపేతం, క్రమశిక్షణ కోసమే తీసుకున్న నిర్ణయమని తెలిపారు. పదవుల కోసం కాదు? ప్రజల కోసం, రాష్ట్ర భవిష్యత్తు కోసం జనసేన పార్టీ పనిచేస్తోందని స్పష్టం చేశారు. ఉండగలిగినవారే ఉండండి? పోరాటం ఇంకా కొనసాగుతుంది" అనే పవన్ కళ్యాణ్ పిలుపుతో కార్యకర్తలు మరింత బలంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

## శంషాబాద్ ఎయిర్ పోర్టు లో ఎబోలా స్కానింగ్ ఏర్పాట్లు

హైదరాబాద్ : శంషాబాద్ అంతర్జాతీయ విమానాశ్రయంలో ఎబోలా వ్యాధి స్కానింగ్ ఏర్పాట్లు చేసారు. ఆఫ్రికా నుంచి శంషాబాద్ ఎయిర్పోర్ట్ కు వస్తున్న ప్రయాణికులను స్కాన్ చేసి వ్యాధిని ఎయిర్పోర్ట్ అధికారులు గుర్తిస్తున్నారు. ఎబోల వ్యాధి నిర్ధారణ అయితే క్వారంటైన్ కు పంపిస్తున్నారు.

# జగన్ సెల్ఫ్ గోల్ చేసుకున్నారా..



విజయవాడ : వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రెస్ మీట్లు , ఆయన అనుసరిస్తున్న రాజకీయ వ్యూహాలపై ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది. ముఖ్యంగా ఆయన ఎంచుకుంటున్న అంశాలు, అవి రివర్స్ అవుతున్న తీరుపై రాజకీయ విశ్లేషకులు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. వైఎస్ జగన్ ప్రెస్ మీట్లలో తరచుగా ఎదురవుతున్న ప్రధాన సమస్య సందర్భోచితం కాని వ్యాఖ్యలు . ఏదైనా ఒక ప్రజా సమస్యపై మాట్లాడాలని భావించినప్పుడు, అనూహ్యంగా ఆయన గతం వైపు లేదా కుటుంబ చరిత్ర వైపు వెళ్తున్నారు. ఇటీవల ఆయన తన తాత రాజారెడ్డి, బాబాయ్ వివేకా హత్యల గురించి ప్రస్తావించడం రాజకీయంగా టీడీపీకి పెద్ద అస్త్రంగా మారింది. అసలు చర్చను పక్కదారి పట్టించి, కడప ఫ్యాక్షన్ చరిత్రను ప్రజల్లోకి మళ్ళీ తీసుకెళ్ళేలా ఆయన వ్యాఖ్యలు ఉంటున్నాయి. ఇది ఆయనకు తెలియకుండా జరుగుతున్న ఫ్లో కాదని, భావోద్వేగంతో సానుభూతి పొందే ప్రయత్నమని కొందరు భావిస్తున్నప్పటికీ, అది అంతిమంగా విపక్షాలకు అనుకూలంగా మారుతోంది. జగన్ ఎప్పుడైతే ఫ్యాక్షన్ లేదా హత్యల ప్రస్తావన తెస్తున్నారో, అప్పుడే టీడీపీ నాయకులు పక్కా ప్రణాళికతో పాత రికార్డులను, నాటి పత్రికల క్లిప్పింగులను సోషల్ మీడియాలో వదులుతున్నారు. జగన్ ఒక పాయింట్ మాట్లాడితే, టీడీపీ నేతలు పది పాత విషయాలను బయటకు తీస్తున్నారు. దీనివల్ల జగన్ చెప్పాలనుకున్న ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యం పక్కకు పోయి, పాత నేరాల చరిత్రపైనే చర్చ సాగుతోంది. ఇది వైఎస్సార్సీపీకి వ్యూహాత్మక తప్పిదమనే చెప్పాలి. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై పోరాటం చేయాలంటే నిత్యావసర ధరలు, నిరుద్యోగం, లేదా అభివృద్ధి పనుల్లో జాప్యం వంటి అంశాలను ఎంచుకోవాలి. కానీ, వైసీపీ తరచుగా వ్యక్తిగత దూషణలు లేదా గతంలో జరిగిన సంఘటనల చుట్టూనే తిరుగుతోంది. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గట్టిగా వినిపించడంలో వైసీపీ విఫలమవుతోంది. దీనివల్ల ప్రభుత్వ వ్యతిరేకతను తమకు అనుకూలంగా మార్చుకోవడంలో ఆ పార్టీ వెనుకబడుతోంది. జగన్ ప్రెస్ మీట్ తర్వాత నెరేటివ్ సెట్ చేయడంలో సోషల్ మీడియా వింగ్ విఫలమవుతోందన్న అభిప్రాయం వినిపిస్తోంది. ఆయన ప్రసంగంలోని పాజిటివ్ పాయింట్స్ కంటే, ఆయన మాట్లాడిన వివాదాస్పద వ్యాఖ్యలే హైలైట్ అవుతున్నాయి. మెయిన్ స్ట్రీమ్ మీడియా కూడా ఈ వివాదాస్పద వ్యాఖ్యలనే ప్రధాన వార్తలుగా ఇస్తుండటంతో, సామాన్య ప్రజల్లో జగన్ ఇంకా పాత గొడవల్లోనే ఉన్నారనే భావన కలుగుతోంది. ఇది పార్టీ ఇమేజ్‌ను మరింత దెబ్బతీస్తోంది. జగన్ తన సహజ ధోరణిలో మాట్లాడుతూ భావోద్వేగానికి గురవుతున్నారు. అయితే, సలహాదారులు ఆయనకు సరైన ఇన్పుట్స్ ఇవ్వకపోవడం లేదా ఆయన ఎవరి మాట వినకపోవడం వల్ల ఈ తప్పిదాలు జరుగుతున్నాయి. తనను తాను రక్షించుకునే క్రమంలో ఆయన చేస్తున్న వ్యాఖ్యలు, ప్రత్యర్థులకు దాడి చేయడానికి అవకాశాన్ని ఇస్తున్నాయని వైసీపీ క్యాడర్ భావిస్తోంది. వైసీపీ ఇలాంటి సమయంలో తన వ్యూహాన్ని మార్చుకోవాల్సి ఉందన్న అభిప్రాయం వినిపిస్తోంది. గతాన్ని తవ్వడం మానేసి, వర్తమానంలో ప్రజలకు ఏం అవసరమో ఆ సమస్యలపై మాత్రమే ఫోకస్ చేయాలి. ఒక క్రమపద్ధతిలో, డేటాతో కూడిన విమర్శలు చేస్తేనే ప్రభుత్వ వ్యతిరేకతను పట్టుకోగలరు. లేదంటే ప్రతి ప్రెస్ మీట్ ప్రత్యర్థులకు ఒక పండుగలా మారి, వైసీపీని మరింత రక్షణలో పడేస్తుందన్న అభిప్రాయం ఎక్కువగా వినిపిస్తోంది.

# కార్మికులకు నైపుణ్యశిక్షణ

విజయవాడ : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణంలో వెన్నెముకలా నిలిచే సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం గత రెండేళ్లలో విప్లవాత్మక అడుగులు వేసింది. కుదేలైన నిర్మాణ రంగాన్ని, కార్మిక వ్యవస్థలను ముఖ్యమంత్రి చంద్రబాబు తన దార్శనికతతో పునరుద్ధరించారు. కార్మికులకు నైపుణ్య శిక్షణ ఇప్పించడంతో పాటు, సమాజంలో వారి గౌరవాన్ని పెంచేలా లేబర్ అడ్డాల నిర్మాణం, వైద్య సంరక్షణ కోసం సరికొత్త ఈఎస్ఐ ఆసుపత్రుల ఏర్పాటు వంటి చర్యలతో కూటమి ప్రభుత్వం కార్మికులకు కొండంత అండగా నిలిచింది. ఉపాధి కోసం కూడళ్లలో ఎండనక, వాననక నిలబడే దినసరి కూలీల కష్టాలకు పరిష్కారంగా విజయవాడ, విశాఖపట్నం, తిరుపతి, రాజమండ్రి, గుంటూరు, నెల్లూరు వంటి నగరాలతో పాటు ఉమ్మడి జిల్లాల కేంద్రాల్లో ఆధునిక లేబర్ అమెనిటీస్ సెంటర్స్ (లేబర్ అడ్డాల) ఏర్పాటుకు శ్రీకారం చుట్టారు. ఈ కేంద్రాల ద్వారా కార్మికులకు స్వచ్ఛమైన తాగునీరు, విశ్రాంతి గదులు, మరుగుదొడ్లతో పాటు ఉద్యోగ సమాచారం, ప్రభుత్వ సంక్షేమ పథకాల వివరాలను అందిస్తున్నారు. పని లేని సమయాల్లో కార్మికులకు అనుభవంతో పాటు టెక్నాలజీని జోడించి నైపుణ్యాభివృద్ధి శిక్షణ ఇచ్చేలా కార్యాచరణ రూపొందించారు. రాష్ట్రంలోని 88 లక్షల మంది అసంఘటిత కార్మికులు, అందులోని 18 లక్షల భవన నిర్మాణ కార్మికుల కుటుంబాలకు ధీమా కల్పిస్తూ గతంలో నిలిచిపోయిన పథకాలను ప్రభుత్వం పునరుద్ధరించింది. ప్రస్తుతం కార్మిక కుటుంబాలకు ప్రసూతి సహాయం కింద రూ. 20 వేలు, వివాహ కానుకగా రూ. 40 వేలు, సహజ లేదా ప్రమాదవశాత్తు మరణం సంభవిస్తే రూ. 20 వేల తక్షణ సహాయంతో పాటు అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ. 60 వేలు అందిస్తూ ఉచిత వైద్య పరీక్షలు కూడా నిర్వహిస్తున్నారు. పారదర్శకత, భద్రత సూత్రాలతో ఫ్యాక్టరీల శాఖను బలోపేతం చేసిన ప్రభుత్వం, నిబంధనలు ఉల్లంఘించిన 23 ఫ్యాక్టరీలపై కఠిన చర్యలు తీసుకుంది. కార్మికుల ప్రాణ రక్షణ కోసం సేఫ్టీ అలర్ట్, ఇన్సిడెంట్ అలర్ట్ వంటి కార్యక్రమాలు ప్రారంభించింది.

జేఎన్‌టీయూ, ఎస్వీయూ వంటి ప్రతిష్టాత్మక యూనివర్శిటీలతో ఒప్పందాలు కుదుర్చుకుని, 360 పరిశ్రమల్లో థర్డ్ పార్టీ సేఫ్టీ ఆడిట్లు, వందలాది మాక్ డ్రిల్స్ నిర్వహించడం ద్వారా పారిశ్రామిక భద్రతలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దేశానికే రోల్ మోడల్‌గా నిలిచింది. రాష్ట్రంలోని 15 లక్షల మంది ఇన్సూర్డ్ పర్సన్స్ ఆరోగ్య రక్షణే ధ్యేయంగా భీమా వైద్య సేవల శాఖను ప్రభుత్వం ఆధునీకరించింది. అచ్యుతాపురంలో కొత్త ఈఎస్ఐ ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడంతో పాటు తిరుపతి, గుంటూరు, కర్నూలు, శ్రీసిటీ, నెల్లూరు ప్రాంతాలలో ఆసుపత్రుల విస్తరణకు భూములు కేటాయించారు. విశాఖపట్నంలో ఇూఎఅ మెడికల్ కాలేజీ, అమరావతిలో 500 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఓఎ ఊవజీశ్రీబిష్ర, వ-ంబీబష్రజీటష్రతి వంటి మొబైల్ యాప్‌ల ద్వారా ఔషధాల పంపిణీలో పూర్తి పారదర్శకతను తీసుకువస్తూ కార్మికుల ప్రాణాలకు, ఆరోగ్యానికి ఢోకా లేకుండా కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనను విజయవంతంగా సాగించింది.

# పవన్ మార్క్ యాక్షన్ షురూ



రాజమండ్రి : అనారోగ్యం నుంచి కోలుకున్న తర్వాత ఏపీ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ మళ్లీ యాక్టివ్ అయ్యారు. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసుకోవడం లేదు, నేతలపై వస్తున్న ఆరోపణలపై రియాక్ట్ కావడం లేదు అంటూ వస్తున్న విమర్శలకు చెక్ పెట్టే ప్రయత్నం గట్టిగానే చేసారు పవన్. అలాగే జనసేన ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు కూడా టైం కేటాయిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించిన లైంగిక దోపిడీ ఆరోపణల వివాదం లో రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే ఆరవ శ్రీధర్ ను తన వద్దకు పిలిపించుకున్న పవన్ కళ్యాణ్ చెడా మడా క్లాస్ పీకారని సమాచారం. శ్రీధర్ తనపై లైంగిక దోపిడీకి పాల్పడ్డారని ఒక మహిళా ఉద్యోగి చేసిన ఆరోపణలు తీవ్ర సంచలనం సృష్టించాయి. ఆమె వరుసగా కొన్ని వీడియోలు రిలీజ్ చేసి పవన్ కళ్యాణ్ తనకు న్యాయం చేయాలంటూ డిమాండ్ చేశారు. దీనిపై పవన్ కళ్యాణ్ కూడా ఎందుకు సైలెంట్ గా ఉంటున్నారు అంటూ విపక్షాలు కూడా దాన్ని రాజకీయం చేసే ప్రయత్నం చేసాయి. దీనిపై అన్ని నివేదికలు చెప్పించుకున్న తర్వాత శ్రీధర్ ని పిలిపించుకున్న పవన్ ఆయన వివరణ తీసుకున్నారు. నైతిక పరమైన అంశాల్లో ఇలాంటి ఆరోపణ వస్తే సహించేది లేదంటూ గట్టిగా చెప్పడం తో శ్రీధర్ తన విప్ పదవికి రాజీనామా చేశారు ఇక పోలవరం ఎమ్మెల్యే బాలరాజు సైతం ఆ మధ్య చంద్రబాబు పై కొన్ని వ్యాఖ్యలు చేశారు. దీనిపై కూడా సీరియస్ అయిన పవన్ కళ్యాణ్ తన ఆఫీస్ లో బాలరాజు కి క్లాస్ పీకారు. కూటమి ప్రతిష్టను దెబ్బతీసే ఎలాంటి వ్యాఖ్యలు బహిరంగంగా చేయొద్దు అంటూ ఏవైనా విషయాలు ఉంటే పార్టీలోనే చర్చించాలి తప్ప లేనిపోని వివాదాలు సృష్టించొద్దని గట్టిగా చెప్పారు. చిర్రి బాలరాజు పై వస్తున్న ఆరోపణలకు నాలుగు వారాల్లో సమాధానం చెప్పాలంటూ టైం ఇచ్చారు. గోదావరి జిల్లాలో వరుస పర్యటనలు మొదలుపెట్టారు పవన్. గోదావరి ప్రాంతంలో పవన్ కళ్యాణ్ కు జనసేనకు ఉన్న పట్టు చాలా ముఖ్యమైనది. స్థానికంగా ఉన్న నాయకుల్లోనూ కార్యకర్తల్లోనూ జోష్ నింపడానికి పవన్ ఈ పర్యటన ఉపయోగించుకోబోతున్నారు. అలాగే పుష్కరాల పనులు నేపథ్యంలో రాజమండ్రిలో జరుగుతున్న అభివృద్ధి పనులను స్వయంగా పరీక్షిస్తున్నారు. గత ఎన్నికల్లో కేవలం 24 సీట్లు పోటీ చేసిన జనసేనను రాబోయే ఎన్నికల్లో మరిన్ని ఎక్కువ సీట్లు కు పెంచేలా వ్యూహం అయితే రెడీ చేస్తున్నారు జనసేనాని. వచ్చే ఎన్నికల్లోనూ కూటమి కలిసే పోటీ చేస్తుంది అని ఇప్పటికే పలుమార్లు హింట్ ఇచ్చారు పవన్. అయితే దీనిపై జనసేన క్షేత్రస్థాయి అభిమానుల్లో అసంతృప్తి ఉన్నమాట వాస్తవం అని పవన్ వరకూ నివేదికలు వెళ్లాయి. వాటిని దృష్టిలో పెట్టుకునే యువకులను, తనకున్న అభిమానులను, గ్రౌండ్ లెవెల్ కార్యకర్తలను సంతృప్తిపరిచేలా పవన్ కళ్యాణ్ తన పర్యటనలు రెడీ చేస్తున్నారు. అందుకే ఒకవైపు ఇలాంటి టూర్స్ వేస్తూనే మరోవైపు పార్టీలో ఆరోపణలు, వివాదాలు ఎదుర్కొంటున్న నాయకులకు క్లాసులు పీకుతూ పార్టీని రిపేర్ చేసే పనిలో పడ్డారు జనసేనాని. విపక్షంలో ఉన్నప్పుడు ప్రభుత్వాన్ని కామెంట్ చేయడం ఈజీయే కానీ ఎంత వద్దన్నా అధికారంలో ఉన్నప్పుడు ప్రజల్లో ఎంతో కొంత అసంతృప్తి అయితే ఉంటుంది. అందుకే కూటమి అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకుని పవన్ తన పార్టీపై ప్రజల్లో భరోసా కల్పించే ప్రయత్నంలో పడ్డారని విశ్లేషకులు అంచనాలు వేస్తున్నారు.

# వర్మ చుట్టూ పెరుగుతున్న టీడీపీ మద్దతు..

కాకినాడ : పిఠాపురం రాజకీయాల్లో మరోసారి ఆసక్తికర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. టీడీపీ నేత పిఠాపురం వర్మ అలియాస్ ఎస్వీఎస్ఎన్ వర్మ పేరు ఇప్పుడు మళ్లీ చర్చనీయాంశంగా మారింది. 2024 ఎన్నికల సమయంలో ఆయనకు ఎమ్మెల్యే టికెట్ దక్కకపోవడం అప్పట్లో పెద్ద రాజకీయ చర్చకు దారితీసింది. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురం నుంచి పోటీ చేయాలని నిర్ణయించడంతో వర్మకు టికెట్ అవకాశాలు ముగిశాయి. అప్పుడు పార్టీ పెద్దలు ఎమ్మెల్సీ పదవి ఇస్తామని హామీ ఇచ్చారని వర్మ అనుచరులు భావించారు. అయితే ఆ హామీ అమలు కాలేదని వారు ఇప్పుడు బహిరంగంగానే అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇదే సమయంలో వర్మకు ఉన్న నియోజకవర్గ ఇంచార్జి బాధ్యతలు కూడా తొలగించడంతో ఆయన వర్గం మరింత నిరాశకు గురైంది. ఆ పరిణామాల తర్వాత వర్మ కాకినాడ కు వెళ్లి అక్కడే ఉంటున్నారు. అయితే రాజకీయాలకు పూర్తిగా దూరంగా ఉంటారని అనుకున్న సమయంలో కొత్త పరిణామాలు కనిపిస్తున్నాయి. పిఠాపురం ప్రాంతానికి చెందిన టీడీపీ నేతలు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో కాకినాడలోని వర్మ నివాసానికి వెళ్లడం ఇప్పుడు రాజకీయంగా చర్చనీయాంశమైంది. గ్రామ స్థాయి నాయకుల నుంచి కీలక నేతల వరకు చాలామంది ఆయనను కలిసి మద్దతు ప్రకటిస్తున్నారని సమాచారం. పిఠాపురం పరిధిలోని పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు వర్మకు ధైర్యం చెబుతూ ఆయన ఇంకా తమ నాయకుడేనని చెబుతున్నారని రాజకీయ వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. కొందరు నేతలు నియోజకవర్గంలో జరుగుతున్న పరిస్థితులను కూడా ఆయనకు వివరిస్తున్నారని అంటున్నారు. దీంతో వర్మ పరోక్షంగా అయినా పిఠాపురం రాజకీయాలపై దృష్టి కొనసాగిస్తున్నారనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇదే అంశం ఇప్పుడు జనసేన వర్గాల్లో అసహనానికి కారణమైందని సమాచారం. ఇంచార్జి బాధ్యతలు లేని పరిస్థితిలో కూడా వర్మ నియోజకవర్గ రాజకీయాల్లో చురుకుగా వ్యవహరించడం సరైన విధానం కాదని కొందరు జనసేన నాయకులు అభిప్రాయపడుతున్నట్లు తెలుస్తోంది. కూటమి ధర్మానికి ఇది విరుద్ధమని కూడా వారు వ్యాఖ్యానిస్తున్నారట. అయితే తనను కలవడానికి వచ్చే నాయకులను తాను ఆపలేనని వర్మ చెబుతున్నట్లు సమాచారం.

# రాజ్ కసిరెడ్డితో టీడీపీ ఎంపీ బిజినెస్

## - లింక్ లు లాగుతున్న అధికారులు

విజయవాడ : రాజ్ కసిరెడ్డి.. ఈ పేరు ఇటీవల కాలంలో ఏపీ రాజకీయాల్లో మార్మోగిన విషయం తెలిసిందే. వైసీపీ హ యాంలో లిక్కర్ కుంభకోణానికి పాల్పడిన తొలి నిందితుడిగా(ఏ1) రాజ్ కసిరెడ్డిని విచారణాధికారులు పేర్కొన్నారు. నిన్న మొన్నటి వరకు కూడా కసిరెడ్డి విజయవాడ జైల్లోనే ఉన్నారు. ఇటీవల షరతులతో కూడిన బెయిల్ రావడంతో బయటకు వచ్చారు. అయితే.. ఈయనతో టీడీపీ ఎంపీకి సంబంధాలతో పాటు.. వ్యాపార బంధాలుగా ఉ ఒడడం అందరినీ విస్మయానికి గురిచేస్తోంది. రాజ్ కసిరెడ్డితో కలిసి విజయవాడ ఎంపీ, టీడీపీ నాయకుడు కేశినేని శివనాథ్ వ్యాపారాలు చేసినట్టు స్వయంగా ఎంపీనే చెప్పారు. రాజ్‌కసిరెడ్డికి చెందిన ఇశ్వానీ కంపెనీతో కేశినేని డెవలపర్స్ కలిసి పని చేసినట్టు పేర్కొన్నారు. రియల్ ఎస్టేట్ సంస్థగా ఏర్పడి వ్యాపార భాగస్వామిగా ఉన్నట్టు వివరించారు. తాజాగా ఎంపీ కేశినేని సతీమణికి ఈడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. దీనిపై పెద్ద ఎత్తున మీడియాలో చర్చ రావడంతో ఎంపీ స్పందించారు. కసిరెడ్డితో కలిసి వ్యాపారాలు చేసిన మాట వాస్తవమేనన్నారు. అయితే.. 2022లో లిక్కర్ కుంభకోణం వెలుగు చూశాక.. ఆయనతో దూరం పాటిస్తున్నామన్నారు. ప్రస్తుతం .. తమకు, రాజ్ కసిరెడ్డికి మధ్య ఎలాంటి సంబంధం లేదని చెప్పారు. అయితే.. తాజాగా వచ్చిన నోటీసులు లిక్కర్‌కు సంబంధించినవిగా జరుగుతున్న ప్రచారాన్ని ఎంపీ తోసిపుచ్చారు. ఈ నోటీసులకు-వైసీపీ హయాంలో జరిగిన లిక్కర్ అక్రమాలకు సంబంధం లేదన్నారు. గతంలో తాము రాజ్ కసిరెడ్డితో కలిసి వ్యాపారాలు చేసినప్పుడు.. 35 లక్షల రూపాయలకు ఒక ఆర్కిటెక్ట్‌కు బదిలీ చేశామన్నారు. దానికి సంబంధించిన లావాదేవీలపైనే ఈడీ అధికారులు తాజాగా నోటీ సులు ఇచ్చి నట్టు పేర్కొన్నారు. తన భార్య సదరు కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నట్టు వివరించారు. తాము అక్రమాలు, అన్యాయాలకు దూరంగా ఉంటామని.. ప్రజల సొమ్ముతినే రకం కాదని ఆయన వైసీపీ నేతలు చేస్తున్న విమర్శలపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

చిన్నితో బంధమేనాపీలో ఇప్పుడు ఓ వార్త పెను సంచలనమే రేపుతోంది. వైసీపీ హయాంలో జరిగిందని భావిస్తున్న లిక్కర్ కుంభకోణంలో ఆ పార్టీ నేతలతో పాటుగా టీడీపీ నేతల హస్తమూ ఉందా? అన్న కోణంలో ఇప్పుడు ఆసక్తికర చర్చలు జరుగుతున్నాయి. విజయవాడ ఎంపీగా కొనసాగుతున్న టీడీపీ నేత కేశినేని శివనాథ్ (కేశినేని చిన్ని) సతీమణి కేశినేని జానకి లక్ష్మికి ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నుంచి నోటీసులు అందాయన్న వార్త ఈ వాదనలకు బలం చేకూరుస్తోంది. అయితే తన సతీమణికి ఈడీ నోటీసులు జారీ అయినట్టుగా వస్తున్న వార్తల్లో నిజం లేదని స్వయంగా టీడీపీ ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు. టీడీపీ ఎంపీ సతీమణికి ఈడీ నోటీసులు రాలేదని స్వయంగా ఆ ఎంపీనే చెబుతోంటే? ఈ వ్యవహారంలో అసలు ఏం జరిగిందన్న విషయం తేలాలి కదా. ఆ వివరాల్లోకి వెళితే? కేశినేని చిన్ని సతీమణి జానకి లక్ష్మికి ఈడీ నోటీసులు జారీ అయినట్లుగా పలు వార్తా సంస్థలు సోమవారం ఓ వార్తను ప్రసారం చేశాయి. ఈ నోటీసులు కూడా లిక్కర్ స్కాంకు సంబంధించిన విచారణలోనే భాగంగా వచ్చాయని కూడా సదరు కథనాలు తెలిపాయి. అంతేకాకాకుండా ఇప్పటికే ఓ దఫా జానకి లక్ష్మికి నోటీసులు వచ్చాయని, ఆమె విచారణకు రాకపోవడంతో మరోమారు ఈడీ నోటీసులు జారీ చేసిందని కూడా ఆ కథనాలు వెల్లడించాయి. ఈ నెల 27న తమ ముందుకు విచారణకు హాజరు కావాలని కూడా సదరు నోటీసుల్లో ఈడీ పేర్కొన్నట్లు సమాచారం. అయితే ఈ వార్తలు వెలువడ్డ వెంటనే కేశినేని చిన్న రంగంలోకి దిగిపోయారు. లిక్కర్ స్కాంలో తన సతీమణికి ఈడీ నోటీసులు అన్న మాట పూర్తిగా అవాస్తవమని ఆయన చెప్పారు. ఫైడ్ ఇన్ ఫ్రా కంపెనీకి ఈడీ నోటీసులు జారీ చేసిందని చెప్పిన చిన్ని? కొందరు ఆ నోటీసులు తన భార్యకు వచ్చినట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఓ గృహిణిని ఇలా పూర్తి వివరాలు తెలుసుకోకుండా బజారుకు లాగడం మంచి పద్ధతి కాదని కూడా ఆయన అన్నారు. ఏదేనీ విషయంలో పూర్తి వివరాలు తెలుసుకుని వార్తలు ప్రసారం చేయాలని, ఇక మహిళలకు సంబంధించిన విషయాల్లో ఈ తరహా జాగ్రత్తలు మరింతగా అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు. కేశినేని చిన్ని చెప్పిన వివరాల ప్రకారం అసలు విషయంలోకి వస్తే? లిక్కర్ స్కాంలో ప్రధాన నిందితుడు రాజ్ కసిరెడ్డి, ఆయన సంస్థలకు ఇతర సంస్థలతో ఉన్న సంబంధాలపై ఈడీ ఆరా తీసిందట. ఈ క్రమంలో రాజ్ కసిరెడ్డితో ఫైడ్ ఇన్ ఫ్రాకు సంబంధాలున్నట్లు తేలిందట. అంతేకాకుండా ఈ సంస్థకు రాజ్ కసిరెడ్డి నుంచి లావాదేవీలు కూడా జరిగాయట. ఈ లావాదేవీలు ఎలాంటివన్న అంశాన్ని తేల్చేందుకు రంగంలోకి దిగిన ఈడీ? ఫైడ్ ఇన్ ఫ్రాకు నోటీసులు జారీ చేసిందట, సదరు సంస్థ ప్రతినిధులు ఈడీ ముందుకు విచారణకు సిద్ధమవుతున్నట్లుగా సమాచారం. అయితే ఫైడ్ ఇన్ ఫ్రా, రాజ్ కసిరెడ్డి సంస్థలతో పాటు కేశినేని చిన్నికి సంబంధించిన ఓ సంస్థ ఒకే అడ్రెస్ పెట్టి కంపెనీలను రిజిస్టర్ చేసినట్టుగా గతంలో ఆరోపణలు వినిపించాయి. ఈ ఆరోపణలనూ చిన్ని ఖండించారు.

ఇక ఫైడ్ ఇన్ ఫ్రాకు అసలు డైరెక్టర్లే లేరని కూడా చిన్ని వివరణ ఇచ్చారు. కేశినేని రియల్ ఎస్టేట్ కంపెనీలో మాత్రమే తన సతీమణి డైరెక్టర్ గా ఉన్నారనిఎందు, ఆమెకు ఫైడ్ ఇన్ ఫ్రాతో ఎలాంటి సంబంధాలు లేవని కూడా ఆయన వివరణ ఇచ్చారు. మొత్తంగా కేశినేని సతీమణికి ఈడీ నోటీసులు వచ్చాయన్న వార్తలు కలకలమే రేపాయి.

# కడపలో నేతల సైలెంట్ ఎందుకో

కడప : కొద్ది రోజులుగా ఒక పరిణామం చోటు చేసుకుంది రాష్ట్రంలో. తన తాతను చంపిన వారిని విడిచిపెట్టిన ఘనత తనది అంటూ జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. అది మొదలు వైయస్ రాజారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి ల పై సోషల్ మీడియాలో విపరీతంగా ప్రచారం జరుగుతోంది. ఆ ముగ్గురు నరరూప రాక్షసులు అంటూ చాలామంది నేతలు ఆరోపణలు చేస్తున్నారు. ముఖ్యంగా పులివెందులకు చెందిన టిడిపి నాయకుడు పేర్ల పార్థసారధి రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. మరోవైపు మంత్రి పయ్యావుల కేశవ్ సైతం రాజారెడ్డి తో పాటు రాజశేఖర్ రెడ్డి, జగన్మోహన్ రెడ్డి లపై తీవ్ర ఆరోపణలు చేశారు. వారిది రక్త చరిత్ర అంటూ ఆరోపణలు గుప్పించారు. ఇంత జరుగుతున్నా కడప జిల్లా వైసీపీ నేతలు ఒక్కరంటే ఒక్కరు కూడా స్పందించకపోవడం విశేషం. ఇటీవల జగన్ మోహన్ రెడ్డి ప్రెస్ మీట్ లో తెలుగుదేశం ఆరోపణలను ఖండించారు. ఎవరిది గొడ్డలి పార్టీ అంటూ ప్రశ్నించారు. గొడ్డలితోపాటు గన్ కల్చర్ టిడిపి హయాంలోనేనని ఆరోపించారు. అయితే అప్పటి నుంచి వైయస్ కుటుంబం చుట్టూ సోషల్ మీడియాలో విస్తృత దాడి జరుగుతోంది. ఒక గ్రామస్థాయి నాయకుడిగా ఉన్న పేర్ల పార్థసారధి రెడ్డి చేసిన ఆరోపణలు సంచలనంగా మారాయి. ప్రధాన మీడియాతో పాటు సోషల్ మీడియాలో పార్థసారథి చేసిన కామెంట్స్ విస్తృతంగా వైరల్ అవుతున్నాయి. వైయస్ కుటుంబంలోని ముగ్గురు నేతలపై తీవ్ర ఆరోపణలు టిడిపి నుంచి వస్తున్నాయి. కానీ కడప జిల్లా వైసీపీ నేతలు మాత్రం దీనిపై నోరు మెదపడం లేదు . దీంతో ప్రజల్లోకి ఇది తప్పుడు సంకేతం గా వెళ్తోంది. తమ అధినేత కుటుంబం పై ఇంత పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంటే కనీసం స్పందించాలన్న రీతిలో కూడా వైసీపీ నేతలు ఇవ్వకపోవడం ఆశ్చర్యం వేస్తోంది. కడప ఎంపీగా అవినాష్ రెడ్డి ఉన్నారు. కడప జిల్లా అధ్యక్షుడిగా మేనమామ రవీంద్రనాథ్ రెడ్డి కొనసాగుతున్నారు. ఇప్పుడు ఇంతలా టిడిపి టార్గెట్ చేసుకుంటే అవినాష్ రెడ్డి కానీ.. రవీంద్రనాథ్ రెడ్డి కానీ స్పందించకపోవడం విమర్శలకు తావిస్తోంది. వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలోనే ఆయనకు ఎదురుగా నిలిచారు బీటెక్ రవి. టిడిపి శ్రేణులు కూడా ధైర్యంగా నిలబడ్డాయి. అటువంటి ధైర్యం ఇప్పుడు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో లేకపోవడం చూస్తుంటే ఆశ్చర్యం వేస్తోంది. ఇలాంటి సమయంలో కూడా వైసీపీ నేతలు, అందులో దగ్గరి బంధువులు, కుటుంబ సభ్యులు నోరు తెరవకపోవడం చూస్తుంటే.. ఇక రాజకీయం చేయడం ఎందుకని కడప జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెదవి విరుస్తున్నారు.

# టూరిజానికి కొత్త కళ..

నరసాపురం : జిల్లాలో టూరిజానికి కొత్త కళ సంతరించుకోనున్నది. గత ప్రభుత్వ హయాంలో జిల్లా టూరిజం పూర్తిగా నిర్వీర్యమైంది. పర్యాటకులను ఆకర్షించేందుకు ఒక్క అభివృద్ధి పని కూడా చేపట్టలేదు. కూటమి అధికారంలోకి రాగానే టూరిజానికి పెద్ద వేసింది. తీరప్రాంతంలోని బీచ్‌లు, గోదావరి పరివాహక ప్రాంతాలు, ప్రసిద్ధ ఆలయాలను అభివృద్ధి చేయడం ద్వారా పర్యాటకులను ఆకర్షించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టింది. మొగల్తూరు మండలం పేరు పాలెం బీచ్‌తో పాటు గోదావరి పరివాహక ప్రాంతాలపై పర్యాటక శాఖ దృష్టి సారించింది. ప్రైవేట్ భాగస్వామ్యంతో ఇప్పటికే మొగల్తూరులో ఒక రిసార్ట్స్ నిర్మాణం పూర్తి చేసుకుంది. మరో రెండు రిసార్ట్స్ పనులు చివరి దశలో ఉన్నాయి.

నరసాపురంలో బాపు ఘాట్ వద్ద మూత పడిన టూరిజం రెస్టారెంట్ తెరుచుకుంది. తాజాగా యలమంచిలి మండలం చించినాడ వద్ద గోదావరి అందాలను వీక్షించేందుకు వీలుగా బోట్స్ క్లబ్ నిర్మిస్తున్నారు. ఆచంట మండలంలో మాచేనమ్మ కట్ట రోడ్ అభివృద్ధికి ప్రతిపాదనలు పంపారు. ఉ ండి, తణుకు, తాడేపల్లి గూడెంలో ఖాళీగా ఉన్న ఆర్అండ్‌బీ స్థలాలను గుర్తించారు. వాటిలో టూరిజం భవనాలను నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపారు. ఇవి కాకుండా గోదావరి పుష్క రాలకు వచ్చే యాత్రీకుల్ని ఆకర్షించేందుకు వీలుగా టూరిజం శాఖ రూ.19 కోట్లతో పలు పనులకు ప్రతిపాదనలు పంపింది.

**టూరిజంపై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ...**టూరిజంపై కలెక్టర్ నాగరాణి ప్రత్యేక శ్రద్ధ చూపిస్తున్నారు. ప్రధానంగా పేరుపాలెం బీచ్‌ను అభివృద్ధి చేసేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో అనుమ తులకు నోచుకోకుండా పెండింగ్‌లో ఉన్న మూడు రిసార్ట్స్‌కు అనుమతి ఇచ్చారు. ఇప్పటికే సీబే రిసార్ట్స్ పనులు పూర్తయ్యాయి. మరో రెండు రిసార్ట్స్ పనులు చివరి దశలో ఉన్నాయి. వీటి వల్ల వచ్చే పర్యాటకులకు వసతి సౌకర్యం ఏర్పడింది. సీబే రిసార్ట్స్ కేపీ పాలెంకు కొత్త అందాలు తీసుకొచ్చింది. బీచ్ వాలీబాల్, బాక్స్ క్రికెట్, రోప్‌వే ఇసుకలో సముద్ర తీరం వెంబడి దూసుకెళ్లే కారు వంటివి ఏర్పాటు చేయడంతో పర్యాటకులు జోష్ అవుతున్నారు.

**116 ఎకరాల గుర్తింపు**

ఈ ప్రాంతానికి రానున్న రోజుల్లో పర్యాటకులు మరింత పెరిగే అవకాశం ఉందని గుర్తించిన కలెక్టర్ నాగరాణి రిసార్ట్స్ నిర్మాణం కోసం 116 ఎకరాలను గుర్తించారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో ఇక్కడ రిసార్ట్స్ నిర్మించాలని నిర్ణయించారు. వీటితో పాటు ఈ బీచ్‌కు దేశ వ్యాప్తంగా గుర్తింపు వచ్చేందుకు బ్లూఫ్లాగ్ కోసం దరఖాస్తు చేశారు. ఇప్పటికే చాలామంది ప్రైవేట్ ఆపరేటర్లు రిసార్ట్స్ నిర్మాణానికి ముందుకొస్తున్నారు.

**నరసాపురంలో తెరుచుకున్న రెస్టారెంట్**

రాష్ట్ర విభజన తరువాత ప్రభుత్వం గోదావరి ప్రాంతాల్లో పర్యాటకుల్ని ఆకర్షించేందుకు నరసాపురంలోని బాపు ఘాట్ వద్ద రెస్టారెంట్‌తో పాటు బోట్ క్లబ్ ఏర్పాటు చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఇది మూతపడింది. తాజాగా రెస్టారెంట్‌ను అందు బాటులోకి తీసుకొచ్చారు. త్వరలో గోదావరిలో విహరించేందుకు వీలుగా బోట్‌లను కూడా ఏర్పాటు చేయాలని టూరిజం నిర్ణయిం చింది.

# రూపాయి పతనంతో విదేశీ విద్యార్థుల బతుకు భారం

## రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి

మహేశ్వరం, మే 27,(ప్రజా కలం)

ఒక పూట భోజనం కిలోమీటర్ల నడక విదేశాలలో భారతీయ విద్యార్థుల దీనావస్థ పట్ల పాండురంగా రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.?డాలర్‌తో పోలిస్తే భారతీయ రూపాయి విలువ నానాటికీ క్షీణించడం కేవలం చమురు దిగుమతులు, స్టాక్ మార్కెట్లు, దేశ వాణిజ్య లోటుకు మాత్రమే పరిమితమైన అంశం కాదని, ఇదివిదేశాల్లో ఉన్నత చదువులు



చదువుతున్న లక్షలాది మంది భారతీయ విద్యార్థుల జీవితాలను చీకట్లోకి నెడుతోందని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ పూర్వ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. విదేశీ గడ్డపై చదువుకుని, కుటుంబాలకు అండగా నిలవాలని ఎన్నో ఆశలతో వెళ్లిన సామాన్య, మధ్యతరగతి విద్యార్థుల పరిస్థితి నేడు చదువు కంటే.. 'రోజు ఎలా గడవాలి? మనుగడ ఎలా సాగించాలి?' అనే దైన్య స్థితికి చేరుకోవడం అత్యంత విచారకరమని ఆయన పేర్కొన్నారు.

?ఈ సందర్భంగా కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ, రూపాయి బలహీనపడటంతో విదేశాల్లో జీవన వ్యయం భరించలేనంతగా పెరిగిపోయిందన్నారు. భారతదేశం నుండి తల్లిదండ్రులు పంపే డబ్బు అక్కడి కనీస అవసరాలకు కూడా ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అత్యంత సంపన్న కుటుంబాల పిల్లలు మినహా, మిగిలిన సాధారణ విద్యార్థులంతా రోజువారీ బడ్జెట్ కోసం తీవ్రంగా పోరాడాల్సి వస్తోందని ఆయన వివరించారు.

?విద్యార్థుల దీన స్థితిని వివరిస్తూ ఆయన కొన్ని కీలక అంశాలను ప్రస్తావించారు.

?ఒక పూట భోజనంతోనే సరి: ఖర్చులు తగ్గించుకోవడానికి విద్యార్థులు రోజుకు ఒక పూట మాత్రమే తింటూ, కొన్నిసార్లు అసలు భోజనాన్ని కూడా మానేస్తూ లంకణాలు ఉంటున్నారు. ?బస్సు, సబ్‌వే ఛార్జీలు కూడా భరించలేని స్థితిలో, నిత్యం కిలోమీటర్ల కొద్దీ కాలినడకన ప్రయాణిస్తూ విద్యార్థులు శారీరకంగా తీవ్ర అలసటకు గురవుతున్నారు. కేవలం మనుగడ కోసం అధికారిక పార్ట్-టైమ్ షిఫ్ట్‌లతో పాటు డిపార్ట్‌మెంటల్ స్టోర్‌లు, రైల్వే స్టేషన్లలో ఫ్లోర్‌లు తుడవడం వంటి ఎంతో కష్టతరమైన పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.?ఆకలితో అలమటిస్తూ, కేవలం బతుకుదెరువు కోసమే నిరంతరం పోరాడుతున్న విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టడం సాధ్యం కాదన్నారు. ఈ మానసిక, శారీరక ఒత్తిడి వారి ఆరోగ్యాన్ని క్షీణింపజేయడమే కాకుండా.. వారి విద్యా నైపుణ్యాలను, గ్రేడ్‌లను కూడా దారుణంగా దెబ్బతీస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దేశ గర్వకారణంగా ఎదగాల్సిన యువత, విదేశాల్లో కనీస అవసరాల కోసం అల్లాడిపోవడం దేశానికే నష్టమని హెచ్చరించారు.?డాలర్‌తో రూపాయి పతనాన్ని కేవలం ఆర్థిక గణాంకాల కోణంలోనే చూడకుండా, దీని వెనుక ఉన్న మానవీయ కోణాన్ని, విద్యార్థుల దీన పరిస్థితులను గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, విద్యా రంగ నిపుణులు తక్షణమే స్పందించి ఈ సంక్షోభంపై దృష్టి సారించాలని, విదేశాల్లోని భారతీయ విద్యార్థులకు అవసరమైన ఆర్థిక వెసులుబాటు లేదా ప్రత్యేక స్కాలర్‌షిప్ మార్గాలను పరిశీలించి ఆదుకోవాలని కప్పాటి పాండురంగా రెడ్డి ఈ ప్రకటన ద్వారా ప్రభుత్వాలను కోరారు.

# సర్పంచుల సంఘం అధ్యక్షునిగా మునగపాటి నవీన్ ఏకగ్రీవంగా ఎన్నిక

మహేశ్వరం, మే 27, (ప్రజా కలం)

మహేశ్వరం మండల సర్పంచ్ సభ్యుల ప్రత్యేక సమావేశం మండల పరిధిలోని అమీర్పేట గ్రామంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మండల పరిధిలోని 18 గ్రామాల సర్పంచులు హాజరు కావడం జరిగింది. ఈ సమావేశంలో మండల సర్పంచ్ల ఫోరం గురించి చర్చించడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సర్పంచులు మహేశ్వరం గ్రామ సర్పంచ్ మునగపాటి నవీన్ ని ఏకగ్రీవంగా సర్పంచుల సంఘం అధ్యక్షునిగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో హాజరైన సర్పంచులందరూ ముక్తకంఠంతో శ్రీ నవీన్ అభ్యర్థిత్వాన్ని ఆమోదించడం జరిగింది. ఉపాధ్యక్షుడిగా ఎండి తండా సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ గారిని ప్రధాన కార్యదర్శిగా నాగారం సర్పంచ్ శ్రీ బండారి లింగంముదిరాజ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ఆద్యాంతం ఉల్లాసపరితమైన వాతావరణంలో జరిగింది ఈ కార్యక్రమంలో మహేశ్వరం సర్పంచ్ మునగపాటి నవీన్ తో పాటు అమీర్పేట్ సర్పంచ్ పోతుల మల్లమ్మ,నాగారం సర్పంచ్, బండారి లింగం ముదిరాజ్,గట్టుపల్లి సర్పంచ్ ఎర్ర శంకరయ్య, ఆకన్పల్లి సర్పంచ్ కాట్రవ జ్యోతి కుమార్, దిలావర్ గూడా సర్పంచ్, సభావాత్ శత్రు నాయక్ మంజుల, అభిబుల్లా సర్పంచ్ జగదీష్ కుమార్, కల్వకోల్ సర్పంచ్ ఉండాలి లక్ష్మమ్మ, కేసి తండా సర్పంచ్ సుజాత మోతిలాల్ నాయక్, మాణిక్యమ్మ కూడా సర్పంచ్ జిన్నేపల్లి పద్మకృష్ణ, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ కాట్రావత్ భామిని దేవుల నాయక్, పోరండ్ల సర్పంచ్ జయమ్మ కృష్ణయ్య, సిరిగిరి పురం సర్పంచ్ శ్రీమతి కృష్ణవేణి శ్రీనివాస్, ఎండి తండా సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్, దుబ్బచెర్ల సర్పంచ్ ఏరువా లిల్లీ మేరీ సిల్వరెడ్డి, చైర్మన్ పాండు యాదవ్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రాజు నాయక్, సీనియర్ నాయకులు కర్రోల్ల చంద్రయ్య ముదిరాజ్, పోతర్ల అంబయ్య, యాదవ్ పి సుధాకర్ రెడ్డి, సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు థామస్ రెడ్డి,మహేశ్వరం ఉపసర్పంచ్ జోరల రమేష్,మహేశ్వరం గ్రామ శాఖ అధ్యక్షుడు కటికల మహేందర్, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా ఎన్నికైన మునగపాటి నవీన్ ని సన్మానించడం జరిగింది.



# సదాశివపేట లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి

**- రూ.93 లక్షల తో సదాశివపేట పట్టణం లో నూతనంగా ఏర్పాటు చేయబోయే విద్యుద్దీపాలకు శంకుస్థాపన**

**- మాలపాడు గ్రామం లో మహిళా శక్తి భవన పనుల ప్రారంభం**





సంగారెడ్డి ప్రతినిధి మే 27(ప్రజా కలం):

టీజిఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి బుధవారం సదాశివపేట లో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సదాశివ పేట పట్టణం లోని గాంధీ చౌక్ వద్ద టియుఎఫ్ఐడిసి నిధుల తో " కోహీర్ బేస్ నుండి దుర్గమ్మ దేవాలయం మరియు ఆత్మకూర్ గౌని నుండి సిద్దాపూర్ గౌని వరకు రూ. 93.00 లక్షల తో ఏర్పాటు చేయనున్న ఆధునిక విద్యుద్దీపాలకు టిజిఐఐసి చైర్ పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి శంకుస్థాపన చేశారు. అనంతరం సిద్దాపూర్ ఈద్గా వద్ద కాంపౌండ్ వాల్ పనులు మరియు బక్రీద్ పండుగకు సంబంధించిన ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఈ కార్యక్రమం లో చైర్ పర్సన్ అంజమ్మ సత్యనారాయణ ,వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవి, కౌన్సిల్ సభ్యులు, పట్టణ ముఖ్య నాయకులు, మున్సిపల్ కమిషనర్ మరియు పురపాలక సిబ్బంది పాల్గొన్నారు.

మాల పాడు గ్రామం లో సమైక్య భవనానికి శంకుస్థాన

సదాశివపేట మండలం లోని మాలపాడు గ్రామంలో ఇందిరా మహిళాశక్తి భవనం నిర్మాణ పనులను నిర్మల జగ్గారెడ్డి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు.

ఈ సందర్భంగా టీజీఐఐసీ చైర్‌పర్సన్ నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ, మహిళల ఆర్థికాభివృద్ధి మరియు స్వయం ఉపాధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు.

మహిళా సంఘాల బలోపేతం కోసం డ్వాక్రా రుణ పరిమితిని రూ. 5 లక్షల నుండి రూ. 10 లక్షల వరకు పెంచినట్లు తెలిపారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావడానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆమె పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ గడిల రామ్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్దన్న, మండల అధ్యక్షుడు ఒగ్గు శ్రీనివాస్, గ్రామ సర్పంచ్ సంతోష్ కుమార్ గౌడ్, వార్డు సభ్యులు యశ్వంతరావు, రవికుమార్, కాంగ్రెస్ నాయకులు మధు, చారి, గోపాల్ నర్సింలు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు నాగరాజు గౌడ్, గ్రామ సెక్రటరీ, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మండల సమాఖ్య సమావేశం లో పాల్గొన్న నిర్మలా జగ్గారెడ్డి

సదాశివపేట మండల సమైక్య కార్యాలయం నందు ప్రజా పాలనలో భాగంగా మండల సమైక్య ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నిర్మలా జగ్గారెడ్డి హాజరయ్యారు. ఈ సమావేశంలో గత సంవత్సరం నుండి ఈ సంవత్సరం వరకు చేపట్టిన కార్యక్రమాల పైన చర్చించారు. అలాగే మహిళా శక్తి క్రింద అమలవుతున్న కార్యక్రమాలు ఆర్టీసీ బస్సు మరియు జీవనోపాదులు ప్రణాళికలు పెట్రోల్ బంక్ జెండర్ కార్యక్రమాలు మొదలైన అంశాల గురించి చర్చించారు.

ఈ కార్యక్రమంలో రామ్ రెడ్డి జణజ చైర్మన్ గసిద్దన్న బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు , శ్రీనివాస్ మండల అధ్యక్షులు వివిధ వివిధ గ్రామాల సర్పంచులు హాజరయ్యారు.




# గజ్వేల్‌లో రైతు దీక్ష:

## "చివరి గింజ వరకు వడ్లు కొనాలి" - వంటేరు ప్రతాప్ రెడ్డి



గజ్వేల్:27 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

వడ్ల కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరికి నిరసనగా గజ్వేల్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ వద్ద బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు దీక్ష, వంటావార్పు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి రైతులు, పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వంటేరు ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమించి పండించిన ధాన్యాన్ని కొనుగోలు చేయమని వేడుకుంటున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. రైతులు కన్నీళ్లు పెడుతుంటే కాంగ్రెస్ మంత్రులు, ఎమ్మెల్యేలు అవినీతి,అక్రమాలు, పైరవీలతో పాలనను గాలికొదిలేశారని మండిపడ్డారు.గజ్వేల్ నియోజకవర్గంలో ఇప్పటివరకు 30 శాతం వడ్లు కూడా కొనుగోలు చేయలేదని,ఇంకా 70 శాతం ధాన్యం ఐకెపి కొనుగోలు కేంద్రాల్లోనే నిల్వ ఉందన్నారు.వెంటనే ధాన్యాన్ని కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.45 డిగ్రీల ఎండల్లో రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి పడేస్తుంటే,ఒక్కో కేంద్రంలో ఒకటి లేదా రెండు లారీలకే పరిమితంగా కొనుగోళ్లు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.గజ్వేల్ నియోజకవర్గంలోని 120కు పైగా కొనుగోలు కేంద్రాల్లో భారీగా ధాన్యం నిల్వ ఉందన్నారు.ఇటీవల కురిసిన వర్షాలకు తడిసిన ధాన్యాన్ని కూడా ఎలాంటి ఆంక్షలు లేకుండా, తరుగు తీయకుండా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.రైతులకు గన్ని బ్యాగులు,ట్రక్కులు అందుబాటులో ఉంచి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.లేదంటే వేలాది మంది రైతులతో కలిసి రాజీవ్ రహదారులను దిగ్బంధిస్తామని హెచ్చరించారు.

గతంలో కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచి, పంటలను సకాలంలో కొనుగోలు చేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుందని గుర్తుచేశారు.తెలంగాణను సస్యశ్యామలం చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదేనన్నారు.అనంతరం రైతుల సమస్యలపై గజ్వేల్ ఆర్డీవోకు వినతిపత్రం సమర్పించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, రైతులు,మహిళలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# తారా ప్రభుత్వ కళాశాలలో ఘనంగా వీర సావర్కర్ జయంతి ఉత్సవాలు.

## – కళాశాల వైస్ ప్రిన్సిపాల్ నిర్మల.

సంగారెడ్డి ప్రతినిధి మే 27( ప్రజా కలం):

తారా ప్రభుత్వ కళాశాల, సంగారెడ్డిలో మేరా యువభారత్, సిద్దిపేట్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో వీర సావర్కర్ జయంతి ఉత్సవాలను నిర్వహించడం జరిగిందని కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల తెలిపినారు. కేంద్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వాతంత్ర సమరయోధుల జయంతి ఉత్సవాలలో భాగంగా మొదటి స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి, అత్యంత కఠినమైన కారాగార శిక్షను అనుభవించిన వీర సావర్కర్ జన్మదినాన్ని మేరా యువభారత్, సిద్దిపేట్ కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపినారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ నిర్మల మాట్లాడుతూ వీర సావర్కర్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా అభినవ భారత్ అనే విప్లవ సంస్థను స్థాపించి, జాతీయ ఉద్యమంలో యువతను ముందు నడిపినారని, ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడినందుకు అండమాన్ సెల్యులార్ జైలులో కఠిన కారాగార శిక్షను 1911 నుండి 1921 వరకు అనుభవించినారు అని తెలిపినారు . జైలు జీవితము తర్వాత రత్నగిరిలో గృహనిర్బంధంలో ఉన్నప్పుడు అంటరాని తనానికి వ్యతిరేకంగా కృషి చేయడమే కాకుండా అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరము శ్రమించిన మహావీరుడని తెలిపినారు. భారతదేశంలో భగత్ సింగ్, రాజ్ గురు, సుక్కు దేవ్ వంటి విప్లవ వీరులకు వీర సావర్కర్ రచనలు మార్గదర్శకమని తెలిపినారు .బ్రిటిష్ అధికారిని చంపిన విప్లవ వీరుడు మదన్లాల్ దిగ్రాకు న్యాయ సహాయాన్ని అందించినాడు అని, నేటి యువతకు వీర సావర్కర్ ఆదర్శమని, వీర సావర్కర్ ఆశయాలను నేటి యువత ఆకలింపు చేసుకుని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని తెలిపినారు. మొదటి భారత స్వాతంత్ర సమరంలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడి ఆనాటి స్వాతంత్ర సమరవీరులకు ఆదర్శప్రాయంగా నిలిచి, వారిని స్వాతంత్ర సమరంలో వారు ముందుకు సాగేటట్లు వారియందు ఉత్సాహాన్ని నింపిన మహావీరులు వీర సావర్కర్ అని తెలిపినారు. ఈ కార్యక్రమములో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జగదీశ్వర్, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ అధికారి కామరాజ్ ,ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ లక్ష్మీ సౌభాగ్యం, డాక్టర్ జోష్ణ ,ఉమామహేశ్వరి, సీనియర్ అధ్యాపకులు డాక్టర్ విజయ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపక బృందము, అధ్యాపకేతర బృందము, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వీఓఏల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

## -కడ్తాల్ మండల కేంద్రంలో విఓఏల ధర్నాకు మద్దతు
## -సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి



రంగారెడ్డి జిల్లా, మే 26,(ప్రజా కలం)

తెలంగాణ రాష్ట్రంలో వీఓఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు లక్ష్మీనరసింహారెడ్డి డిమాండ్ చేశారు. కడ్తాల్ మండల కేంద్రంలో విలేజ్ ఆర్గనైజేషన్ అసిస్టెంట్లు (వీఓఏలు) చేపట్టిన ధర్నా కార్యక్రమానికి ఆయన బుధవారం హాజరై, వారికి పూర్తి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారెడ్డి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మహిళా సంఘాల బలోపేతానికి, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి వీఓఏలు ఎంతో శ్రమిస్తున్నారని కొనియాడారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించడంలో ప్రభుత్వం ఆలస్యం చేయడం సరికాదన్నారు. వీఓఏల వేతనాలు 20,000 వరకు పెంచాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, జిఓ నెం:58 కి సవరణలు చేయాలని మరియు గ్రేడింగ్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వివోఏలకు బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఆయన భరోసా ఇచ్చారు. వారి సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కారం చేయాలని, పరిష్కారమయ్యే వరకు పార్టీ తరపున మద్దతు కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వారి డిమాండ్లను నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు కవిత, మండల ప్రధాన కార్యదర్శి ప్రమీల,మండల జ్యోతి, వివోఏలు చంద్రశేఖర్,వినోద్,లావణ్య, వనిత, శైలజా, మండల పరిధిలోని వీఓఏలు, నాయకులు మాదారం గణేష్ గౌడ్ గుర్లకుంట రవి నాయక్, గురిగల్ల రామచంద్రయ్య,కోసిక యాదయ్య,ముస్లి మహేష్,సిద్దిగారి వెంకటేష్,మాధారం మహేష్ గౌడ్,గుడెపు మహేష్,జర్పుల పాండు నాయక్,రాజు పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు.

# అకాల వర్షాలతో తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తాం.

## జిల్లా కలెక్టర్ కే.హైమావతి.

సిద్దిపేట ప్రజాకలం మే 27.

మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి తడిసిన వరిధాన్యాన్ని కూడా కొనుగోలు చేస్తామని, రైతులు సంయమనం పాటిస్తూ అధికారులకు సహకరించాలని జిల్లా కలెక్టర్ కే. హైమావతి జిల్లా రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆధునిక వ్యవసాయ మార్కెట్ కమిటీలో ధాన్యం కొనుగోలు, దిగుమతి ప్రక్రియను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 2024–25 రబీ సీజన్‌లో 3 లక్షల 81 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని తెలిపారు. ఈ సీజన్‌లో కూడా అదే స్థాయిలో ధాన్యం కొనుగోలు అవుతుందని అంచనా వేసి జిల్లాలో 427 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించామని, అన్ని కేంద్రాల్లో కొనుగోళ్లు సజావుగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని, ఇంకా లక్ష మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందని తెలిపారు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షాల వల్ల కొంత ధాన్యం తడిసిందని, తడిసిన ధాన్యాన్ని కూడా కొనుగోలు చేసి బాయిల్డ్ రైస్ మిల్లులకు పంపించే ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం వివరాలను పూర్తిగా సేకరించి, ఆ ధాన్యాన్ని కొనుగోలు



చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. రైతులు ఆందోళన చెందకుండా ప్రభుత్వానికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డీఎం మార్కెటింగ్ నాగరాజు, తహసీల్దార్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వాన్ని చాటిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

మహేశ్వరం, మే 27, (ప్రజా కలం)

మహేశ్వరం నియోజకవర్గంలోని ప్రశాంతి హిల్స్ డివిజన్ పరిధిలోని నంది హిల్స్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసి తిరిగి వస్తుండగా, రెండు కాళ్లు లేని ఓ యువతి కుటుంబ సభ్యులు మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి గారిని కలిసి “అమ్మ మా పాపను ఒక్కసారి పలకరించండి, మీతో ఒక ఫోటో దిగాలని కోరుకుంటోంది అని వినతిచేశారు.వెంటనే స్పందించిన సబితా ఇంద్రారెడ్డి ఆ యువతి వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరించారు.

ఎమ్మెల్యే ఆత్మీయతతో ఆ అమ్మాయి కళ్లల్లో ఆనందం రెట్టింపైంది. ఈ సందర్భంగా ఆ యువతి “అమ్మా... నాకు ఒక ట్రై సైకిల్ ఇప్పించగలరా” అని అభ్యర్థించగా, వెంటనే స్పందించిన సబితా ఇంద్రారెడ్డి “ఈరోజే ఆ అమ్మాయికి ట్రై సైకిల్ అందించాలి” అని ఆదేశాలు జారీ చేశారు. అప్పటికప్పుడే ఆగమేఘాల మీద ట్రై సైకిల్‌ను ఆ యువతి ఇంటికి చేరవేయడంతో ఆమె ఆనందానికి అవధులు లేకుండా పోయాయి. ఆశ్చర్యంతో పాటు సంతోషంతో నిండిన ఆ యువతి ఎమ్మెల్యే



సబితా ఇంద్రారెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు సునీత బాలరాజ్ , ప్రవీణ్ రెడ్డి ఇతర నాయకులు పాల్గొన్నారు.

# రాంసాగర్‌లో యువకుడిపై దాడి

## - దాడిలో గాయపడి చికిత్స పొందుతూ మృతి.
## - 20 మందిపై కేసు నమోదు.

సిద్దిపేట ప్రజాకలం మే 27.

రాయపోల్ మండలం రాంసాగర్ గ్రామంలో యువకుడిపై జరిగిన దాడిలో తీవ్రంగా గాయపడిన వ్యక్తి చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన మంగళవారం సాయంత్రం చోటుచేసుకుంది.రాయపోల్ పోలీసుల వివరాల



ప్రకారం, రాంసాగర్ గ్రామానికి చెందిన పాలోజి శ్యామ్ చారి (31) అనే యువకుడు దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం చికిత్స పొందుతూ మృతి చెందడంతో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ సందర్భంగా రాయపోల్ ఎస్ఐ మానస మాట్లాడుతూ, కొన్ని రోజుల క్రితం మిరుదొడ్డి మండలానికి చెందిన ఓ వ్యక్తికి రాంసాగర్ గ్రామానికి చెందిన యువతితో వివాహం జరిగిందన్నారు. అయితే శ్యామ్ చారికి ఆ వివాహితతో గతంలో పరిచయం ఉండేదని తెలిపారు. ఈ క్రమంలో ఆమెను రెండు రోజుల పాటు ఇంటి నుంచి తీసుకెళ్లి, అనంతరం తిరిగి ఇంటికి పంపించినట్లు పేర్కొన్నారు. ఈ విషయమై ఇరు కుటుంబాల మధ్య వివాదం చోటుచేసుకోగా, ఆగ్రహానికి గురైన యువతి కుటుంబ సభ్యులు శ్యామ్ చారిపై దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. దాడిలో తీవ్రంగా గాయపడిన శ్యామ్ చారిని ముందుగా గజ్వేల్ ఏరియా ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా, అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు ఎస్సై వెల్లడించారు. మృతుడు శ్యామ్ చారికి భార్య జ్యోతి, ఒక కుమార్తె, ఒక కుమారుడు ఉన్నారు. ఈ ఘటనకు సంబంధించి 20 మంది నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ తెలిపారు. గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొనడంతో బుధవారం పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన అనితను పరామర్శించిన సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్

## - వారి కుటుంబానికి భరోసా కల్పించారు.

సంగారెడ్డి ప్రతినిధి మే 27(ప్రజా కలం):

సంగారెడ్డి జిల్లా అందోల్ నియోజకవర్గం పుల్కల్ మండలం ముద్దాయిపేట గ్రామానికి చెందిన అనిత సంగారెడ్డి మెడికల్ కాలేజీలో కాంట్రాక్టు పద్ధతిన శానిటేషన్ వర్కర్‌గా పనిచేస్తున్నారు. ఇటీవల ఆమె మూడు నెలలుగా జీతం రావడం లేదని ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు వచ్చిన వార్తల నేపథ్యంలో సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ స్పందించారు.

సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో అనితను ఎమ్మెల్యే పరామర్శించారు. చికిత్స



అనంతరం డిశ్చార్జ్ అయిన ఆమెతో మాట్లాడి ఆత్మహత్యాయత్నానికి దారితీసిన పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ తమ కుటుంబంలో కొనసాగుతున్న భూ వివాదాలు, తరచూ జరుగుతున్న గొడవల కారణంగా మానసిక ఒత్తిడికి గురై ఈ నిర్ణయం తీసుకున్నానని ఎమ్మెల్యేకు వివరించారు. అలాగే జీతం విషయంలో గత నెల జీతం ఇప్పటికే అందుకున్నానని తెలిపారు.

ఇదే సమయంలో పోలీస్ స్టేషన్‌కు రావాలని సమాచారం రావడంతో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ప్రత్యేకంగా వ్యక్తిని పంపించి ఆమెను పోలీస్ స్టేషన్‌కు తరలించే ఏర్పాట్లు చేశారు.

ఈ ఘటనపై పూర్తి వివరాలు తెలుసుకుని అవసరమైన సహాయం అందిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. వేతనాల సమస్యల వల్ల ఎవరూ ఆత్మహత్యాయత్నాలకు పాల్పడొద్దని సూచిస్తూ, ప్రతి కార్మికుడికి తాము అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నవీన్, శ్రవణ్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, మనీష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దళితుల భూమిని అన్యాక్రాంతం చేస్తున్న రెడ్డి పై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

సిద్దిపేట ప్రజాకలం మే 27:

జనగామ జిల్లా బచ్చన్నపేట మండలం పడమటి కేశవపూర్ గ్రామానికి చెందిన దళిత రైతు తాడేం నరేందర్‌కు చెందిన రెండు ఎకరాల భూమిని అన్యాక్రాంతం చేస్తున్న తాంద్ర అఖిలేశ్వర్ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి. శంకర్ డిమాండ్ చేశారు. బుధవారం బచ్చన్నపేటలో ఆయన మాట్లాడుతూ.. పడమటి కేశవపూర్ గ్రామంలోని సర్వే నంబర్ 584/



డి లో ఉన్న రెండు ఎకరాల భూమిని గ్రామానికి చెందిన గూడ రమాబాయి నుండి 2011లో దళితులు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని తెలిపారు. అనంతరం పట్టాదారు పాస్ పుస్తకాలు కూడా పొందారని, ప్రభుత్వం అందజేస్తున్న రైతు భరోసా పెట్టుబడి సాయం కూడా ఆ భూమికి వస్తోందని పేర్కొన్నారు. అయితే, ఈ భూమి తమదేనంటూ సాదా బాయినంపై కొనుగోలు చేశామని చెబుతూ ఫేక్ సర్టిఫికెట్లు సృష్టించి దళితులను వేధిస్తున్న తాంద్ర శ్రీనివాస్ రెడ్డి, ఆయన కుమారుడు అఖిలేశ్వర్ రెడ్డి పై ఎస్సీ, ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. దళితులు తమ భూమిని సాగు చేసుకునే ప్రతిసారి అడ్డుకోవడం, కడీలు విరగొట్టడం, వీడియోలు తీస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. భూమి అన్యాక్రాంతంపై ఈ ఏడాది జనవరిలోనే బచ్చన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ కేసు నమోదు చేయకుండా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. దళితుల భూములను అన్యాక్రాంతం చేస్తున్న తాంద్ర శ్రీనివాస్ రెడ్డి, అఖిలేశ్వర్ రెడ్డిలపై తక్షణ చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో డీబీఎఫ్ నాయకులు సతీష్, పడమటి కేశవపూర్ ఉపసర్పంచ్ తాడేం నరేందర్, మన్నె గణేష్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# బాల్య వివాహం జరిపిస్తే కఠిన చర్యలు.

## బాల్యవివాహాలను అరికట్టడం మనందరి బాధ్యత : అధికారులు.

సిద్దిపేట ప్రజాకలం మే 27.

ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈ నెల 25 నుంచి 31వ తేదీ వరకు మహిళా వారోత్సవాలను నిర్వహించాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో మంగళవారం రాయపోల్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం, ఎంపీడీవో కార్యాలయంలో బాల్యవివాహాల నివారణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఐసిడిఎస్ సూపర్వైజర్ షబానా అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తహసీల్దార్ కృష్ణమోహన్, ఎంపీడీవో శ్రీనివాస్, ఎస్ఐ కే. మానస, డిడబ్ల్యూఓ అధికారి నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ బాల్యం అనేది చదువుకోవడానికి, ఆడుకోవడానికి, మంచి భవిష్యత్తు నిర్మించుకోవడానికి అత్యంత ముఖ్యమైన దశ అని అన్నారు. ఇప్పటికీ గ్రామీణ ప్రాంతాల్లో బాల్యవివాహాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. బాల్యవివాహాలను అరికట్టేందుకు ప్రభుత్వం బాల్యవివాహాల నిషేధ చట్టం-2006ను అమలు చేస్తోందని తెలిపారు. ఈ చట్టం ప్రకారం అమ్మాయికి 18 సంవత్సరాలు, అబ్బాయికి 21 సంవత్సరాలు పూర్తయిన తర్వాతే వివాహం జరగాలని పేర్కొన్నారు. ఈ వయసుకు ముందే జరిగే వివాహాలు చట్టవిరుద్ధమని హెచ్చరించారు. బాల్యవివాహాల వల్ల పిల్లల చదువు మధ్యలోనే ఆగిపోతుందని, చిన్న వయసులో గర్భధారణ కారణంగా అమ్మాయిల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతుందని తెలిపారు. బాల్యవివాహాలు పిల్లల భవిష్యత్తును ప్రమాదంలోకి నెడతాయని పేర్కొన్నారు. బాల్యవివాహాలను అరికట్టడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ప్రతి పిల్లవాడికి విద్య, స్వేచ్ఛ, మంచి భవిష్యత్తు అందేలా చూడాలని సూచించారు. "చదువు ఉన్నచోటే వెలుగు ఉంటుంది. బాల్యవివాహాలు లేని సమాజమే అభివృద్ధి చెందిన సమాజం" అని అధికారులు పేర్కొన్నారు. గ్రామాల్లో సామాజిక చైతన్య కార్యక్రమాలు నిర్వహించి మహిళల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ రాజేశం, ఎంపీవో శివకుమార్, ఆర్ఐలు రాజమల్లు, శ్రీధర్, జీపీఓ నర్సింలు, పరశురాములు, పంచాయతీ కార్యదర్శులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ బహిరంగ సభను విజయవంతం చేయాలి.

## - జేఏసీ నాయకుడు గూని నందు.

సిద్దిపేట ప్రజాకలం మే 27

"ఎవరి కులం ఎంతో వారికంత వాటా" అనే నినాదంతో జూన్ 5న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జేఏసీ మండల నాయకుడు గూని నందు పిలుపునిచ్చారు. మంగళవారం రాయపోల్ మండలంలోని మంతూర్, అనాజీపూర్, ముంగిస్‌పల్లి గ్రామాల్లో "ఛలో సిద్దిపేట" కరపత్రాలను



జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గూని నందు మాట్లాడుతూ సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో కులాల జనాభా నిష్పత్తి ప్రకారం భూమి, సంపద, పరిశ్రమలు, రాజకీయాలు సహా అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. అట్టడుగు వర్గాల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఈ ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ్ హాజరవుతారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న బహిరంగ సభలు సామాజిక సమానత్వం కోసం జరుగుతున్న పోరాటానికి నిదర్శనమన్నారు. జూన్ 5న సాయంత్రం 4 గంటలకు సిద్దిపేట ప్రభుత్వ బాలుర హైస్కూల్ మైదానంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంగణంలో నిర్వహించే సభకు బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మల్లికార్జున్, రాజన్, భాస్కర్, నందు, నర్సింలు, నాగరాజు, నవీన్, యాదగిరి, మహేష్, నితిన్, శ్రీను, బాలకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం నుండి కవిత బహిష్కరించిన జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య

### కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (మార్క్సిస్ట్) రంగారెడ్డి జిల్లా కమిటీ

రంగారెడ్డి జిల్లా, మే 26,(ప్రజా కలం)

సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యురాలు గుగులోత్ కవితను పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కార్యవర్గం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఆమెపై ఉన్న ఆర్థిక అరాచకత్వం అనైతిక ప్రవర్తనపై పార్టీ విచారణ జరిపింది. తగిన ఆధారాలు ఉండటంతో పార్టీ చర్య తీసుకుంటుందని గ్రహించి ఆమె రాజీనామా సమర్పించారు. ఆమె రాజీనామాను పార్టీ కార్యవర్గం తిరస్కరించింది. దానికి బదులుగా, ఆమెను పార్టీ నుండి బహిష్కరిస్తున్నట్లు జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య అధికారికంగా ప్రకటించారు.



# గ్రామాల్లో సామాజిక మార్పే లక్ష్యం

### : 'మన పోలీస్ -- మన ఊరు' కార్యక్రమం

### అహ్మదీపూర్‌లో 25 సీసీటీవీలు, ఆడియో మైక్ సిస్టమ్ ప్రారంభించిన సీపీ రష్మి పెరుమాల్, ఐపీఎస్



గజ్వేల్:27 మే 2026 ( ప్రజా కలం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లాలో గ్రామాలను మరింత సురక్షితంగా తీర్చిదిద్దేందుకు పోలీస్ కమిషనర్ రష్మి పెరుమాల్, ఐపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'మన పోలీస్ -- మన ఊరు' కార్యక్రమంలో భాగంగా గజ్వేల్ మండలంలోని అహ్మదీపూర్ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సీపీకి ఘన స్వాగతం పలికారు. 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని ప్రధాన కూడళ్లు, ప్రవేశ--నిష్క్రమణ మార్గాలను కవర్ చేస్తూ ఏర్పాటు చేసిన 25 సీసీటీవీ కెమెరాలు, 14 ఆడియో మైక్‌ల కనెక్టివిటీ సిస్టమ్‌ను సీపీ రష్మి పెరుమాల్ ప్రారంభించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి, వృద్ధులకు చేతికర్రలను పంపిణీ చేశారు. యువతను చెడు వ్యసనాల నుంచి దూరంగా ఉంచేందుకు గ్రామ యువత, పోలీసుల మధ్య ఏర్పాటు చేసిన వాలీబాల్ మ్యాచ్‌కు టాస్ వేసి క్రీడలను ప్రారంభించారు.

కార్యక్రమంలో యాంటీ డ్రగ్స్, రోడ్డు భద్రతపై ప్రత్యేక వీడియోలను ప్రదర్శించగా, ఒగ్గు కళాకారులు జానపద కళారూపాల ద్వారా మత్తు పదార్థాల దుష్ప్రభావాలు, హెల్మెట్ ప్రాముఖ్యత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీ రష్మి పెరుమాల్ మాట్లాడుతూ ప్రజలకు, పోలీసులకు మధ్య సాన్నిహిత్యం పెంచేందుకే 'మన పోలీస్--మన ఊరు' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామాల్లో ఏర్పాటు చేసిన సీసీటీవీలు రక్షణ కవచాలుగా పనిచేస్తాయని, ప్రజలు కూడా తమ ఇళ్లు, దుకాణాల వద్ద సీసీటీవీలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా వాడాలని, డ్రంక్ అండ్ డ్రైవ్, రాంగ్ రూట్, అతివేగం ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే వెంటనే డయల్ 100కు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏసీపీ నర్సింలు, ఇన్‌స్పెక్టర్ రవికుమార్, పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాల్య వివాహం -- బతుకు అగం.

## జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు.

సిద్దిపేట ప్రజాకలం మే 27

99 ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా 26 మండలాల్లో తహసీల్దార్ల అధ్యక్షతన బాల్య వివాహాల నిరోధక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దిపేట రూరల్ మండలంలో జరిగిన కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి శ్రీమతి శారద మాట్లాడుతూ "బాల్య వివాహాలను నిర్మూలిద్దాం -- బాలల బంగారు భవిష్యత్తును కాపాడుదాం" అని పిలుపునిచ్చారు. బాల్య వివాహాల వల్ల బాలబాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు తీవ్రంగా దెబ్బతింటాయని తెలిపారు. సమావేశంలో కమిటీ సభ్యులు మాట్లాడుతూ బాల్య వివాహాల వల్ల కలిగే అనర్థాలపై గ్రామస్థులు, తల్లిదండ్రులు, విద్యార్థుల్లో విస్తృత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. బాల్య వివాహాలను అడ్డుకోవడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు అబ్బాయిలకు వివాహం జరిపించడం చట్ట విరుద్ధమని అధికారులు స్పష్టం చేశారు. బాల్య వివాహం నిర్వహించిన వారు, ప్రోత్సహించిన వారు, వివాహంలో పాల్గొన్న వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్ బాలికను వివాహం చేసుకుంటే జైలు శిక్ష విధించే అవకాశం ఉందన్నారు. పిల్లలు చదువుకునే వయసులోనే వివాహాలు జరిపించడం ద్వారా వారి భవిష్యత్తును నాశనం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం బాల్య వివాహాల నిర్మూలన కోసం పలు కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ హెల్ప్‌లైన్ నెంబర్



1098కు సమాచారం అందించాలని కోరారు. "బాల్య వివాహం నేరం -- చట్ట ప్రకారం శిక్షార్హం"

"బాల్య వివాహం చేసినా, చేసుకున్నా, ప్రోత్సహించినా రెండేళ్ల జైలు శిక్ష, లక్ష రూపాయల జరిమానా" అనే నినాదాలతో ప్రజల్లో అవగాహన కల్పించాలని అధికారులను కోరారు.

# పేదల పొట్టకొట్టి భూ సేకరణ చేస్తున్న ప్రభుత్వం, కేంద్రం జోక్యం చేసుకోవాలని గవర్నర్ కు వినతి



**హైదరాబాద్:మే 27:ప్రజా కలం ప్రతినిధి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల అత్యంత కర్కోటకంగా, దుర్మార్గంగా వ్యవహరిస్తోందని తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్, వెలుగుమట్ల ఇండ్ల కూల్చివేత బాధితులు, ట్రిపుల్ ఆర్ నిర్వాసితులు, పరిగి మండలం కడ్లాపూర్ ఇండస్ట్రియల్ పార్క్ బాధితులతో కలిసి లోక్ భవన్‌లో గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిశారు. ప్రభుత్వ బాధితులకు న్యాయం చేయాలని కోరుతూ గవర్నర్‌కు వినతిపత్రం సమర్పించారు. కేవలం వంద రూపాయల చీర ఇచ్చి ఆడబిడ్డలను కోటీశ్వరులను చేశామంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. ఖమ్మం పరిధిలోని వెలుగుమట్లలో ఇండ్లను కూల్చివేసి ఆడబిడ్డలకు మనశ్శాంతి లేకుండా చేశారని, ఈ కూల్చివేతల వల్ల ఓ మహిళకు గర్భస్రావం కూడా జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఏ రైతు కూడా సంతోషంగా లేడని, కల్లాల్లో ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేయడం కూడా ఈ ప్రభుత్వానికి చేతకావడం లేదని దుయ్యబట్టారు.

**పోరాటంతో వెనక్కి తగ్గిన ప్రభుత్వం :** వెలుగుమట్ల, పరిగి, ట్రిపుల్ ఆర్ భూసేకరణ అంశాలపై తాము చేసిన పోరాటాల వల్ల ప్రభుత్వం తాత్కాలికంగా వెనక్కి తగ్గినప్పటికీ, బాధితులకు పూర్తిస్థాయిలో న్యాయం జరగాలంటే కేంద్రం జోక్యం చేసుకోవాలని కవిత కోరారు. ట్రిపుల్ ఆర్ అలైన్‌మెంట్‌ను నాలుగు సార్లు మార్చిన విషయాన్ని, దీనిపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి రాసిన లేఖను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామన్నారు. తమ విజ్ఞప్తిపై స్పందించిన గవర్నర్, పూర్తి నివేదిక తెప్పించుకుని బాధితులకు కచ్చితంగా న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించక పోతే రాబోయే రోజుల్లో మళ్లీ పోర బాట పడతామని కవిత హెచ్చరించారు.

లక్ష ఎకరాల భూదోపిడీకి కుట్ర- విశారదన్ మహారాజ్

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీ, ట్రిపుల్ ఆర్, పరిగి ఇండస్ట్రియల్ కారిడార్, వెలుగుమట్ల పేరుతో రాష్ట్రంలో లక్ష ఎకరాల పేదల భూములను కొల్లగొట్టేందుకు కుట్ర పన్నారని ధర్మసమాజ్ పార్టీ అధ్యక్షుడు విశారదన్ మహారాజ్ ఆరోపించారు. బాధితులకు న్యాయం జరిగే వరకు తాము విశ్రమించబోమని, అవసరమైతే పెద్ద ఎత్తున ఆందోళనలు, మహాసభలు నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

### బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ బహిరంగ సభను

# విజయవంతం చేయాలి.

## జేఏసీ నాయకుడు గూని నందు.

సిద్దిపేట ప్రజాకలం మే 27:"ఎవరి కులం ఎంతో వారికంత వాటా" అనే నినాదంతో జూన్ 5న సిద్దిపేట జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ బహిరంగ సభను విజయవంతం చేయాలని జేఏసీ మండల నాయకుడు గూని నందు పిలుపునిచ్చారు. మంగళవారం రాయపోల్ మండలంలోని మంతూర్, అనాజీపూర్, ముంగిస్‌పల్లి గ్రామాల్లో "ఛలో సిద్దిపేట" కరపత్రాలను జేఏసీ నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గూని నందు మాట్లాడుతూ సామాజిక న్యాయం, రాజ్యాధికార సాధనే లక్ష్యంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణలో కులాల జనాభా నిష్పత్తి ప్రకారం భూమి, సంపద, పరిశ్రమలు, రాజకీయాలు సహా అన్ని రంగాల్లో సమాన వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. అట్టడుగు వర్గాల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం ఈ ఉద్యమం కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సభకు ముఖ్య అతిథిగా బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ రాష్ట్ర చైర్మన్ విశారదన్ మహారాజ్ హాజరవుతారని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా జిల్లా కేంద్రాల్లో నిర్వహిస్తున్న బహిరంగ



సభలు సామాజిక సమానత్వం కోసం జరుగుతున్న పోరాటానికి నిదర్శనమన్నారు. జూన్ 5న సాయంత్రం 4 గంటలకు సిద్దిపేట ప్రభుత్వ బాలుర హైస్కూల్ మైదానంలోని సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రాంగణంలో నిర్వహించే సభకు బహుజనులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు మల్లికార్జున్, రాజన్, భాస్కర్, నందు, నర్సింలు, నాగరాజు, నవీన్, యాదగిరి, మహేష్, నితిన్, శ్రీను, బాలకృష్ణ, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నీ విజేత వెల్లుట్లపేట జట్టు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 27 ప్రజా కలం : ఎల్లారెడ్డి మండలంలోని వెల్లుట్లపేట గ్రామంలో స్థానిక సర్పంచ్ కొయ్యల వినోద రాజా గౌడ్,



ఉప సర్పంచ్ కరిచేవుల రాజు యాదవ్ ల ఆధ్వర్యంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు అందజేశారు. బుధవారం సాయంత్రం జరిగిన ఈ కార్యక్రమంలో వెల్లుట్లపేట జట్టు మొదటి స్థానంలో నిలువగా, వెంకటాపూర్ జట్టు రెండవ స్థానంలో నిలిచింది. విజేతలకు ట్రోఫీలతో పాటు నగదు బహుమతులను అందజేశారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల గ్రామీణ యువతను క్రీడల పరంగా ప్రోత్సహించడంతో పాటు వారిలో దాగి ఉన్న సత్తా బయటకు వస్తుందని ప్రజాప్రతినిధులు తెలిపారు.

## 'మాంసం విక్రయదారులకు ప్రత్యేక బ్యాగులు' పంపిణీ చేసిన మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 27 ప్రజా కలం : ఎల్లారెడ్డి మున్సిపల్ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని




మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్ అన్నారు. బుధవారం పట్టణానికి చెందిన మాంసం వ్యాపారులకు ఆయన ప్రత్యేక బ్యాగులు అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ జగ్జీవన్ మాట్లాడుతూ... బక్రీద్ పండుగ నేపథ్యంలో మాంసం విక్రయదారులు మాంసం వ్యర్థాలను ఇష్టా రాజ్యంగా పారవేయకుండా ప్రత్యేక బ్యాగులను అందజేయడం జరుగుతుందన్నారు. పండుగల సమయంలో పట్టణ పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన కోరారు. మాంసం వ్యర్థాలను రోడ్లపై లేదా బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా మున్సిపల్ చెత్త వాహనాలకు అందజేసి, పట్టణ పరిశుభ్రతకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.

## పోటా పోటీగా హెచ్‌సీఏ టీ20 మ్యాచ్,కంబైన్డ్ డిస్ట్రిక్ట్-2 జట్టు పై సౌత్ సెంట్రల్ రైల్వేస్ ఘన విజయం

సికింద్రాబాద్, మే 27:ప్రజా కలం ప్రతినిధి

హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ) టీ20 లీగ్‌లో సౌత్ సెంట్రల్ రైల్వేస్ జట్టు ఘన విజయం సాధించింది. నెక్స్‌జెన్ క్రికెట్ అరేనా వేదికగా కంబైన్డ్ డిస్ట్రిక్ట్-2 జట్టుతో జరిగిన మ్యాచ్‌లో రైల్వేస్ జట్టు దూకుడుగా స్కోర్ చేసి విజయాన్ని తమ ఖాతా లో వేసుకున్నారు.టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన కంబైన్డ్ డిస్ట్రిక్ట్-2 జట్టు నిర్ణీత ఓవర్లలో 172 పరుగులు చేయగా..రైల్వేస్ జట్టు ముందు భారీ స్కోర్ లక్ష్యాన్ని నిర్దేశించింది. అనంతరం భారీ లక్ష్య చేధనతో బరిలోకి దిగిన సౌత్ సెంట్రల్ రైల్వేస్ జట్టు ఆరంభం నుంచే దూకుడుగా పరుగులు రాబట్టింది. జట్టు కెప్టెన్ సిగినేని ధృవ కుమార్ రెడ్డి వేగంగా 20 పరుగులు చేసి జట్టుకు మంచి శుభారంభాన్ని ఇచ్చాడు. తర్వాత రైల్వేస్ బ్యాటర్ నిహాల్ రెడ్డి క్రీజులో పరుగుల వరద పారించాడు.కంబైన్డ్ డిస్ట్రిక్ట్ బౌలర్లను దీటుగా ఎదుర్కొని కేవలం 42 బంతుల్లోనే 6 ఫోర్లు, 5 భారీ సిక్సర్ల సాయంతో 74 పరుగులు చేసి మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. నిహాల్ రెడ్డి అద్భుత ఇన్నింగ్స్‌కు తోడు, మిగిలిన బ్యాటర్లు కూడా కీలక సమయంలో సమిష్టిగా రాణించడంతో సౌత్ సెంట్రల్ రైల్వేస్ జట్టు 19 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 172 పరుగుల లక్ష్యాన్ని విజయవంతంగా చేధించింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో సమతూక ప్రదర్శనతో ఆకట్టుకున్న రైల్వేస్ జట్టు ఈ విజయంతో టోర్నీలో తమ సత్తాను చాటుకుంది.



# 'పేదింటి యువతి రేపని జ్యోతిశ్రీ కి ఓయూ డాక్టరేట్'

కామారెడ్డి జిల్లా ప్రతినిధి మే 27 ప్రజా కలం : మారుమూల గ్రామానికి చెందిన ఓ నిరుపేద యువతి సాధించిన డాక్టరేట్ పరిసర గ్రామాల ఆడపిల్లలకు ఆదర్శంగా నిలిచింది. చుట్టుపక్క గ్రామాల ఆడపిల్లల చదువుల పట్ల ఆత్మవిశ్వాసం నింపింది. ఇక వివరాల్లోకి వెళితే.... కామారెడ్డి జిల్లా గాంధారి మండలం సీతాయిపల్లి గ్రామానికి చెందిన నరసమ్మ, తిమ్మయ్య దంపతుల మూడవ కుమార్తె జ్యోతిశ్రీ ప్రముఖ ఉస్మానియా యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగం నుండి సీనియర్ ప్రొఫెసర్ డా. విష్ణు దేవ్, ప్రొఫెసర్ గణేష్ పర్యవేక్షణలో "ది ఫంక్షనింగ్ ఆఫ్ అంగన్వాడి వర్కర్స్ ఇన్ ఐసిడిఎస్"అనే అంశంపై పరిశోధన పూర్తి చేసినందుకు గాను ఉస్మానియా యూనివర్సిటీ పరీక్షల విభాగం డాక్టరేట్ ను ప్రకటించింది. తెలంగాణలో సమీకృత శిశు అభివృద్ధి సేవలు ఐసిడిఎస్ కు అంగన్వాడీ కార్యకర్తల యొక్క రోజువారి కార్యక్రమాలు -బాధ్యతలు అనే అంశంపై లోతైన పరిశోధన నిర్వహించి రేపని జ్యోతిశ్రీ డాక్టరేట్ పొందడం పట్ల పలువురు ఆమెను అభినందించారు.

అనంతరం ఆమె తన పరిశోధనలకు సహకరించిన ఓయూ సోషలాజి హెచ్ ఓ డి ప్రొఫెసర్ డా.విష్ణుదేవ్, చైర్మన్ డా. రామ్ షెఫర్డ్ భీనా వేణి, డా. సిహెచ్ పరంధాములు కు కృతజ్ఞతలు తెలిపారు. అయితే ఆమె తల్లిదండ్రులు నిరుపేదలైన నిరక్షరాస్యులు అయిన ప్పటికీ రోజువారి కూలి పని చేస్తూ తమ ముగ్గురు పిల్లలను ఉన్నత చదువులు చదివించడం ఎంతో అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఆ తల్లిదండ్రుల కష్టాన్ని వృధా కాకుండా వారి ముగ్గురు పిల్లలు ఓయూ



నుండి పోస్ట్ గ్రాడ్యుయేషన్, ఎల్.ఎల్.బి, పి.హెచ్.డి చేసి తల్లిదండ్రుల పడ్డ కష్టం వృధా కాకుండా ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి ఉన్నత స్థాయిలో స్థిరపడడంతో చుట్టుపక్కల గ్రామాల్లో చాలామంది వారి కుటుంబాన్ని చూసి ఆడపిల్లలను చదివించడానికి ఆసక్తి చూపే విధంగా ఆదర్శంగా నిలవడం ఎంతో అభినందనీయం.



## నెంబర్ వన్ మోడల్ కాలనీగా మారేడ్‌పల్లి డబుల్ బెడ్‌రూం ప్రాంగణం- దృష్టి పెట్టిన ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్: మే 27: ప్రజా కలం ప్రతినిధి

మారేడ్‌పల్లి డబుల్ బెడ్‌రూం ప్రాంగణాన్ని రాష్ట్రంలోనే నెంబర్ వన్ మోడల్ కాలనీగా తీర్చిదిద్దుతామని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ స్పష్టం చేశారు. మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి ఈ ప్రాంగణంలో క్షేత్రస్థాయిలో పర్యటించారు. స్వయంగా ఇళ్లకు వెళ్లి బస్తీ వాసులతో నేరుగా మాట్లాడి ఎమ్మెల్యే, వారి సమస్యలను, అవసరాలను అడిగి తెలుసుకున్నారు.స్థానిక ప్రజల కోరిక మేరకు ప్రాంగణంలోని ఖాళీ స్థలాలలో బస్తీ దవాఖానా, కమ్యూనిటీ హాల్, మహిళా భవన్, ఓపెన్ జిమ్‌లను ఏర్పాటు చేస్తామని వివరించారు. వీటి నిర్మాణానికి నిధుల కొరత ఏమాత్రం లేదని, నిధులు తీసుకువచ్చే పూర్తి బాధ్యత తనదేనని ఆయన భరోసా ఇచ్చారు. ఇందుకోసం పక్కా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు కాలనీలో తాగునీటి సరఫరా, బోర్లు, డ్రైనేజీ వ్యవస్థను పూర్తి స్థాయిలో మెరుగుపరిచి ఆదర్శవంతమైన కాలనీగా మారుస్తామని హామీ ఇచ్చారు.ఈ పర్యటనలో మల్కాజ్‌గిరి మున్సిపల్ కార్పొరేషన్ డీసీ డాకూ నాయక్, ఏఈ వరుణ్ దేవ్, పీవో సుధాకర్, ఎమ్మార్వో అసదుల్లా ఖాన్, ఇతర అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు నాగేష్ యాదవ్,



వైష్ణవి యాదవ్, సంతోష్ యాదవ్, బద్రీనాథ్ యాదవ్, గణేష్ టెంపుల్ చైర్మన్ ప్రభాకర్ యాదవ్, సదానంద్, శ్యాం సుందర్ రెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ ఆన్‌లైన్ షాపింగ్ ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలి.

### జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ .



సంగారెడ్డి ప్రతినిధి మే 27 (ప్రజా కలం ): ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్, వాట్స్ ఆప్, టెలిగ్రాం వంటి సోషల్ మీడియా వేదికగా నకిలీ ఆన్‌లైన్ షాపింగ్ ప్రకటనల ద్వారా సైబర్ మోసాలు పెరుగుతున్నాయని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. సైబర్ నేరగాళ్లు బ్రాండెడ్ షూస్, ఎలక్ట్రానిక్స్, దుస్తులు, గ్యాడ్జెట్లు, లగ్జరీ వస్తువులను భారీ డిస్కౌంట్లతో అందిస్తున్నట్లు నకిలీ స్పాన్సర్ యాడ్స్ రూపొందించి ప్రజలను మోసం చేస్తున్నారని అన్నారు. బాధితులు ఆన్లైన్ చెల్లింపులు చేసిన తర్వాత వస్తువులు అందకపోవడం మాత్రమే కాకుండా, బాధితుల బ్యాంకింగ్, వ్యక్తిగత వివరాలు దుర్వినియోగానికి గురయ్యే ప్రమాదం కూడా ఉ ందన్నారు.

ప్రజలు గుర్తుంచుకోవలసిన విషయాలు అసాధారణ డిస్కౌంట్లు మరియు ఫ్లాష్ సేల్, కాష్ ఆన్ డెలివరీ సౌకర్యం లేకపోవడం, కొత్తగా సృష్టించిన సోషల్ మీడియా పేజీలు, అనుమానాస్పద యు.ఆర్.ఎల్, నకిలీ వెబ్‌సైట్లు, తప్పుడు రివ్యూలు, ముందస్తుగా డబ్బు చెల్లించమని ఒత్తిడి చేయడం వంటివి సైబర్ నేరగాళ్ల పన్నిన మోసపూరిత కుట్ర అని గుర్తించాలన్నారు.

సైబర్ మోసాల బారిన పడకుండా పాటించవలసిన సూచనలు:

-ఆన్లైన్ పేమెంట్ చేసే ముందు వెబ్‌సైట్, యు.ఆర్.ఎల్, లను జాగ్రత్తగా పరిశీలించాలి.

-పేజీ హిస్టరీ, ఫాలోవర్స్ మరియు రివ్యూ లను పరిశీలించాలి.

- తెలియని స్పాన్సర్ యాడ్స్ పై క్లిక్ చేయకూడదు.

-సురక్షిత పేమెంట్ పద్ధతిని మాత్రమే ఉపయోగించాలి

-ఓ.టి.పి లు, బ్యాంకింగ్ వివరాలు ఎవరికీ పంచుకోకూడదు.

ఆన్‌లైన్ షాపింగ్ సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండి, నకిలీ ప్రకటనలు మరియు మోసపూరిత వెబ్‌సైట్ల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఎస్పీ సూచించారు. సైబర్ మోసాలకు గురైన వారు వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు కాల్ చేసిగాని, నేషనల్ సైబర్ క్రైమ్ పోర్టల్ ఏఎవతీఏతీఅఎవ.న్రశీజ.ఱఅ లో గాని ఫిర్యాదు నమోదు చేయాలి.

## ఎంఐ ట్యాంక్ పనులను పరిశీలించిన ఎంపీడీవో లక్ష్మణ్

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 27:

మెండోరా మండల కేంద్రంలోని కోడిచెర్ల గ్రామంలో బుధవారం నిర్వహిస్తున్న ఈజీఎస్ (ఉపాధి హామీ) పనులను ఎంపీడీవో లక్ష్మణ్ పరిశీలించారు. ఇటీవల విధుల్లో చేరిన ఏపీఓ ఓంకార్‌తో




కలిసి ఆయన ఈ తనిఖీ చేపట్టారు. గ్రామంలోని ఎంఐ ట్యాంకుల వద్ద జరుగుతున్న పనుల పురోగతి, కార్మికుల హాజరు, పనుల నాణ్యత తదితర అంశాలను అధికారులు కూలంకషంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎంపీడీవో లక్ష్మణ్ మాట్లాడుతూ.. ఉపాధి హామీ పనులను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి నాణ్యతతో చేపట్టాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. పని ప్రదేశాల్లో కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన కనీస సౌకర్యాలు కల్పించాలన్నారు. గ్రామాభివృద్ధికి ఈజీఎస్ పనులు ఉ పయోగపడేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.బుధవారం రోజున మండలంలోని అన్ని గ్రామాల్లో కలిపి మొత్తం 1,524 మంది కూలీలతో పనులు చేపట్టినట్లు ఎంపీడీవో తెలిపారు. ప్రతి గ్రామంలో సగటున 135 మంది ఉపాధి హామీ కూలీలు పనుల్లో పాల్గొన్నారని ఆయన పేర్కొన్నారు.

## అకాల వర్షాలతో రైతులకు నష్టం కలగకుండా వేగంగా ధాన్యం మిల్లులకు తరలించాలి

### - రెండు రోజుల్లోగా ధాన్యం కొనుగోళ్లు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్.

సంగారెడ్డి, ప్రతినిధి మే 27( ప్రజా కలం):

జిల్లాలో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి, అకాల వర్షాలతో రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా తడిచిన ధాన్యాన్ని ప్రాధాన్యతగా మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్



ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ నుండి సంబంధిత శాఖల అధికారులు, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, పోలీస్ శాఖ అధికారులు, కొనుగోలు కేంద్రాల ఇన్‌చార్జీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి మండలాల వారీగా ధాన్యం కొనుగోళ్ల పురోగతిని సమీక్షించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం వర్షంతో నానిందా అన్న అంశంపై ఆరా తీశారు. తూకం పూర్తయిన వెంటనే ధాన్యాన్ని ఆలస్యం లేకుండా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. లారీలు సరిపడా లేనిచో ట్రాక్టర్ల ద్వారా వెంట వెంటనే మిల్లులకు తరలించాలని తెలిపారు. అందుబాటులో ఉన్న అన్ని వనరులను సమర్థవంతంగా వినియోగించుకొని కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేయాలన్నారు. అన్ని మిల్లుల వద్ద తడిచిన ధాన్యాన్ని అన్‌లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ముందుగా వచ్చిన వాహనాలను ముందుగా అన్‌లోడ్ చేయాలని సూచించారు. రైతులకు ధైర్యం, భరోసా కల్పిస్తూ అందరూ సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియను ప్రణాళికాబద్ధంగా రెండు రోజులలోగా పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.

అడిషనల్ కలెక్టర్ సంగీత మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల వద్ద తగిన స్థాయిలో టార్పాలిన్‌లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అకాల వర్షాలతో ధాన్యం తడవకుండా వెంటనే మిల్లులకు తరలించాలని, లారీలు, ట్రాక్టర్లలో ధాన్యం బస్తాల పైభాగం, కింద భాగం టార్పాలిన్ కవర్లతో కప్పి తరలించాలని అధికారులకు సూచించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ ఉ మా హారతి, రెవిన్యూ డివిజనల్ అధికారులు, తహసిల్దార్లు, సివిల్ సప్లై డీఎం, డీసీఎస్ఓ తదితరులు పాల్గొన్నారు.



# మెడ్ ప్లస్ మెడికల్ హాల్ ప్రారంభోత్సవం

వలిగొండ మే 27 ప్రజాకలం:వలిగొండ మండల కేంద్రంలో పబ్బు సత్యనారాయణ గౌడ్ ఏర్పాటు చేసిన మెడ్ ప్లస్ ఫార్మసీ మెడికల్ హాల్ ను భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఈ




సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో అతిపెద్ద రిటైల్ ఫార్మసీ, డయాగ్నోస్టిక్స్ సేవల సంస్థల్లో ఒకటైన మెడ్‌ప్లస్ వలిగొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేయడం గొప్ప విషయ మన్నారు.మెడ్ ప్లస్ ఫార్మసీ లో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంటాయని దీనిని మండల ప్రజలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు.అధిక నాణ్యత కలిగిన ఔషధాలను ఉత్పత్తి చేసేందుకుగాను సంస్థ పలు ఔషధ తయారీ సంస్థలతో కలిసి పనిచేస్తున్నట్టు,తద్వారా కలిగే ఆర్థిక ప్రయోజనాలను నేరుగా వినియోగదారులకు అందించడంలో భాగంగా ఈ ఔషధాలను అత్యంత సరసమైన ధరల్లో అందిస్తున్నట్టు చెప్పారు. అనంతరం మెడ్ ప్లస్ బ్రాంచ్ ప్రొప్రైటర్ పబ్బు సత్యనారాయణ గౌడ్ ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డిని శాలువాతో సత్కరించారు.ఎమ్మెల్యే వెంట ఆర్డీవో శేఖర్ రెడ్డి, తహశీల్దార్ దశరథ,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రమాయి నివసించిన చోటే మాతకు నివాళి

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 27:

మాత రమాయి వివాహ అనంతరం ముంబైలో జీవించడం, బహుజన విముక్తి ఉద్యమాల నిర్మాణానికి బాబాసాహెబ్ కు



సహకరించడం మాలాంటి ముంబైవాసులకు గర్వకారణ విషయం. మహానగరంలో భీంరావు -రమాయి దంపతుల తొలి నివాసమైన డబక్ చాల్ (ఎల్ఫిన్స్టన్), తదుపరి బిఐటి చాల్ (పరేల్), చివర్లో రాజగృహ (దాదర్) లకు తాము ఆమడ దూరంలో ఉండడం తమ అదృష్టంగా భావిస్తున్నమని సామాజిక కార్యకర్త మమత మాలజీ పేర్కొన్నారు. ముంబై ఎల్ఫిన్స్టన్ స్టేషన్ ప్రక్కన గల డాక్టర్ అంబేద్కర్ నగర్ లో మాత రమాయి 91వ వర్ధంతికి మాలజీ ఫ్యామిలీ నివాళి అర్పించారు. ఇదే అంబేద్కర్ నగర్ గుడిసెల్లో ఒకప్పుడు బాబాసాహెబ్ గారు అనేక నెలల పాటు నివసించినట్లు చరిత్ర చెబుతుంది. దీనిని "డబక్ చాల్" అనే వారు. అనాడు బాబాసాహెబ్ నడయాడిన డబక్ చాల్ కావున ఇక్కడి రహివాసులు "డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నగర్" గా నామకరణ చేశారు. ఇదే పవిత్ర స్థలంలో తాము నివసించడం స్ఫూర్తిదాయకమని మమత అన్నారు.

# మెండోరాలో 340 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

**: ఎంపీడీవో లక్ష్మణ్**

**జూన్ 2న 50 ఇండ్లకు సామూహిక గృహప్రవేశాలు**

**రెండవ దశ కింద 117 దరఖాస్తుల ప్రతిపాదనలు కలెక్టర్‌కు వినతి**



నిజామాబాద్,,(ప్రజా కలం ప్రతినిధి)మే 27:

మెండోరా మండలంలోని అన్ని గ్రామాలను కలుపుకొని మొదటి దశలో మొత్తం 340 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కే. లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. మంజూరైన ఇండ్లలో ఇప్పటికే 293 ఇండ్ల నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమయ్యాయని ఆయన వెల్లడించారు.వివిధ దశల్లో నిర్మాణ పురోగతి ఇండ్ల నిర్మాణ ప్రగతిని వివరిస్తూ.. ప్రస్తుతం 224 ఇండ్లు బేస్‌మెంట్ స్థాయికి, 173 ఇండ్లు రూఫ్ లెవెల్ వరకు, 138 ఇండ్లు స్లాబ్ స్థాయి వరకు చేరుకున్నాయని ఎంపీడీవో తెలిపారు. వీటిలో అన్ని పనులు పూర్తి చేసుకొని మొత్తం 50 ఇండ్లు గృహప్రవేశానికి సిద్ధంగా ఉన్నాయని పేర్కొన్నారు. కాగా, మరో 47 ఇండ్ల పనులు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయని చెప్పారు.జూన్ 02న సామూహిక గృహప్రవేశాలు నిర్మాణం పూర్తయిన 50 ఇందిరమ్మ ఇండ్లకు రాబోయే జూన్ 02వ తేదీన సామూహిక గృహప్రవేశ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు లక్ష్మణ్ వెల్లడించారు. లబ్ధిదారులు ఈ లోపు మిగిలిన చిన్నపాటి పనులను పూర్తి చేసుకోవాలని సూచించారు.రెండవ దశకు ప్రతిపాదనలు మండలంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం రెండవ దశ కోసం అందిన దరఖాస్తులను పరిశీలించినట్లు ఎంపీడీవో తెలిపారు. అర్హులైన 117 మంది దరఖాస్తుదారుల జాబితాను మరియు వారి ప్రతిపాదనలను తదుపరి అనుమతుల కోసం జిల్లా కలెక్టర్‌కు పంపించినట్లు ఆయన ఈ సందర్భంగా వివరించారు.



# బిఆర్ఎస్ సభ్యత్వ నమోదు సన్నాహక కార్యక్రమానికి బ్రహ్మాండమైన స్పందన

## - మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుంది.

-"మళ్లీ కారే కావాలి.. కేసీఆరే కావాలి" అనే నినాదం గల్లీ గల్లీలో వినిపిస్తోంది.

-సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ సిద్ధాంతాలు, ప్రజా సమస్యలు ప్రజల్లోకి తీసుకెళ్లే విధానంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం.

-గ్రామ స్థాయి నుండి సోషల్ మీడియాను బలోపేతం చేసి ప్రతి కార్యకర్త చురుకుగా పనిచేయాలి.

-ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి









**నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 27:**

నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గంలోని బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకుల సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం ఆర్మూర్‌లోని ఎస్ఎస్‌కే ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్మూర్ మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు ఆశన్నగారి జీవన్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆశన్నగారి జీవన్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. గల్లీ గల్లీలో "మళ్లీ కారే కావాలి.. కేసీఆర్‌నే కావాలి" అనే నినాదం వినిపిస్తోందన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ఆర్మూర్ నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీలను అమలు చేయకుండా రైతన్నలను తీవ్ర ఇబ్బందులకు గురి చేసిందని విమర్శించారు. రైతులు పండించిన వడ్లు, మక్కలను వెంటనే కొనుగోలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికీ ధాన్యం కొనుగోలు జరగక రైతులు బోరున విలపిస్తున్నారని అన్నారు. జిల్లావ్యాప్తంగా వెంటనే ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ప్రతి గింజను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్మూర్‌లో రాక్షస పాలన కొనసాగుతోందని, మైనర్ బాలికపై దారుణ ఘటన జరిగినా పట్టించుకునే పరిస్థితి లేదన్నారు. ఒక ఆర్టీసీ డ్రైవర్ రైతుల మక్కలు, వడ్లు కొనాలని చెప్పినందుకు అతనిని సస్పెండ్ చేయడం కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశ ధోరణికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్రంలో బీజేపీకి ఎంపీలు, ఎమ్మెల్యేలు ఉన్నప్పటికీ ప్రజా సమస్యలపై స్పందించడం లేదన్నారు. మాట్లాడితే కేసులు, ధర్నాలు చేస్తే కేసులు పెడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో మాట్లాడినా కేసులు నమోదు చేస్తూ ప్రజలను భయాందోళనలకు గురి చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ప్రతి హామీని అమలు చేసి రైతన్న గుండెల్లో నిలిచిపోయిందని పేర్కొన్నారు. రైతాంగాన్ని ఆదుకోవడమే లక్ష్యంగా కేసీఆర్ ప్రభుత్వం నిరంతరం కృషి చేసిందన్నారు. ఆర్మూర్ నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వి.జి. గౌడ్,వేముల ప్రశాంత్ రెడ్డి,బాజిరెడ్డి గోవర్ధన్, బిగాల గణేష్ గుప్తా, హన్మంత్ షిండే, విఠల్ రావు, సోషల్ మీడియా ఇంచార్జ్ క్రిశాంక్ ,విజయ భారతి, రాజారాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ నేపథ్యంలో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

**- ఆర్మూర్ డివిజన్ పోలీస్ అధికారులతో నేరాల నియంత్రణ కోసం సమీక్ష సమావేశం నిర్వహించిన పోలీస్ కమిషనర్**

**- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి ప్రజలలో రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలి**

**- పాత నేరస్థులపై నిఘా పటిష్టము చేయాలి**

**- చట్ట వ్యతిరేక కార్యకలాపాల పై నిర్విరామముగా దాడులు నిర్వహణ , అవసరం అయితే పి.డి యాక్ట్ నమోదు**

నిజామాబాద్,(ప్రజా కలం ప్రతినిధి) మే 27:

బుధవారం నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఆర్మూర్ డివిజన్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతి పై ఆర్మూర్ రూరల్ సర్కిల్ కార్యాలయంలో నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య, ఐ.పి.ఎస్. సమగ్ర సమీక్ష సమావేశం చేపట్టారు. ఈ సమావేశంలో ఆర్మూర్ డివిజన్ ఏ.సీ.పీ,సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు ,ఎస్ హెచ్ ఓ లు , ఎస్సైలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ సమావేశం ప్రారంభంలో రాష్ట్ర డిజిపి సార్ ఆదేశాల మేరకు బక్రీద్ పండుగ నేపథ్యంలో బందోబస్తు ఏర్పాట్లను పటిష్టంగా నిర్వహించాలని , చెక్ పోస్ట్ ల తనిఖీలు 24/7 తనిఖీలు చేయాలని , వాహనాల తనిఖీలు మరియు చెక్ పోస్ట్ ల వద్ద సిబ్బంది అలసత్వం పనికిరాదని తెలిపారు. ఆర్మూర్ డివిజన్ పరిధిలో నమోదైన వివిధ రకాల కేసులపై సమగ్ర సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా హత్య , హత్యాయత్నం , చోరీలు , మహిళలపై నేరాలు , సైబర్ మోసాలు , డ్రగ్స్ మరియు గంజాయి అక్రమ రవాణా , పేకాట , గుట్కా అక్రమ వ్యాపారం వంటి కేసులపై ప్రత్యేకంగా చర్చించారు.పెండింగ్‌లో ఉన్న కేసులను వేగవంతంగా పూర్తి చేసి బాధితులకు త్వరిత న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అలాగే నేరస్తుల కదలికలపై నిరంతర నిఘా ఉంచాలని , రౌడీషీటర్లు ,పాత నేరస్తులు , బెయిల్‌పై విడుదలైన వారిపై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రి పహారా వ్యవస్థను మరింత బలోపేతం చేసి , అనుమానాస్పద వ్యక్తులు మరియు వాహనాల తనిఖీలను కట్టుదిట్టంగా నిర్వహించాలని తెలిపారు. మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని , షీ టీమ్స్ ,ఈగల్ టీమ్స్ ,చీతా ఫోర్స్ వంటి ప్రత్యేక బృందాలు మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆదేశించారు. విద్యాసంస్థలు , బస్టాండ్లు , రైల్వే స్టేషన్లు మరియు జనసంచారం ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో పర్యవేక్షణ పెంచాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని,ఆన్‌లైన్ మోసాలకు గురైన బాధితులకు వెంటనే స్పందించి సహాయం అందించాలని



తెలిపారు. సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు,రెచ్చగొట్టే పోస్టులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రగ్స్ మరియు గంజాయి నిర్మూలన కోసం ప్రత్యేక దాడులు కొనసాగించాలని , అక్రమ రవాణాలో పాల్గొనే వారిపై పీడీ యాక్ట్ వంటి కఠిన చట్టాల కింద చర్యలు తీసుకోవాలని కమిషనర్ పేర్కొన్నారు.అలాగే పేకాట , గుట్కా ,ఇసుక మరియు ఇతర అక్రమ వ్యాపారాలపై నిరంతర దాడులు నిర్వహించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్లలో ప్రజలకు స్నేహపూర్వక వాతావరణం కల్పించాలని , ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. రిసెప్షన్ నిర్వహణ , రికార్డుల నిర్వహణ , స్టేషన్ పరిశుభ్రత మరియు సిబ్బంది క్రమశిక్షణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. సీసీ కెమెరాల వినియోగాన్ని మరింత విస్తరించి , నేరాల నియంత్రణలో సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా ఉపయోగించాలని అధికారులకు సూచించారు. చివరిగా శాంతిభద్రతల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా పనిచేయాలని పోలీస్ కమిషనర్ సూచించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకొని ,రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో బ్లాక్ స్పాట్లను గుర్తించి , సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. హైవే రోడ్డులను కలుపుతూ ఉండేటటువంటి లింకు రోడ్లకు స్పీడ్ బ్రేకర్లు వేయించడం , రోడ్డుకు అడ్డుగా ఉన్న పొదలను తొలగించే విధముగా చూడాలని అన్నారు. రోడ్డు ఇంజనీరింగ్ లోపాలు ఉన్నట్లయితే నేషనల్ హైవే మరియు స్టేట్ హైవే అథారిటీ ఇతర సంబంధిత అధికారులతో సమన్వయంతో ప్రమాదాల నివారణకు కృషి చేయాలని సూచించారు. అలాగే రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రతి రోజు మీ పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్లు నిర్వహించాలని , ఓవర్ స్పీడ్ , త్రిబుల్ డ్రైవింగ్ , మైనర్లు వాహనాలు నడుపుట లాంటి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టి స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజలలో రోడ్డు భద్రత నిబంధనల గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలియజేశారు. ఈ111 సమావేశంలో ఆర్మూర్ ఏ.సి.పి జె. వెంకటేశ్వర్ రెడ్డి, సి.సి.ఆర్బి ఇన్స్పెక్టర్ అంజయ్య , ఆర్మూర్ ఎస్.హెచ్.ఓ పి. సత్యనారాయణ , భీంగల్ సి.ఐ పొన్నం సత్యనారాయణ , ఆర్మూర్ రూరల్ సీ.ఐ జాన్ రెడ్డి , భీంగల్ ఎస్.ఐ సి.హెచ్ తిరుపతి, ముప్కాల్ ఎస్సై కిరణ్ పాల్, మెండోరా ఎస్సై జె.సుహాసిని, ఏర్గట్ల ఎస్సై పి.రాజేశ్వర్,బాల్కొండ ఎస్సై కే. శైలేందర్,కమ్మర్ పల్లి ఎస్సై జి.అనిల్ రెడ్డి , మోర్తాడ్ ఎస్సై బి.రాము , వేల్పూర్ ఎస్సై బి. సంజీవ్ , నందిపేట్ ఎస్సై శ్యామ్ రాజ్ ,ఆర్మూర్ ఎస్సై-1రజనీకాంత్ , ఆర్మూర్ ఎస్సై -2 కే. వినయ్ కుమార్ మరియు ఐటి కోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొనడం జరిగింది.



# దాహార్తిని తీర్చిన బోనాల మహేష్ లడ్డా

## - గచ్చిబౌలి, అంజయ్య నగర్ బస్తీల్లో ఉచిత మంచినీటి పంపిణీ




హైదరాబాద్, మే 27 (ప్రజా కలం ప్రతినిధి)

వేసవి ఎండలు మండిపోతుండటంతో నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చుతోంది. ముఖ్యంగా గచ్చిబౌలి, అంజయ్య నగర్ బస్తీల్లోని పేద, మధ్యతరగతి కుటుంబాలు మంచినీటి కోసం ఇబ్బందులు పడుతున్నాయి. ఈ విషయం స్థానిక కాలనీ వాసుల ద్వారా తెలుసుకున్న ప్రముఖ సామాజిక వేత్త బోనాల మహేష్ లడ్డా వెంటనే స్పందించి బస్తీ ప్రజలకు అండగా నిలిచారు. తన ఆధ్వర్యంలో వాటర్ ట్యాంకర్ ఏర్పాటు చేసి ఉచితంగా మంచినీటిని సరఫరా చేయించారు. ఎండ తీవ్రతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు తాగునీరు అందడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు బోనాల మహేష్ లడ్డాకు హర్షధ్వానాలతో కృతజ్ఞతలు తెలిపారు.

**సేవాభావంతో ముందుకు**

సమాజంలో అవసరమైన సమయంలో స్పందించి ప్రజలకు సేవ చేయడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత మందికి ఆదర్శంగా నిలుస్తాయని అన్నారు.




# సర్వేలతో సర్కార్ కాలయాపన

## తెలంగాణ రక్షణ సేన ఆగ్రహం

### అమలుకు నోచుకోని ఎన్నికల హామీలు




హైదరాబాద్:మే 27: ప్రజాకలం ప్రతినిధి

రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం సర్వేల పేరుతో కాలయాపన చేస్తూ అన్ని రంగాల్లో పూర్తిగా విఫలమైందని తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్) రాష్ట్ర నాయకులు సయ్యద్ ఇస్మాయిల్, ఆర్వీఆర్ ప్రసాద్, లోక రవిచంద్ర ధ్వజమెత్తారు. బంజారాహిల్స్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేక రుల సమావేశంలో పలు అంశాలను లేవనేత్తారు.

**ఆరు గ్యారంటీలను గాలికొదిలేశారు: సయ్యద్ ఇస్మాయిల్**

ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాల ను విస్మరించి, ఆరు గ్యారంటీలను ప్రభుత్వం గాలికొదిలేసిందని సయ్యద్ ఇస్మాయిల్ విమర్శించారు. ఇది సర్వేల ప్రభుత్వమా.. సంక్షేమం పట్టని ప్రభుత్వమా అని ప్రజలు సందేహిస్తు న్నారని తెలిపారు. వృద్ధులు, వితంతువుల వివరాల సేకరణ పేరుతో లబ్ధిదా రులను భయభ్రాంతులకు గురిచేయడం తగద న్నారు. వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరెడ్డి తన బాధ్యతలను మరచి, కోతుల బెడద తీవ్రంగా ఉందంటూ బాధ్యతారాహిత్యంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. పెన్షనర్లకు సకాలంలో నగదు అందించకపోతే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

**రైతులను దగా చేసిన ప్రభుత్వం గద్దె దిగాలి : ఆర్వీఆర్ ప్రసాద్**

సీనియర్ సిటిజన్లను ఓట్ల కోసం వాడుకుని వృద్ధులను గాలికొదిలేశారని ఆర్వీఆర్ ప్రసాద్ విమర్శించారు. రూ. 4 వేల పెన్షన్ ఇస్తామని చెప్పి మోసం చేశారన్నా రు.ధాన్యం కొనుగోళ్లు లేక రైతులు తీవ్ర ఇబ్బం దులు పడుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, వెంటనే రేవంత్ సర్కార్ గద్దె దిగాలని డిమాండ్ చేశారు. ఎన్టీఆర్ శిష్యుడినని చెప్పుకునే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతుల మరణాలపై స్పందించక పోవడం దారుణమన్నారు. ప్రభుత్వం పట్టించుకోకపోవడం వల్లే రైతులు దళారులకు ధాన్యం అమ్ముకోవాల్సి వస్తోందని, మంత్రిగా కొనసాగే నైతిక అర్హత తుమ్మలకు లేదని స్పష్టం చేశారు.

**విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేశారు : లోక రవిచంద్ర**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనాలోచిత నిర్ణయాల వల్ల విద్యార్థి లోకం గందరగోళంలో పడిందని లోక రవిచంద్ర ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం తెచ్చిన నూతన విద్యా విధా నంలో 3 భాషల పద్ధతిని 6వ తరగతితో పాటు అకస్మాత్తుగా 9వ తరగతికి కూడా వర్తింపజేయడం బోర్డు పరీక్షల ముందు విద్యార్థులపై అదనపు భారంగా మారింద న్నారు.మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి ఇంటర్ బోర్డును రద్దు చేస్తామని ప్రకటించి,ఆతర్వాత ఉపసంహరించుకోవడం విద్యా వ్యవస్థపై ఉ న్న అనాలోచిత వైఖరికి నిదర్శనమ న్నారు. రాష్ట్రంలో 13 లక్షల మంది విద్యార్థులకు సంబంధించి సుమారు రూ. 9 వేల కోట్ల ఫీజు రీయంబర్స్ మెంటు బకాయిలను ప్రభు త్వం పెండింగులో పెట్టిందని మండిపడ్డారు. హైకోర్టు ఆదేశాల ప్రకారం కాలేజీ యాజమా న్యాలు విద్యార్థుల నుంచే ఫీజులు వసూలు చేస్తున్నాయని, దీనివల్ల పేద, మధ్యతరగతి విద్యార్థులు, ముఖ్యంగా అమ్మాయిలు చదువుకు దూరమయ్యే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం వెంటనే బకాయిలు విడుదల చేయాలని, లేనిపక్షంలో తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.



# అకాల వర్షానికి తడిసిన ధాన్యం

## – ఆందోళనలో రైతులు

సిద్దిపేట ప్రజాకలం మే 27.

అకాల వర్షం కురవడంతో కొనుగోలు కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం తడిసి అన్నదాతలు ఆగమాగం అవుతున్నారు. ఆరు కాలం కష్టపడి పండించిన పంటను విక్రయించే సమయంలో వర్షానికి తడిసిపోవడంతో రైతులు కన్నీరు మున్నీరవుతున్నారు. మంగళవారం రాత్రి రాయపోల్ మండలంలో కురిసిన భారీ గాలివాన కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తడిపేసి రైతులను తీవ్ర ఆవేదనకు గురిచేసింది. ఇప్పటికే ధాన్యం కొనుగోళ్లలో జాప్యం, మిల్లులు, లారీల కొరతతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు అకాల వర్షం మరింత నష్టాన్ని మిగిల్చింది. కొనుగోలు కేంద్రాల వద్ద ఆరబోసిన వడ్లు వర్షానికి తడిసి ముద్దవ్వడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజులు గడుస్తున్నా ధాన్యం కొనుగోలు ప్రక్రియ వేగవంతం కాకపోవడంతో కేంద్రాల వద్దే ధాన్యం పేరుకుపోయిందని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తూకం వేసిన బస్తాలు సైతం వర్షపు నీటిలో తడవడంతో నాణ్యత దెబ్బతింటుందని రైతులు ఆవేదన చెందుతున్నారు. మిల్లులను అధికంగా కేటాయించకపోవడం, లారీలు సకాలంలో అందుబాటులో లేకపోవడం, గోనె సంచుల కొరత వంటి కారణాలతో ధాన్యం తరలింపులో తీవ్ర జాప్యం జరుగుతోందని వారు వాపోతున్నారు. అకాల వర్షాల కారణంగా కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసిన ఘటనలు చోటుచేసుకోవడంతో రైతులు తమ కష్టార్జిత పంటను కాపాడుకునేందుకు రాత్రంతా కేంద్రాల వద్దే కాపలా కాస్తూ ఇబ్బందులు పడుతున్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని, వెంటనే ధాన్యం తరలింపును వేగవంతం చేసి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# ప్రభుత్వ సలహాదారు హనుమంతరావు ని మర్యాదపూర్వకంగా కలిసిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్, మే 27, (ప్రజా కలం)

తెలంగాణ ప్రభుత్వ వెనుకబడిన తరగతుల సంక్షేమం మరియు అభివృద్ధి సలహాదారుగా నియమితులైన సీనియర్ నాయకులు హనుమంతరావు ని రాజేంద్రనగర్ శాసనసభ్యులు ప్రకాష్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలుసు కున్నారు. ఈ సందర్భంగా హనుమంతరావు కి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించి తన హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం, వీరిద్దరూ రాష్ట్రంలోని బీసీ సంక్షేమ కార్యక్రమాలు రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని పలు అభివృద్ధి అంశాలపై కొద్దిసేపు ప్రత్యేకంగా చర్చించుకున్నారు. బీసీల అభ్యున్నతికి హనుమంతరావు అనుభవం ఎంతో దోహదపడుతుందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆశాభావం వ్యక్తం చేశారు.



# ప్రాణాలు తీస్తున్న రోడ్డు ఆక్రమణ

## ,ట్రాఫిక్ సమస్య, పోలీస్ అధికారులు, ఎమ్మెల్యే చొరవతో పరిష్కారం

కంటోన్మెంట్: మే 27: ప్రజా కలంప్రతినిధి

బోయిన్‌పల్లి మార్కెట్ నుండి అంబేద్కర్ నగర్ వెళ్లే ప్రధాన దారిపై నిత్యం ఎదురవుతున్న ట్రాఫిక్ నరకానికి ట్రాఫిక్ అధికారులు, కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ చెక్ పెట్టారు. మార్కెట్ పరిసరాల్లోని కూరగాయల దుకాణాల కారణంగా రోడ్డు ఆక్రమణతో అటు వైపు వెళ్లాలంటే తీవ్ర ఇబ్బందులు తప్పడంలేదని తెలిపారు.ఇలా స్తంభించిపోవడంతో అంబులెన్సు లోనే ఒకరి ప్రాణాలు కోల్పోయారని తెలిపారు. అత్యవసర సమయాల్లో అంబులెన్స్‌లు బస్తీల్లోకి వెళ్లలేని దుస్థితి నెలకొందని స్థానిక బస్తీ వాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు.ప్రజల ఇబ్బందులపై తక్షణమే స్పందించిన ఆయన ట్రాఫిక్, లాఅండ్ ఆర్డర్ పోలీస్ అధికారులతో స్పాట్‌కు వెళ్లి పరిస్థితిని సమీక్షించారు.బస్తీ వాసులు, వ్యాపారులతో నేరుగా మాట్లాడి సమస్య తీవ్రతను అడిగి తెలుసుకున్నారు.వ్యాపారులు తమ దుకాణాలను క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసుకోవాలని,దారి పై ట్రాఫిక్‌కు ఎలాంటి అడ్డంకులు సృష్టించవద్దని సూచించారు. ప్రజల ప్రాణాల కంటే ఏదీ ఎక్కువ కాదని,అత్యవసర సేవలకు ఆటంకం కలగకుండా అంబులెన్స్‌లు నిరాటంకంగా వెళ్లేలా చూడాల్సిన బాధ్యత మనందరి పై ఉందని గుర్తు చేశారు.

మరోవైపు రహదారి పై నిరంతర నిఘా కోసం తక్షణమే సీసీ కెమెరాలను ఏర్పాటు చేసి,దుకాణదారులకు,బస్తీ వాసులకు ఎవరికీ ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించేలా చర్యలు చేపట్టారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, సీఐలు తిరుపతి రాజు, శ్రీధర్ నాయక్, స్థానిక బస్తీ ప్రజలు, వ్యాపారులు పాల్గొన్నారు.








Corporate .Office :1-7-511/4, Gemini Colony, Near Pochamma Temple, Zamistanpur, HYDERABAD, TELANGANA, 500020 Cell: 9010972526

Printed, Published and owned by **KALAKONDA RAMAKRISHNA**, Printed at **TEJOMAI PUBLICATION**, H.No. 2-24/98/BLN Colony, IDA Uppal Medchal-Malkajgiri, Hyderabad, Telangana-50013
Published from H.No.10-1-7, Bada Bazar, Beside Pothalingaiah Temple, Azam Raod, Nizamabad,TS -503001 TELANGANA - 503001.
Editor: **KALAKONDA RAMAKRISHNA**, **PRGI.No. TELTEL/2010/33275,** Cell: 90109 72526, Email:prajakalam2010@gmail.com